ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

ప్రజా కలం

Published From Nizamabad

PRGI No.TELTEL/2010/33275

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
5 Lines Rs.250 only
&
Public Notice Advertising
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

శనివారం | 19-09- 2026 | సంపుటి: 17, సంచిక: 168, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ఎడిటర్: కలకొండ రామకృష్ణ

దానం నాగేందర్‌పై

అనరత వేటు

ఖైరతాబాద్ సీటు ఖాళీ

అసెంబ్లీ స్పీకర్ నిర్ణయానికి ఎదురుదెబ్బ

2023లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా గెలిచిన దానం నాగేందర్

2024 ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున పోటీ



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజాకలం) :

ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడింది. ఆయన ఎమ్మెల్యేగా కొనసాగడం చెల్లదంటూ రాష్ట్ర హైకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. 2024 ఏప్రిల్ 23 నుంచే అనర్హత అమలులోకి వచ్చినట్లు పరిగణించాలని తేల్చిచెప్పింది. ఖైరతాబాద్ సీటు ఖాళీ అయిందంటూ ఇటు అసెంబ్లీ స్పీకర్ కార్యాలయానికి, అటు ఎన్నికల సం ఘానికి సమాచారం ఇచ్చింది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ బీఫామ్‌తో పోటీ చేసి గెలిచిన దానం.. ఆ తర్వాత 2024 లోక్‌సభ ఎన్నిక ల్లో కాంగ్రెస్ బీఫామ్‌పై సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేసి ఓడిపోయారు. దానం నాగేందర్ పార్టీ ఫిరాయించినట్లు స్పష్టమైన ఆధారాలను తాము సమర్పించినప్పటికీ వాటిని అసెంబ్లీ స్పీకర్ పరిగణనలోకి తీసుకోకుండా క్లీన్‌చిట్ ఇచ్చారంటూ ఆ మధ్య హైకో ర్టులో బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి, బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. విచారించిన ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్, జస్టిస్ జీఎం మొయినుద్దీన్ ధర్మా సనం ఆగస్టు 21న తీర్పును రిజర్వు చేసింది. శుక్రవారం జడ్జిమెం ట్‌ను వెలువరించింది. ఎంపీగా పోటీ చేసిన 2024 ఏప్రిల్ 23 నుంచే దానం నాగేందర్ ఎమ్మెల్యే పదవిని కోల్పోయా రని, అప్పటి నుంచే డిస్‌క్వాలిఫై అయినట్లు గుర్తించాల్సి ఉ ంటుందని న్యాయస్థానం ఉత్తర్వులు జారీ చేసింది.

స్పీకర్ నిర్ణయానికి బ్రేక్.. బీఆర్ఎస్ నుంచి గెలిచిన దానం నాగేందర్‌తోపాటు పలువురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరారని, ఫిరాయింపు నిరోధక చట్టం కింద వారిపై వేటు వేయాలంటూ అసెంబ్లీ స్పీకర్ గద్దం ప్రసాద్ కుమార్‌కు గతంలో బీఆర్ఎస్, బీజేపీ నేతలు పిటిషన్లు పెట్టుకున్నారు.

తరువాయి 2వ పేజీలో...



మరో 9 లక్షల ఇళ్లను కేటాయించండి

మొదటి విడతలో 2 లక్షల ఇళ్లను కేటాయించారు

కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌తో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజాకలం) :

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకంలో భాగంగా రాష్ట్ర డిమాండ్‌కు అనుగుణంగా 9.56 లక్షల ఇండ్లను కేటాయించాలని కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలోని 11,56,915 అర్హులైన గ్రామీణ కుటుంబాలకు ఇండ్లు మంజూరు చేయాలని గత జూలైలో వినతిపత్రం అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం గుర్తుచేశారు. మొదటి విడతగా రాష్ట్రానికి 2 లక్షల ఇండ్లను కేటాయించినందుకు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌కు సీఎం రేవంత్‌రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. వ్యవసాయ రంగం లో ఎల్ నినో పరిస్థితులను

తరువాయి 2వ పేజీలో...

22 ఏపై సమగ్ర

వివరణ ఇచ్చాం

- మంత్రి శ్రీధర్‌బాబు



ప్రజాస్వామ్యబద్ధంగా అసెంబ్లీ నిర్వహించాం

105 మంది సభ్యులకు మాట్లాడే ఛాన్స్

సభను అడ్డుకునేందుకు బీఆర్ఎస్ ప్లాన్

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజాకలం) :

అసెంబ్లీ సమావేశాలను ప్రజాస్వామ్యబద్ధంగా నిర్వహించామని, అన్ని పార్టీల సభ్యులకు మాట్లాడే అవకాశం ఇచ్చామని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమంపై సభలో విస్తృతంగా చర్చ జరిగిందన్నారు. శుక్రవారం ఆయన సీఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. అసెంబ్లీ సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసిన బీఆర్ఎస్ సభ్యులే సభా కార్యకలాపాలను అడ్డుకునేందుకు ప్రయత్నిం చారని విమర్శించారు. సభ నియమావళిని ఉల్లంఘిస్తే స్పీకర్ సస్పెండ్ చేస్తారని తెలిసి కూడా నినాదాలతో కూడిన బ్లాక్ టీషర్టులు ధరించి వచ్చారని పేర్కొన్నారు. పోడియం వద్దకు వెళ్లి ఆందోళనకు దిగారని, స్పీకర్ అప్పీల్ చేసినప్పటికీ సభలో ఉండొద్దన్న ఉద్దేశంతోనే సభ కార్యకలాపాలను అడ్డుకున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ స్పీకర్‌ను దూషించడం బాధ కలిగించిం దన్నారు. 'మొత్తం ఎనిమిది రోజులు 51. 52 గంటలు సభ జరిగింది. 50 ప్రశ్నలకు సమాధానాలు వచ్చాయి. 86 మంది సభ్యులు సప్లమెంటరీ ప్రశ్నలు అడిగారు. 105 మంది సభ్యులు సభలో వివిధ అంశాలపైన మాట్లాడారు. ఇద్దరు మంత్రులు స్టేట్‌మెంట్ ఇచ్చారు.

తరువాయి 2వ పేజీలో...

ధర్మాన్ని జెన్‌జీలు చర్చించడం సంతోషకరం

- యువ ధర్మ సంసద్‌లో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్



ఉజ్జయిని, సెప్టెంబర్ 18: దేశంలో జెన్ జీలలో ఉన్న అసంతృప్తిని, ఆగ్రహాన్ని తొలగించడానికి ఆర్ఎస్ఎస్ విస్తృతంగా కార్యక్రమాలను నిర్వహి స్తోంది. భారత దేశ డీఎన్ఏలోనే ధర్మం ఇమిడి ఉందని ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ అన్నారు.

తరువాయి 2వ పేజీలో...

కలం కౌంటర్



కాంగ్రెస్‌వి డైవర్షన్ పాలిటిక్స్

కాంగ్రెస్‌వి బూటకపు యాత్రలు - ప్రజల దృష్టి మళ్లించే ప్రయత్నం

ముందు చెబితే తిండి పెట్టి తోటంతా తిప్పేవాన్ని : మాజీ మంత్రి హరీశ్‌రావు



సిద్దిపేట, సెప్టెంబర్ 18 (ప్రజాకలం) :

ప్రజా సమస్యల నుంచి దృష్టిని మళ్లించేందుకే కాంగ్రెస్ పార్టీ డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ తన్నీరు హరీశ్‌రావు విమర్శించారు. తన వ్యవసాయ భూమి విషయంలో కాంగ్రెస్ ఎంపీల బృందం సిద్దిపేటకు రావడం రాజకీయ కక్షసాధింపులో భాగమేనని ఆరోపించారు. ధైర్యం ఉంటే తన సవాల్‌ను స్వీకరించాలని, తన భూమిలో ఒక్క చిన్న తప్పు ఉన్నా మొత్తం 13 ఎకరాలను ప్రభుత్వానికి రాసిచ్చేందుకు సిద్ధమని ప్రకటించారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మీడియా సమావేశంలో హరీశ్‌రావు కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు. దొంగే దొంగాదొంగ అని అరిచినట్లుగా కాంగ్రెస్ వ్యవహారశైలి ఉందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. 22ఏ నిషేధిత జాబితాలో భూములను చేర్చి లక్షలాది కుటుంబాలను ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రభుత్వం,

తరువాయి 2వ పేజీలో...

ఎల్ నినోను ఎదుర్కొనేందుకు

ప్రభుత్వం సిద్ధంగా ఉంది

రాష్ట్రంలో కరువు తీవ్రతకు.. గత ప్రభుత్వ వైఫల్యాలతో పాటు ఎల్ నినో ప్రభావం కూడా ఉంది

రాష్ట్రంలో 44 వేల చెరువులకు గాను.. కేవలం 40% చెరువుల్లోనే కొంతమేర నీరు

రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి - అసెంబ్లీలో ఎల్ నినోపై స్వల్పకాలిక చర్చలో మాట్లాడిన మంత్రి

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజాకలం) :

రాష్ట్రంలో కరువు తీవ్రతకు పదేళ్ల బీఆర్ఎస్ పాలనా వైఫల్యాలతోపాటు ఎల్ నినో ప్రభావం కారణమని నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. ఈ సమయంలో రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తోందని, అన్నదాతలను ఒంటరిగా వదల మని మంత్రి తెలిపారు. తాగునీటికి మొదటి ప్రాధాన్యత ఇస్తామని, ఆ తర్వాత సాగునీటి విషయంలో నిర్ణయాలుంటాయని ఉత్తమ్‌కుమా ర్‌రెడ్డి స్పష్టంచేశారు. ఎల్ నీనోపై శుక్రవారం అసెంబ్లీలో జరిగిన స్వల్పకాలిక చర్చ లో మంత్రి మాట్లాడారు. 'ఎల్ నినో తీవ్రతపై ముందుగానే రైతులకు అవగాహన కల్పించాం. వర్షపాతం తగ్గే అవకాశం, సాగునీటి కొరతపై అన్నదాతలను అప్రమత్తం చేశాం. రైతులు నష్టపోకుండా పంటల ఎంపికపై ముందస్తు సూచనలు ఇచ్చాం. ఆయకట్టు వారీగా నీటి లభ్యతపై ఖచ్చితమైన సమాచారం అందిస్తున్నాం. ప్రతి మంగళవారం రైతు నేస్తం ద్వారా జలాశయాల పరిస్థితిని వివరిస్తున్నాం. నీరు సరిపోని చోట పంటలు వేయ మని చెప్పడం బాధ్యతారాహిత్యం.



ప్రజల తాగునీటికే ప్రభుత్వం తొలి ప్రాధాన్యత ఇస్తుంది. తాగునీటి అవసరాలు తీర్చిన తరువాతే మిగులు జలాలను సాగుకు విడుదల చేస్తాం. వచ్చే వేసవిని దృష్టిలో పెట్టుకుని ఇప్పటి నుంచే నీటి నిల్వలను పరిరక్షిస్తున్నాం. ప్రతి ప్రాజెక్టుకు ప్రత్యేక నీటి బడ్జెట్ అమలు చేస్తున్నాం' అని తెలిపారు. బీఆర్ఎస్ నాయకులు చేస్తున్న ఆరోపణలను ఖండిస్తూ.. శ్రీశైలం, నాగార్జున సాగర్ ప్రాజెక్టుల నుంచి మనమే ఎక్కువ నీటిని తీసుకున్నట్లు మంత్రి చెప్పారు. ఎల్ నినో ప్రభావాన్ని దృష్టిలో పెట్టుకొని జలాశయాల నిల్వలు, కొత్త ప్రవాహాలను పది రోజులకోసారి నమీక్షిస్తున్నట్లు తెలిపారు. 'శ్రీశైలంలో వినియోగానికి యోగ్య మైన నీరు గత ఏడాది 153.56 టీఎంసీలు.. ప్రస్తుతం 61.65 టీఎంసీలే ఉన్నాయి. నాగార్జునసాగర్‌లో గత సంవత్సరం 174.25 టీఎంసీలు.. ఈసారి 44.89 టీఎంసీలే అందుబాలో ఉన్నాయి. జలశయాల్లో కనిపించే మొత్తం నీరు సాగుకు అందుబాటులో ఉన్నట్లు కాదు. రాష్ట్రంలోని 44,034 చెరువుల్లో 40 శాతం పావు సామర్థ్యం కన్నా తక్కువగా నిండాయి. వాస్తవాలను దాచకుండా నీటి పరిస్థితిని ప్రజల ముం దు ఉ ంచుతున్నాం' అని ఉత్తమ్ తెలిపారు.

కృష్ణా, గోదావరి జలాల్లో ఒక్క చుక్కనూ వదులుకోం..

కృష్ణా జలాల్లో తెలంగాణకు న్యాయమైన వాటాను సాధించి తీరుతామని మంత్రి తెలిపారు. కృష్ణా జలాల కోసం ట్రిబ్యునల్, కేఆ ర్ఎంబీ, కేంద్రం వద్ద బలంగా వాదిస్తున్నామని, పొరుగు రాష్ట్రానికి నీరు వదిలేస్తున్నా మన్న ప్రచారం నిరాధారమన్నారు. 'కృష్ణా జలాల్లో 66:34 తాత్కాలిక

తరువాయి 2వ పేజీలో...

బీసీల జనాభా తక్కువగా చూపే కుట్ర

- కేంద్రంపై కవిత విమర్శలు



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజాకలం):

బీసీ కులాల జనాభాను తక్కువ చేసి చూపే కుట్ర జరుగుతోందని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత విమర్శించారు. ది యునైటెడ్ ఫోరం ఫర్ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్, సకల జన సేవా సంస్థాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన 'పాలిటిక్స్ బియాండ్ క్యాస్ట్' సదస్సులో మాట్లాడుతూ.. కేంద్రం చేసే జనగణనలో బీసీ ఉప కులాలను కూడా కలిపి లెక్కించాలని డిమాండ్ చేశారు. కులం కోసం ప్రత్యేక కాలం ఉండాల్సిందే అని స్పష్టం చేశారు. కులగణనకు ఇంకా నాలుగు నెలల సమయం ఉందని.. కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు.

తరువాయి 2వ పేజీలో...

సిద్ధిపేటలో ఆక్రమించుకున్న భూముల్లో

పేదలకు ఇళ్లు నిర్మిస్తాం

నూనూగు మీసాల కేటీఆర్ కొడుకుకి 40 ఎకరాల భూమి ఎలా వచ్చింది

అసైన్డ్ భూముల పట్టాదారులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పెట్టం

కేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై సర్వే అనంతరం వాస్తవాలు వెల్లడిస్తాం

మీడియా చిట్‌చాట్ లో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజాకలం):

రాష్ట్రంలో భూములపై నెలకొన్న వివాదాలను శాశ్వతంగా పరిష్కరించాలంటే రికార్డులు, భౌతిక పరిస్థితి రెండింటినీ సమన్వయం చేయాల్సి ఉంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.. రికార్డులో ఉన్న భూమి ఎంత? డాక్యుమెంట్లలో ఎంత? భౌతికంగా ఎవరి పొజిషన్‌లో ఎంత ఉంది? ప్రభుత్వ భూమి ఎంత? అసైన్డ్ భూమి ఎంత? అన్నది సమగ్ర సర్వే ద్వారా తేలుస్తాం. వాస్తవాలు బయటకు వచ్చిన తర్వాత చట్టం ప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. శుక్రవారం అసెంబ్లీ ప్రాంగణంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి గారు, నేను మాట్లాడే ప్రతి అంశానికి డాక్యుమెంట్లు,



అధికారిక రికార్డులు ఉన్నాయి. సర్వే పూర్తయిన తర్వాత సాంకేతిక ఆధారాలతో వాస్తవాలు బయటకు వస్తాయని తెలిపారు.

తరువాయి 2వ పేజీలో...

దానం నాగేందర్‌పై అనర్హత వేటు

మొదటి పేజీ తరువాయి...

ఈ వ్యవహారం సుప్రీంకోర్టు వరకూ వెళ్లింది. దశల వారీగా విచారణ జరిపిన స్పీకర్ ట్రిబ్యునల్.. పార్టీ మారినట్లు ఆధారాలు లేవంటూ క్లీన్ చీట్ ఇచ్చింది. దానం నాగేందర్ విషయంలోనూ ఇదే విషయం తేల్చిచెప్తూ ఈ ఏడాది మార్చి 11న తీర్పు వెలువరించింది. బీఆర్ఎస్, బీజేపీ నేతల అభ్యర్థనలను కొట్టివేసింది. స్పీకర్ తీసుకున్న ఈ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డితోపాటు బీజేపీ ఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి విడివిడిగా హైకోర్టును ఆశ్రయించారు. వేర్వేరు పిటిషన్లు దాఖలు చేశారు. దానం నాగేందర్ పార్టీ మారినట్లు ఆధారాలు ఉన్నాయని, వాటిని స్పీకర్‌కు అందజేసినా వాటిని పరిగణనలోకి తీసుకోకుండా తీర్పు వెలువరించారని న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. 2023 డిసెంబర్‌లో ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ తరఫు పోటీ చేసి ఎమ్మెల్యేగా దానం గెలిచారని, ఆ తర్వాత 2024 మార్చిలో కాంగ్రెస్‌లో చేరారని, 2024 ఏప్రిల్‌లో కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై ఎంపీగా పోటీ చేశారని ప్రస్తావించారు. వీటిని విచారించిన సీజే జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ బెంచ్.. స్పీకర్ ట్రిబ్యునల్ నిర్ణయాన్ని తప్పుబట్టింది. ఆ ట్రిబ్యునల్ తీర్పును నిలిపివేస్తూ శుక్రవారం తీర్పు ఇచ్చింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 191 (2), సంబంధిత చట్టంలోని పేరా 211ఏ ప్రకారం 2024 ఏప్రిల్ 23 నుంచి శాసనసభ సభ్యత్వానికి దానం నాగేందర్ అనర్హుడని న్యాయస్థానం తేల్చిచెప్పింది. కాగా, ఈ ఆర్డర్‌పై స్టే విధించాలంటూ దానం నాగేందర్ తరఫున అడ్వకేట్లు అభ్యర్థించారు. ఇప్పటికిప్పుడు ఎమ్మెల్యేగా తొలగిస్తే నియోజకవర్గంలో ఇబ్బందులు ఎదురవుతాయని, ప్రజా ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని ఉత్వర్వులు కొంతకాలం అమలులోకి రాకుండా నిలిపివేయాలని విజ్ఞప్తి చేశారు. అప్పీలు చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. వారి అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చింది.

ఆ ఎమ్మెల్యేల పరిస్థితి ఏమిటి?

దానం నాగేందర్‌పై హైకోర్టు అనర్హత వేటు వేయడంతో.. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన మిగిలిన ఎమ్మెల్యేల పరిస్థితి ఏమిటన్న చర్చ మొదలైంది. 2024లో బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి దాదాపు 10 మంది ఎమ్మెల్యేలు వెళ్లారని, వారందరిపై అనర్హత వేటు వేయాలని అసెంబ్లీ స్పీకర్‌కు గతంలోనే బీఆర్ఎస్ పిటిషన్లు సమర్పించింది. అయితే స్పీకర్ ఒక్కొక్క కేసును విచారించి పిటిషన్లను కొట్టివేశారు. తాజాగా దానం నాగేందర్ కేసులో స్పీకర్ నిర్ణయాన్ని హైకోర్టు రద్దుచేయడంతో మిగతా ఎమ్మెల్యేల కేసులపై ఆసక్తి పెరిగింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి వెళ్లిన ఎమ్మెల్యేల్లో కడియం శ్రీహరి, తెల్లం వెంకట్రావు, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, టి.ప్రకాశ్‌గౌడ్, అరెకెపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డి ఉన్నట్లు బీఆర్ఎస్ నేతలు అంటున్నారు.

22 ఏపై సమగ్ర వివరణ ఇచ్చాం

మొదటి పేజీ తరువాయి...

నాలుగు బిల్లులను పాస్ చేసుకున్నాం. నాలుగు అంశాలపైన స్వల్పకాలిక చర్చ సభలో జరిగింది. పలు బిల్లులను ఆమోదించుకున్నాం' అని మంత్రి వెల్లడించారు.

22 ఏపై సమగ్ర వివరణ ఇచ్చాం..

22-ఏ నిషేధిత భూములపై ప్రతిపక్షం చేసిన రాద్ధాంతం పైన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు సమగ్రంగా వివరణ ఇచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం హైపవర్ ఆఫీషియల్ కమిటీ ఏర్పాటు చేశారని పేర్కొన్నారు. ఎల్ నినో పరిస్థితులపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ప్రజలకు అవగాహన కల్పించే ప్రయత్నం చేశారని తెలిపారు. ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి వారి అనుభవంతో సలహాలు, సూచనలు ఇస్తారని భావించామని, సభకు రమ్మని వారికి విజ్ఞప్తి చేశామని స్పష్టం చేశారు. మహిళా పోలీసులు, పోలీసులపైన బీఆర్ఎస్ సభ్యులు వ్యవహరించిన తీరు బాధాకరమన్నారు. బీఆర్ఎస్ సభ్యుల తీరుతో స్పీకర్ తీవ్ర మనస్తాపం చెందారని, అయినా సభను హుందాగా నడిపించారంటూ వారికి ధన్యవాదాలు తెలిపారు. గౌరవప్రదమైన సభను మాక్ అసెంబ్లీతో హాస్యస్పదం చేశారని మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతల భూ వ్యవహారాల్లో పెద్ద ఎత్తున ఆరోపణలు వచ్చినందునే కాంగ్రెస్ ఎంపీలు, ఎమ్మెల్యేలు క్షేత్ర పరిశీలనకు వెళ్లారని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి వస్తామనే భ్రమలో బీఆర్ఎస్ ఉందని, సాధ్యమయ్యేది కాదని శ్రీధర్‌బాబు విమర్శించారు.

సభకు రావాలన్న చిత్తశుద్ధి బీఆర్ఎస్‌కు లేదు

'అసెంబ్లీని రెండు నెలలు జరపాలని మాట్లాడిన కేటీఆర్.. కనీసం తమ పైన సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరలేదు. అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొనాలన్న చిత్తశుద్ధి కూడా వాళ్లకు లేదు. బీఆర్ఎస్ సభ్యుల ప్రవర్తన గత సమావేశాల్లో మాదిరిగానే ఉంది. వారి తీరులో ఏమాత్రం మార్పు రాలేదు. బీజేపీ, ఎంఐఎం, సీపీఐ సభ్యులు అనేక విషయాలను సభలో ప్రస్తావించి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి అసెంబ్లీలో అడిగిన ప్రశ్నలకు బీఆర్ఎస్ నేతలు ఇప్పటివరకు సమాధానం చెప్పలేదు. ప్రభుత్వమే ముందుకు వచ్చి 22-ఏ అంశంపై సభలో చర్చ చేపట్టింది. 22-ఏ పైన హైపవర్ ఆఫీషియల్ కమిటీ వేశాం. కమిటీ పరిశీలన తర్వాత నిర్ణయం ఉంటుంది. ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై హైకోర్టు తీర్పు కాపీ వచ్చాక అధికారికంగా స్పందిస్తాం' అని మంత్రి పేర్కొన్నారు.

మరో 9 లక్షల ఇళ్లను కేటాయించండి

మొదటి పేజీ తరువాయి...

ఎదుర్కొనేందుకు కేంద్రం నుంచి అవసరమైన సహకారం అందించాలని కోరారు. కేంద్ర మంత్రి శుక్రవారం హైదరాబాద్‌కు వచ్చిన సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ఇతర ఉన్నతాధికారులు కలిశారు. రాష్ట్రంలో ఎల్ నినో ప్రభావంపై కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో వ్యవసాయంలో విద్యుత్ వినియోగం పెరిగిందని, ఎల్ నినో నేపథ్యంలో తాగునీరు, విద్యుత్ కొరత తలెత్తకుండా రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసిందని సీఎం వివరించారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తున్నామని, సన్న వడ్లకు క్వింటాకు రూ.500 బోనస్ అందించి రైతులను ప్రోత్సహిస్తున్నామని సీఎం తెలిపారు. ఎల్ నినో నేపథ్యంలో రాష్ట్రంలో ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులకు ప్రోత్సహిస్తున్నామని కేంద్ర మంత్రికి సీఎం వివరించారు. 250 ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో పండ్లు, కూరగాయల మార్కెట్ ఏర్పాటు చేస్తున్నామన్నారు. పంట మార్పిడిపై రైతులను ప్రోత్సహించాల్సిన అవసరాన్ని గుర్తించి కేంద్ర ప్రభుత్వం సహకరించాలని కేంద్ర మంత్రిని సీఎం కోరారు.

కాంగ్రెస్‌వి డైవర్షన్ పాలిటిక్స్

మొదటి పేజీ తరువాయి...

ఆ సమస్యను పరిష్కరించకుండా ప్రతిపక్షంపై ఎదురుదాడికి దిగుతోందని ఆరోపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అసెంబ్లీలోనే అధికారులు హడావుడిగా భూములను నిషేధిత జాబితాలో చేర్చినట్లు చెప్పారని పేర్కొన్నారు. సిద్దిపేట పరిధిలోని రంగధాంపల్లి, ఎన్‌సాన్‌పల్లి, మిట్టపల్లి, పొన్నాల తదితర ప్రాంతాల్లో వేలాది ఇళ్ల ప్లాట్లు 22ఏ సమస్యలో చిక్కుకున్నాయని అన్నారు. ఎంపీల బృందానికి మంచిగ కడుపు నిండ అన్నం తినిపించి దగ్గరుండి కంటినిండా తోట అంతా చూపిద్దామనుకున్నా, 22ఏ బాధితులను కూడా చూపించాలనుకున్నా.. అని పేర్కొన్నారు. తన వ్యవసాయ భూమిలో విలాసవంతమైన ఫాంహౌస్ కాదు కదా.. కనీసం బాత్రూం కూడా లేదన్నారు. 2018 నుంచి 2024 వరకు విడతల వారీగా వ్యవసాయ భూమిని కొనుగోలు చేశానని, సంబంధిత రిజిస్ట్రేషన్ పత్రాలు ఉన్నాయని తెలిపారు. తానే స్వయంగా ఆర్డీవో, కలెక్టర్, సర్వే అధికారులకు లేఖలు రాసి హద్దులు చూపించాలని కోరానని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే తహసీల్దార్, సర్వేయర్ వచ్చి భూమిని సర్వే చేశారని, రిజిస్ట్రేషన్‌లో 13 ఎకరాల 12 గుంటలు ఉంటే స్వాధీనంలో 13 ఎకరాల 10 గుంటలే తేలిందన్నారు. నా భూమి కొనుగోలులో ఒక్క చిన్న తప్పు ఉందని నిరూపించినా మొత్తం భూమిని ప్రభుత్వానికే వదిలేస్తానని హరీశ్‌రావు సవాల్ చేశారు. తన ఆస్తుల వివరాలను ప్రతి ఎన్నికల అఫిడవిట్‌లో వెల్లడించానని, ప్రజలకు అన్నీ తెలిసే తనను ఎన్నుకున్నారని అన్నారు. ప్రతిపక్షం సభలో ఉంటే ప్రభుత్వ వైఫల్యాలు బయటపడతాయనే ఉద్దేశంతోనే తమను అసెంబ్లీ సస్పెండ్ చేశారని ఆరోపించారు.

సిద్దిపేట అభివృద్ధిపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం

కాంగ్రెస్ ఎంపీల బృందం సిద్దిపేటకు వచ్చిన సందర్భంగా పట్టణంలోని ప్రజా సమస్యలను చూపించాలని తాను భావించినట్లు హరీశ్‌రావు తెలిపారు. వెయ్యి పడకల ఆసుపత్రి పనులు నిలిచిపోయాయని, నర్సింగ్ కాలేజీ పనులు, రంగనాయకసాగర్ వద్ద ప్రతిపాదిత టూరిజం ప్రాజెక్టు తదితర అంశాలను వారికి చూపించాలనుకున్నానన్నారు. రోడ్ల దుస్థితి, సాగునీటి సమస్యలు, విద్యుత్ సరఫరా, రైతుల ఇబ్బందులను కూడా ఎంపీల దృష్టికి తీసుకెళ్లాలని భావించినట్లు తెలిపారు. రాష్ట్ర హక్కుల కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాడాలని కాంగ్రెస్ ఎంపీలకు హరీశ్‌రావు సూచించారు. కాళేశ్వరం సహా సాగునీటి ప్రాజెక్టులు, రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో ఫేజ్- 2, పాలమూరు ఎత్తిపోతలు, సీతమ్మసాగర్ తదితర అంశాలపై కేంద్రంతో రాష్ట్ర ప్రయోజనాల కోసం పోరాడాలన్నారు. రాజకీయ కక్షసాధింపు కోసం యాత్రలు చేయడం కాదు.. తెలంగాణ హక్కుల కోసం కేంద్రంపై దండయాత్ర చేయాలని సూచించారు.

దళితుల భూములపై సీఎం సవాల్ స్వీకరిస్తారా?

కేసీఆర్ దళితుల భూములను కబ్జా చేశారంటూ హడావుడి చేసి చివరకు వాస్తవాలు బయటపెట్టలేదని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ వద్ద దళితుల భూములు లేవని తేలితే సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజీనామా చేయడానికి సిద్ధమా? మేము మాత్రం రాజీనామాకు సిద్ధం అని సవాల్ విసిరారు. రైతులకు విద్యుత్, సాగునీరు, రుణమాఫీ, 22ఏ భూముల సమస్య, యువత, మహిళలు, ఆటో డ్రైవర్లు తదితర వర్గాలకు ఇచ్చిన హామీల అమలుపై ప్రభుత్వం సమాధానం చెప్పే వరకు ప్రశ్నిస్తూనే ఉంటాం.. అని హెచ్చరించారు.

బీసీల జనాభా తక్కువగా చూపే కుట్ర

మొదటి పేజీ తరువాయి...

ఆలోచనా విధానం మారితేనే కుల వివక్ష నిర్మూలన సాధ్యమవుతుందని తెలిపారు. కులం అనేది చాలా కోణాలతో కూడిన జఠిలమైన సమస్య అని అన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కూడా చాలా పరిష్కారాలు అవసరం ఉంటాయని తెలిపారు. ముఖ్యంగా రాజ్యాధికారంలో అన్ని కులాలను భాగస్వామ్యం చేస్తూనే వారిని ఆర్థికంగా బాగుచేయాలని సూచించారు. ఈ కుల వివక్ష అనే రోగాన్ని కచ్చితంగా పొగొట్టాల్సిన అవసరం ఉందన్నారు. తెలంగాణ ఉద్యమంలో జై తెలంగాణ అనేందుకు భయపడిన వాళ్లను కూడా బయటకు వచ్చి గట్టిగా మద్దతు తెలిపేలా చేశామని కవిత అన్నారు. బతుకమ్మ, బోనాలు ఎత్తుకుంటే లక్షలాది మంది ఆడవాళ్లు వచ్చి తెలంగాణ ఉద్యమానికి జై కొట్టారని చెప్పారు. ఆ పోరాటాల ఫలితంగా తెలంగాణను సాధించుకున్నామని.. అదే విధంగా కులాల విషయంలోనూ పరిష్కారాలు వెతకాల్సి ఉందన్నారు. కేంద్రం చేసే జనాభా గణనలో కులాల జాబితాలో ఓబీసీ కాలం పెట్టాల్సిందే అని అన్నారు. అదే విధంగా డ్రాప్ బాక్స్ అనేది కూడా కులగణనలో ఉండాలన్నారు. కేంద్రం జనాభా గణనలో బీసీ అనే కాలం మాత్రమే పెడతామని చెబుతోందని.. కానీ బీసీల్లో ఉపకులాల కాలం కూడా ఉండాలనే కోరుతున్నామని తెలిపారు. దేశంలో ఒకే కులానికి సంబంధించి ఒక్కో రాష్ట్రంలో ఒక్కో స్టేటస్ ఉందన్నారు. ఉపకులాలను కూడా లెక్కించకపోతే ఆయా కులాల జనాభా చాలా తక్కువగా ఉన్నట్లు చూపే పరిస్థితి వస్తుందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ చెప్పారు. కేంద్ర చేసే కులగణనలో ఒకే కాలం పెడితే ఉపకులాలుగా ఉండే వారి లెక్క వేరే ఉండి అవి మరో కులంగా మారుతుందని.. దాని కారణంగా కులాల జనాభా తక్కువగా ఉండే పరిస్థితి ఉంటుందని అన్నారు. కులాలను జనాభాను తక్కువ చేసి చూపే కుట్ర జరుగుతున్నట్లు అనుమానం కలుగుతోందన్నారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం బీసీల లెక్క తక్కువ చేసి చూపిందని విమర్శించారు. గ్రామాల వారీగా కులాల జనాభాను ఇవ్వాలని అడిగితే ఇవ్వటం లేదని.. దానికి తోడు కేంద్రం ఉపకులాల కాలం పెట్టమని చెబుతోందన్నారు. ఇది కచ్చితంగా బీసీల సంఖ్యను తక్కువ చేసేకుట్రే అని ఆరోపించారు.కుల వివక్ష నిర్మూలనకు అంతా కష్టపడాలని కవిత పేర్కొన్నారు.

ధర్మాన్ని జెన్‌జీలు చర్చించడం సంతోషకరం

మొదటి పేజీ తరువాయి...

'ధర్మం'పై భారతదేశ అవగాహన పాశ్చాత్య దేశాల మతం కంటే భిన్నమైనదని తెలిపారు. మన దేశం వివిధ విశ్వాసాల మధ్య ఎప్పుడూ వివక్ష చూపలేదని, లౌకికవాదం పట్ల తమ అవగాహన ఇదేనని ఆయన స్పష్టం చేశారు. మతం కంటే ధర్మమే అన్నింటికన్నా మిన్న అని, ఇది మనిషి పుట్టుక నుంచి మరణం వరకూ తోడుంటుందని పేర్కొన్నా రు. ధర్మాన్ని కేవలం వృద్ధులు పాటించేది కాదని, అన్ని వయసుల వారు కూడా నేర్చుకోవా ల్సిందని, పాటించాల్సిందని చెప్పారు. ధర్మాన్ని జెన్‌జీలు చర్చించడంపై సంతోషం వ్యక్తం చేశారు. సంపద సృష్టిపై ఎన్ఆర్ఐలు ధార్మిక దృక్ప థాన్ని కోరారని వెల్లడించారు. ప్రకృతిని కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని, మానవ త్యాగం, దానధర్మాల ద్వారా 'ధర్మం' వర్ధిల్లు తుందన్నారు. నేడు మనం చూస్తున్నటువంటి పర్యావరణ నష్టం లేకుండా భారతదేశం సుమారు 1,600 సంవ త్సరాలుగా ఆర్థికంగా సుసంపన్నంగా ఉన్నదని తెలిపారు. అభివృద్ధిలో అసమతుల్యత అనారోగ్యకరం అని స్పష్టం చేశారు. మధ్యప్రదేశ్ రాష్ట్రం(మీఱనష్ట్రమీ ౹ాతీఱనవంప్ట్ర)లోని ఉజ్జయిని(ఖయియిఐఅ)లో శుక్రవారం నిర్వహించిన యువ ధర్మ సంసద్‌లో సుమారు 1,700 మంది 'జెన్-జీ' ప్రతినిధులను ఉద్దేశించి ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవ త్ ప్రసంగించారు. ధర్మాన్ని కేవలం వృద్ధులకు సంబంధించిన విషయంగా కొందరు భావిస్తున్న తరుణంలో, యువత దాని గురించి చర్చించడం చూసి సంతోషంగా ఉందని భగవత్ అన్నారు. మన దేశం ఎప్పుడూ సమ్మిళిత స్వభావం కలిగి ఉంది. ఇది ప్రజల మధ్య వివక్ష చూపదు. 'మాకు 'పంత్-నిరపేక్షత' (మతపరమైన తటస్థత లేదా లౌకికవాదం) అంటే ఇదే అర్థం' అని ఆయన అన్నారు. పాలకులు, మత పెద్దల మధ్య జరిగిన సంఘర్షణల నుంచి పాశ్చాత్య లౌకికవాద భావన ఉద్భవించిందని, అందుకే అది భారతీయ సందర్భానికి సరిగ్గా సరి పోదని భగవత్ పేర్కొన్నారు. భారతదేశం సంప్రదాయబద్ధంగా జీవితంలోని భౌతిక, ఆధ్యాత్మిక అంశాలను వేరుగా చూడకుండా, రెండింటి నీ కలిసే చూసిందన్నారు. ధర్మం మతం కంటే ఉన్నతమై నదని స్పష్టం చేశారు. మతం బంధిస్తే, ధర్మం విముక్తిని ప్రసాదిస్తుందని, మోక్షా నికి దారితీస్తుందని అన్నారు.సత్యం,కరుణ,పవిత్రత, స్వీయ-క్రమశిక్షణ ఆధారంగా ఉండే ధర్మం నుంచి వేరుపడినప్పుడు మతం సంకుచి తమైనదిగా మారవచ్చని భగవత్ అన్నారు. 'ధర్మం అనేది కొత్తగా కనుగొనాల్సిన విషయం కాదని, దానిని గుర్తించి ఆచరించాలి' అని ఆయన తెలిపారు. ప్రతి జీవి.. వస్తువు స్వభావాన్ని పరిగణనలోకి తీసుకుంటూనే, విశ్వాన్ని నిలబెట్టే, అందరి పురోగతిని ప్రోత్సహించే, విధులను నిర్దేశించే సూత్రమే 'ధర్మం' అని అభివర్ణించారు. ధర్మం మానవ ప్రవర్తనలో ప్రతిబింబిస్తుందని పేర్కొన్నారు. దానిని అర్థం చేసుకోవాలంటే యువత తమ దురభిప్రాయాలను వీడాలని ఆయన కోరారు.

ప్రకృతిని రక్షించడం మన కర్తవ్యం

ప్రకృతిని రక్షించడం మానవుల కర్తవ్యమని, పర్యావరణ బాధ్యత కూడా ధర్మంలో భాగమేనని భగవత్ తెలిపారు. అడవుల విధ్వంసం, పర్యావరణ క్షీణత 'అధర్మం' కిందకు వస్తాయని స్పష్టం చేశారు. యువత తమ సంప్రదాయాలకు కట్టుబడి ఉంటూనే, ఇతర ఆరాధనా పద్ధతులను గౌరవించాలని ఆయన కోరారు. తాను ఇటీవల న్యూయార్క్, టొరంటో, లండన్‌లలో పర్యటించిన విషయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడి ప్రజలు, భారతీయ పారిశ్రామికవేత్తలు వ్యాపారం, సంపద సృష్టిపై ధార్మిక దృక్పథాన్ని కోరారని భగవత్ చెప్పారు. తమ వ్యాపారాలు కేవలం సంతోషాన్నే కాకుండా, బాధలను కూడా సృష్టిస్తున్నాయని వారు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. అభివృద్ధిలో అసమతుల్యత దేశానికి అనారోగ్యకరమని భగవత్ తెలిపారు.

మానవ త్యాగం, దానాల ద్వారా.. ధర్మప్రవాహం

మానవ త్యాగం, దానధర్మాల ద్వారా 'ధర్మం' వర్ధిల్లుతుందని భగవత్ అన్నారు. భౌతిక, ఆధ్యాత్మిక జీవితంలో పరిపూర్ణత కోసం త్యాగం ప్రాముఖ్యతను స్పష్టం చేశారు. సంపద సంపాదించడానికి ఎలాంటి ఆంక్ష లేదని, అయితే ప్రజలు తమకు అవసరమైనంత మాత్రమే ఉంచుకుని, మిగిలినదాన్ని ఇతరులతో పంచుకోవాలని భగవత్ కోరారు. నేడు మనం చూస్తున్న పర్యావరణ నష్టం లేకుండా భారతదేశం సుమారు 1,600 సంవత్సరాలుగా ఆర్థికంగా సుసంపన్నంగా ఉన్నదని భగవత్ తెలిపారు. యువత విజయవంతంగా, సార్థకంగా ఎదగాలని, సంతోషం, శాంతితో కూడిన ప్రపంచాన్ని నిర్మించడంలో తమ వంతు కృషి చేయాలని ఆయన కోరారు.

ఎల్ నినోను ఎదుర్కొనేందుకు
ప్రభుత్వం సిద్ధంగా ఉంది

మొదటి పేజీ తరువాయి...

నిష్పత్తిని శాశ్వత హక్కుగా అంగీకరించలేదు. కృష్ణా జలాల్లో 50:50 పంపిణీ కోసం తెలంగాణ పట్టుబట్టింది. పాలమూరు-రంగారెడ్డి పథకం 90 శాతం పూర్తయిందన్న బీఆర్ఎస్ ప్రచారం అవాస్తవం. కేవలం పంప్‌హౌస్‌లను నిర్మిస్తే ఎత్తిపోతల పథకం పూర్తయినట్లు కాదు. పాలమూరు-కాలువలు, పంపిణీ వ్యవస్థ, భూసేకరణ, పునరావాస పనులు అసంపూర్తిగా ఉన్నాయి. చట్టబద్ధ అనుమతులు, మిగిలిన నిర్మాణాలు పూర్తిచేసి పాల మూరుఊ వినియోగంలోకి తెస్తాం. గత ప్రభుత్వం పెండింగ్‌లో పెట్టిన సాగునీటి ప్రాజెక్టులన్నింటినీ ప్రాధాన్య క్ర మంలో పూర్తిచేస్తాం. కాలువల మరమ్మతులు, పంపింగ్ వ్యవస్థల పునరుద్ధరణను వేగవంతం చేస్తున్నాం. అందుబాటులో ఉ న్న ప్రతి నీటి చుక్కను సమర్థంగా వినియోగిస్తాం. నిలిచిన పంటల రక్షణతోపాటు యా సంగి అవసరాలకు ప్రణాళిక సిద్ధం చేస్తు న్నాం. ఎల్ నినోను ఆపలేకపోయినా దాని ప్రభావాన్ని తగ్గించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. రైతుల పంటలు, ప్రజల తాగునీరు, రాష్ట్ర జలహక్కుల పరిరక్షణే మా లక్ష్యం' అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పే ర్కొన్నారు. సీతారామ-, నాగార్జునసాగర్ లింక్ కెనాల్‌ను పరిశీలిస్తామని.. భీమా, నెట్టెంపాడు, కల్వకుర్తి, కోయిల్‌సాగర్‌పైన ప్రత్యేక దృష్టి పెడతామని మంత్రి చెప్పారు.

తుమ్మిడిహెట్టిపై కేంద్రాన్ని బీజేపీ నేతలు కదిలించాలి..

బీఆర్ఎస్ పాలనలో సాగునీటి రంగం భ్రష్టుపట్టిందని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. మహారాష్ట్రతో అంగీకారం సాధించే బాధ్యత కేంద్రానిదేనని మంత్రి తెలిపారు. తుమ్మిడిహెట్టి ఉత్తర తెలంగాణ రైతాంగ జల స్వప్నమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత--చేవెళ్లను వదిలేసి చారిత్రక తప్పిదం చేసిందని మంత్రి మండిపడ్డారు. రూ.2 వేల కోట్ల పనుల తర్వాత ప్రా జెక్టును మేడిగడ్డకు మార్చారని తెలిపారు. రీ-ఇంజినీరింగ్‌తో కాళేశ్వరం గుండెకాయను కూల్చేశారని, రూ.38 వేల కోట్ల పథకాన్ని లక్ష కోట్ల అప్పుగా మార్చారని మండిపడ్డారు. 'కాళేశ్వరం రుణాలకు ఏటా రూ.1,5-16 వేల కోట్లు చెల్లిస్తున్నాం. మేడిగడ్డ కుంగడం డిజైన్, నిర్మాణ వైఫల్యానికి నిదర్శనం. మేడిగడ్డ-,అన్నారం, -సుందిళ్ల పరస్పర ఆధారిత వ్యవస్థ. బ్యారేజీల్లో నీరు నిల్వ చేయకుండా పంపింగ్ సాధ్యం కాదు. కాళేశ్వరం సమస్య చిన్న మరమ్మతుతో పరిష్కారమయ్యేది కాదు. ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ సూచనలతోనే పునరుద్ధరణ. ఐఐటీ బాంబే-ఏఎఫ్ఆర్వై ఆధ్వర్యంలో పునరుద్ధరణ డిజైను. కాళేశ్వరం ప్రజల సొత్తు.. రాజకీయ కక్షకు తావులేదు. ప్రాజెక్టు భద్రత విషయంలో రాజీపడే ప్రసక్తే లేదు. ప్రజల ప్రాణభద్రతను పణంగా పెట్టి కాళేశ్వరం బ్యారేజీలను వినియోగించలేం. చిన్న మరమ్మతుతోనే కాళేశ్వరాన్ని నడపవచ్చన్న బీఆర్ఎస్ వాదన సాంకేతికంగా తప్పు. ఎన్డీఎస్ఏ, సీడబ్ల్యూసీ మార్గదర్శకాల ప్రకారమే బ్యారేజీల పునరుద్ధరణ చేపడతాం. కాళేశ్వరం ప్రాజెక్టులో సురక్షితంగా ఉన్న లింక్-2 ద్వారా పంపింగ్ కొనసాగిస్తున్నాం' అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి తెలిపారు.

సిద్ధిపేటలో ఆక్రమించుకున్న భూముల్లో పేదలకు ఇళ్లు నిర్మిస్తాం

మొదటి పేజీ తరువాయి...

భూముల విషయంలో ప్రభుత్వం ఎవరినీ ఉద్దేశపూర్వకంగా ఇబ్బంది పెట్టదని, అయితే ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, ప్రైవేట్ పట్టా భూములు, భౌతిక స్వాధీనం, రెవెన్యూ రికార్డులు, ఎన్నికల అఫిడవిట్లలో చూపిన ఆస్తుల మధ్య తేడాలు ఉంటే వాటిని రికార్డుల ఆధారంగా పరిశీలించాల్సిందేనని అన్నారుకేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసర భూములపై సమగ్ర సర్వేకేసీఆర్ ఫామ్‌హౌస్ పరిసరాల్లో ఉన్న భూముల విషయంలో స్థానికుల నుంచి వచ్చిన సమాచారాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తోందని మంత్రి తెలిపారు. ముఖ్యమంత్రి అసెంబ్లీలో చేసిన ప్రకటన కూడా స్థానికుల నుంచి వచ్చిన సమాచారంపై ఆధారపడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఫామ్‌హౌస్‌కు సంబంధించిన భూముల్లో ప్రభుత్వ భూమి ఉన్నట్లు సర్వేలో తేలితే, చట్టప్రకారం ఆ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని అర్హులైన పేదలకు, ముఖ్యంగా దళితులకు ఉపయోగించే అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. 2004 అఫిడవిట్‌లో భూములు లేవని చెప్పి.. ఇప్పుడు వందల ఎకరాలు ఎలా? అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబ భూములపై జరుగుతున్న చర్చలో ఎన్నికల అఫిడవిట్లలో నమోదైన వివరాలు కూడా పరిశీలించాల్సిన అవసరం ఉందని మంత్రి అన్నారు. 2004 లోక్‌సభ ఎన్నికల అఫిడవిట్‌లో కేసీఆర్ తన పేరున వ్యవసాయ భూమి లేదని పేర్కొన్నారు.
అలాంటప్పుడు తర్వాత కాలంలో విస్తారమైన భూములు ఎలా వచ్చాయి? పుట్టుకతోనే వందల ఎకరాల భూస్వాములమని చెబుతున్నప్పుడు, ఆ భూముల వివరాలు సంబంధిత ఎన్నికల అఫిడవిట్లలో ఎందుకు కనిపించలేదు? అని మంత్రి ప్రశ్నించారు. ఈ అంశంపై ప్రస్తుత వాదనలు, అప్పటి అఫిడవిట్ల వివరాల మధ్య ఉన్న తేడాలను రికార్డుల ఆధారంగా పరిశీలించాల్సి ఉందన్నారు.
కేటీఆర్ కొడుకు పేరిట 40 ఎకరాల భూమిపై స్పందిస్తూ నూనూగు మీసాల పిల్లోడు ఏ వ్యాపారం చేశాడని ఇంత భూమి వచ్చిందని మంత్రి ప్రశ్నించారు. హరీశ్‌రావు అఫిడవిట్‌పైనా ప్రశ్నలుహరీశ్‌రావు తన ఎన్నికల అఫిడవిట్‌లో చూపిన భూములు, ప్రస్తుతం ఉన్న భూములు, భౌతిక స్వాధీనం, ట్రస్ట్ పేర్లతో ఉన్న భూములు తదితర అంశాలను కూడా పరిశీలిస్తామని మంత్రి తెలిపారు. అఫిడవిట్‌లో ఎంత చూపించారు? రికార్డుల్లో ఎంత ఉంది? భౌతికంగా ఎంత ఉంది? బినామీ పేర్లలో ఏమైనా ఉందా? అన్నది అధికారిక రికార్డుల ఆధారంగా తేలాలని అన్నారు. అఫిడవిట్‌లో చూపిన విస్తీర్ణం కంటే ఎక్కువ భూమి ఉన్నట్లు తేలితే దాని చట్టబద్ధతను పరిశీలిస్తామని చెప్పారు. ఒక గుంట తేడా ఉన్నా అది ఎవరి పేరున, ఏ హక్కుతో ఉందో రికార్డుల ద్వారా తేలాలని అన్నారు. హరీశ్‌రావు కుటుంబ సభ్యులు మాజీ సైనికుడి నుంచి భూములు కొనుగోలు చేశారన్న వాదనపై కూడా మంత్రి స్పందించారు. భూమి లావాదేవీ జరిగితే దానికి సంబంధించిన రిజిస్ట్రేషన్, పట్టా, ఇతర చట్టబద్ధమైన డాక్యుమెంట్లు ఉండాలి. ఆ డాక్యుమెంట్లు, వాటి వెనుక ఉన్న రికార్డులు ఏమిటో పరిశీలిస్తాం" అని తెలిపారు.

జగన్ కుటుంబానికి 10 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించిన కేటీఆర్

-బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవరు ఆత్మహత్యలకు పాల్పడవద్దన్న కేటీఆర్

ఎండపల్లి, సెప్టెంబర్ 18 : ,(ప్రజా కలం ప్రతినిధి) మండలంలోని గుల్లకోట గ్రామంలో ఈ మధ్యనే ఎండపల్లి మండల అధ్యక్షులు సింహాచలం జగన్ ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకు న్నందున వారి కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ తరఫున ఆర్థిక సాయం అందించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సదుద్దేశంతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ను కలిసి ఆత్మహత్యకు గల వివరాలని తెలియపరచి, ఆర్థిక సాయం చేయాలని కోరగా వారు వెంటనే స్పందించి ఏలాంటి పరిస్థితి లోనైనా కార్యకర్తలు ఎవరు ఆత్మహత్యలు చేసుకోవద్దు అని సూచించి, సింహాచలం జగన్



కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలుపుతూ, వాళ్ల కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని తెలియపరుస్తూ (10,00,000/-) లక్షల ఆర్థిక సహాయం బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమం లో మాజి మంత్రి తో పాటు మండల నాయకులు ఏలేటి కృష్ణారెడ్డి, గాజుల మల్లేశం, మారం జలందర్ రెడ్డి, కల్వాల గంగాధర్ రావు, ముత్యం బలరాంరెడ్డి, రాంచందర్ గౌడ్, మాధవరావు, సందీప్, కల్వాల తేజ, దూస గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్ ప్రభుత్వ పాఠశాలలో

అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



జగిత్యాల్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజాకలం):

జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి. రాజ గౌడ్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, వంటశాలను పరిశీలించారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజనం, వంటశాల నిర్వహణ, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించి సంబంధిత వివరాలను తెలుసుకున్నారు. పాఠశాల పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం విద్యార్థుల హాజరు, విద్యా బోధన, మౌలిక సదుపాయాలు, పాఠశాల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు తదితర అంశాలపై ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశుభ్రమైన విద్యా వాతావరణం కల్పించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. ఈ తనిఖీలో ఎంపీవో సలీమ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



రుద్రంగి, సెప్టెంబర్ 18,(ప్రజాకలం ప్రతినిధి) అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ప్రైవేట్ హాస్పిటల్స్ లో చికిత్స పొందిన 23 మంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరు అయిన రూ.9,60,000/- విలువ గల చెక్కులను శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి గ్రామపంచాయితీ కార్యాలయం ఆవరణలో సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కార్పోరేట్ ఆసుపత్రిలో వైద్యం తీసుకునే పేద వారికి సైతం తిరిగి డబ్బులు అందించి వారికి చేయూతనివ్వలనే ఉద్దేశం తో సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్నామని అన్నారు. నిరుపేదలు సీఎంఆర్ఎఫ్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య, నాయకులు గడ్డం శ్రీనివాస్, తర్రె మనోహర్, తర్రె లింగం, కట్కూరి దాసు, ఎర్రం అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంగిలో ఘనంగా ప్రభుత్వ విప్ వేడుకలు

- శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న విప్



రుద్రంగి, సెప్టెంబర్ 18,(ప్రజాకలం ప్రతినిధి) రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండల కేంద్రంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విప్ హాజరై కేక్ కట్ చేసారు. ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, భవిష్యత్తులో అత్యుత్తమ స్థాయికి ఎదగాలని కాంగ్రెస్ నాయకులు కోరుకున్నారు. అనంతరం ఆహ్లాద పర్వతంపై కొలువుదీరిన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తన జన్మదిన సందర్భంగా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ అర్చకులు విప్‌కు స్వామివారి తీర్థప్రసాదాలను అందజేసి ఆశీర్వచనాలు తెలిపారు. అనంతరం విప్ తల్లిదండ్రుల ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గండి నారాయణ, ఏఎంసీ చెర్మెన్ చెలుకల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య, ఆలయ చెర్మెన్ సామ మోహన్ రెడ్డి మరియు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

మెట్పల్లి అర్బన్ సెక్టార్‌లో ఘనంగా పోషణ మాసం

మెట్ పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 18 (ప్రజాకలం): పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా మెట్ పల్లి అర్బన్ సెక్టార్ పరిధిలోని మెట్ పల్లి-8, దుబ్బవాడ, ఎస్ఆర్ఎస్పీ క్యాంప్ అంగన్వాడీ కేంద్రాల్లో శుక్రవారం పోషణ మాసం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు సమతుల ఆహారం, పౌష్టికాహారం ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఐదేళ్లలోపు పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని తల్లులకు సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలకు సీమంతాల కార్యక్రమాన్ని నిర్వహించారు. తక్కువ ధరలకు లభించే ఆకుకూరలు, కూరగాయలు, పండ్లను ప్రతిరోజూ ఆహారంలో భాగంగా చేసుకోవాలని అవగాహన కల్పించారు.ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై తల్లులకు ఆరోగ్య సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ సుమయతబస్సుం ముఖీం పాల్గొని ఆరోగ్య సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో తల్లులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.అంగన్వాడీ టీచర్లు గంగలక్ష్మి, సుమలత, ఇందిర, ఐకేపీ లీడర్ మాధవి తదితరులు పాల్గొన్నారు.



కథలాపూర్ మండలంలో కలెక్టర్ విస్తృత పర్యటన

నిర్మాణంలో ఉన్న భవనాలు, పాఠశాలల్లో ఆకస్మిక తనిఖీలు

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన కలెక్టర్

భోజనం రుచికరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఈఓకు ఆదేశం



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 18(ప్రజా కలం):

కథలాపూర్ మండలంలోని ఇప్పపెల్లి, సిరికొండ గ్రామాల్లో జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. నిర్మాణంలో ఉన్న వీవో భవనాలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రాథమిక పాఠశాల కిచెన్ షెడ్లతో పాటు జిల్లా పరిషత్ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పపెల్లి గ్రామంలో వీవో భవనం, ప్రాథమిక పాఠశాల కిచెన్ షెడ్ నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్.. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ నెల రోజుల్లో పనులను పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. అనంతరం జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థుల విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, తరగతుల నిర్వహణ, పారిశుద్ధ్య పరిస్థితులను పరిశీలించారు. ప్రతి తరగతి గదిలో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో తెలుసుకున్నారు. ప్రతి విద్యార్థిపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించి మెరుగైన విద్యాబోధన అందించాలని సూచించారు. విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న వసతులపై ఆరా తీశారు. పాఠశాల ఆవరణలో పెంచుతున్న కూరగాయల మొక్కలను పరిశీలించి ఉపాధ్యాయులను అభినందించారు. అనంతరం విద్యార్థులతో కలిసి కలెక్టర్ మధ్యాహ్న భోజనం చేశారు. ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా లేదా అనే విషయాన్ని విద్యార్థులు, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. భోజనం తయారీలో నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఒప్పంద నిర్వాహకుడితో మాట్లాడి నాణ్యమైన సరుకులను వినియోగించాలని సూచించారు. మధ్యాహ్న భోజనం రుచిపై అసంతృప్తి వ్యక్తం చేసిన కలెక్టర్, విద్యార్థులకు రుచికరమైన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని డీఈఓను ఆదేశించారు. పాఠశాల తరగతి గదులు, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, పారిశుద్ధ్య చర్యలు నిరంతరం చేపట్టాలని సూచించారు. ఈ పర్యటనలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, డీఈఓ కె. రాము, తహసీల్దార్, ఎంపీడీఓ, ఏఈ, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

నో మ్యాపింగ్, అనామలీస్ ఓటర్లకు నోటీసులు వ్యక్తిగతంగా అందజేయాలి

అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే లక్ష్యం : జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి సెప్టెంబర్ 18 (ప్రజా కలం) కోరుట్ల మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐఆర్‌లో భాగంగా జారీ చేస్తున్న నోటీసులు, వాటిపై నిర్వహిస్తున్న విచారణ ప్రక్రియ, ఓటర్ల నుంచి సేకరిస్తున్న ఆధారాలు, ఆ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్న విధానంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.
ఎస్ఐఆర్ నోటీసులపై విచారణను పూర్తి స్థాయిలో, నిబంధనలకు అనుగుణంగా పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. ఓటర్ల నుంచి సేకరించిన ఆధారాలు, సంబంధిత వివరాలను ఆన్‌లైన్‌లో సక్రమంగా నమోదు చేయాలని సూచించారు. వివరాల నమోదులో ఎలాంటి పొరపాట్లు, తేడాలు చోటుచేసుకోకుండా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. నో మ్యాపింగ్ ఓటర్లు, అనామలీస్ ఓటర్లకు సంబంధించిన అన్ని నోటీసులను సంబంధిత ఓటర్లకు వ్యక్తిగతంగా అందజేయాలని ఆదేశించారు.
నోటీసుల జారీ, అందజేత, విచారణ, ఓటర్ల నుంచి ఆధారాల సేకరణ, ఆన్‌లైన్‌లో వివరాల నమోదు తదితర ప్రతి దశను ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు.అర్హత కలిగిన ఏ ఒక్క ఓటరు కూడా ఓటు హక్కును కోల్పోకుండా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని అన్నారు. అదే సమయంలో అనర్హమైన లేదా తప్పుగా నమోదైన వివరాలను నిబంధనల ప్రకారం పరిశీలించి సరిదిద్దేలా చర్యలు చేపట్టాలని సూచించారు.“అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే మన లక్ష్యం. ఎస్ఐఆర్ ప్రక్రియలో పారదర్శకత, నిష్పక్షపాతంగా వ్యవహరించడం, నిబంధనలను కచ్చితంగా పాటించడం అత్యంత ముఖ్యమని” జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారు.ఈ పరిశీలనలో కోరుట్ల ఆర్డీఓ జీవాకర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, బిఎల్ వోలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలలో అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



మంచిర్యాల జిల్లా//ప్రజాకలం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18, చెన్నూరు:ప్రభుత్వ విద్యా సంస్థలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూర్ పట్టణంలో కొనసాగుతున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు సకాలంలో మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మండల తహసిల్దార్ రాఘవేంద్ర తో కలిసి సందర్శించి తరగతి గదులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పరిసరాలను పరిశీలించారు. సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్య అందించేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా ఉపాధ్యాయులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులముల సంక్షేమ బాలుర వసతి గృహాన్ని సందర్శించి భవనం శిథిలావస్థలో ఉన్నందున నూతన భవన నిర్మాణానికి స్థల పరిశీలన చేశారు. తెలంగాణ ఆదర్శ పాఠశాల, బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థుల సంఖ్య పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని, విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి కొనసాగుతున్న అదనపు గదులు, భోజనశాల నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని నక్కలపల్లి గ్రామంలో గల జి. పి. కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా చేపట్టిన హియరింగ్ ప్రక్రియ పూర్తి పారదర్శకంగా, వేగవంతంగా చేయాలని, నిర్దిష్ట గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరి వివరాలు ఓటరు జాబితాలో స్పష్టంగా ఉండేలా జాబితా రూపొందించాలని తెలిపారు. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను సందర్శించి విద్యార్థుల అభ్యాసన సామర్థ్యాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ



గొల్లపల్లి సెప్టెంబర్ 18 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలం లోత్తునూర్ గ్రామంలోనీ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాధికారి చెరుకు రాజన్న,స్థానిక సర్పంచ్ సుమన్ గౌడ్ తో కలిసి విద్యార్థులకు ఏక రూప దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల బాగా చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవడం ద్వారా కన్న తల్లిదండ్రుల తో పాటు గ్రామానికి పేరు ప్రతిష్టలు తీసుకురావాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు సౌకర్యాలను,వసతులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలనీ పాఠశాలలో అన్ని విధాలా సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు.అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఒరగంటి మల్లేష్,ప్రాధానోపాధ్యాయులు కుమారస్వామి, ఉపాధ్యాయురాలు జయశ్రీ గుంటుకుల కొండయ్య, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం మహాదానం



మెట్ పల్లి టౌన్ ప్రతినిధి, సెప్టెంబర్ 18(ప్రజాకలం):

అన్నదానం మహాదానం.. అన్ని దానాల్లో అన్నదానమే గొప్పది అని మెట్ పల్లి సీనియర్ సివిల్ జడ్జి ఆర్. అజయ్ కుమార్ అన్నారు. శుక్రవారం మెట్ పల్లి కోర్టు కాంప్లెక్స్‌లో వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న ప్రసాదం కార్యక్రమాన్ని జడ్జి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అంతకుముందు ప్రత్యేక వినాయక పూజలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ అన్నదానం ఒక మహత్కార్యమని, ఆకలితో ఉన్న వారికి అన్నం అందించడం ఎంతో పుణ్యకార్యమని పేర్కొన్నారు. వినాయక ఉత్సవాల సందర్భంగా అన్న ప్రసాదం కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, న్యాయవాదులు కంతి మోహన్ రెడ్డి, వడ్డేపల్లి శ్రీనివాసన్, జిల్లా వెంకటేశ్వర్లు, గంద్ర ప్రవీణ్ రావు, పుప్పాల రాంభూపాల్, గడ్డం శంకర్ రెడ్డి, బద్దం లక్ష్మా రెడ్డి, పోలకొండ దయాకర్ వర్మ, బోడ లక్ష్మణ్, పుప్పాల భానుమూర్తి, తోగిటి రాజశేఖర్, ఓగులపు శేఖర్, పుప్పాల లింబాద్రి, ఎలాముల రాంబాబు, పసునూరి సుదర్శన్, తెడ్డు ఆనంద్, తేలు ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మెడిచెల్మల సుమలత, మామిడిపల్లి విజయలక్ష్మి, కాజీపేట ప్రవంతి, వెల్మల స్వప్న రాణి, రజిత, బిగుల్లా శంకర్,వాల్గొట్ మహేశ్, వెంకటేశ్, యుగంధర్, రాజశేఖర్, సత్యనారాయణ,అశోక్, సంజయ్ తోపాటు కోర్టు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ లత

- పదో తరగతి విద్యార్థినులకు పరీక్షల సన్నద్ధతపై మార్గనిర్దేశం



గొల్లపల్లి సెప్టెంబర్ 18 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్. లత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. భోజనం నాణ్యత, రుచితో పాటు విద్యార్థినులకు అందుతున్న ఆహారంపై సంబంధిత సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థినులకు నాణ్యమైన, పరిశుభ్రమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అనంతరం పాఠశాలలోని పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారి విద్యాభ్యాసం, పరీక్షల సన్నద్ధతపై మార్గనిర్దేశం చేశారు. పదో తరగతి పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుతూ, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ప్రతి విద్యార్థిని తన లక్ష్యాన్ని నిర్దేశించుకొని, ఉన్నత విద్యను అభ్యసించే దిశగా ముందుకు సాగాలని వారు ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు విద్యార్థులలో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ, పరీక్షల కోసం అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతి, భోజనం తదితర సౌకర్యాలను నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్ వెంట తహసీల్దార్ మహమ్మద్ మజీద్ ప్రిన్సిపాల్ పద్మ ,ఉపాధ్యాయులు, ఆర్ ఐ జీవన్ తదితరులు ఉన్నారు.

నిజాయితీకి నిదర్శనం.. ఆటో డ్రైవర్

ఆటోలో మరిచిపోయిన బంగారం, నగదు ఉన్న పర్సును పోలీసులకు అప్పగింత

జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 18(ప్రజాకలం)

జగిత్యాల్ పట్టణం ఆటోలో ప్రయాణిస్తూ ఓ మహిళ మరిచిపోయిన బంగారం, నగదు ఉన్న పర్సును గుర్తించిన ఆటో డ్రైవర్ నిజాయితీగా పోలీసులకు అప్పగించి తన సామాజిక బాధ్యతను చాటుకున్నారు. జగిత్యాల



పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఓ మహిళ ఆటోలో ప్రయాణిస్తున్న సమయంలో తన పర్సును ఆటోలోనే మరిచిపోయారు. ఆ పర్సులో సుమారు అర తులం బంగారం, రూ.1,000 నగదు, ఇతర ముఖ్యమైన కార్డులు ఉన్నాయి. పర్సును గుర్తించిన చల్గల్ గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పడాల సురేష్ ఎలాంటి స్వార్థానికి తావులేకుండా జగిత్యాల టౌన్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి పట్టణ ఇన్‌స్పెక్టర్ పి. కరుణాకర్కు అప్పగించారు. పోలీసు సిబ్బంది వివరాలను పరిశీలించిన అనంతరం టౌన్ హెడ్ కానిస్టేబుల్ డి. మోహన్ ద్వారా పర్సును సంబంధిత మహిళకు సురక్షితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ పి. కరుణాకర్ ఆటో డ్రైవర్ పడాల సురేష్ నిజాయితీ, ఔదార్యాన్ని అభినందించారు. ప్రజల్లో ఇలాంటి మంచి విలువలు, సామాజిక బాధ్యత మరింత పెరగాలని ఆకాంక్షించారు. బాధ్యతాయుత పౌరుడిగా వ్యవహరించిన ఆటో డ్రైవర్ సురేష్‌ను జగిత్యాల టౌన్ పోలీసులు అభినందించారు.

ప్రజా కలం
శుక్రవారం, సెప్టెంబర్ 18, 2026

ప్రభుత్వ ఆసుపత్రుల్లో
పరీక్షల కొరత

ప్రాణం మీదకు వచ్చినప్పుడు వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి పరుగెత్తే పేదవాడికి అక్కడే అవసరమైన పరీక్ష అందకపోతే.. అతడు ఎక్కడికి వెళ్లాలి? రోగ నిర్ధారణ కోసం మరో ఆసుపత్రి తలుపు తట్టాల్సి వస్తే.. అందుబాటులో ఉన్న వైద్యం ఎవరికోసం? తెలంగాణ ప్రభుత్వ ఆసుపత్రుల్లో అత్యవసరమైన వైద్య పరీక్షల సౌకర్యాల కొరత ఈ ప్రశ్నలను ముందుకు తెస్తోంది. కోట్లాది మంది ప్రజలకు భరోసాగా నిలవాల్సిన ప్రభుత్వ వైద్య వ్యవస్థలో అత్యాధునిక నిర్ధారణ పరికరాలు అందుబాటులో లేకపోవడం ఆందోళన కలిగించే అంశం. ఆరోగ్య శాఖ శాసనమండలిలో వెల్లడించిన వివరాల ప్రకారం రాష్ట్రంలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రస్తుతం కేవలం తొమ్మిది ఎంఆర్ఐ యంత్రాలే ఉన్నాయి. సుమారు 3.8 కోట్ల జనాభాకు ఇవే సేవలందిస్తున్నాయి. అంటే సగటున ఒక్క ప్రభుత్వ ఎంఆర్ఐ యంత్రంపై సుమారు 42 లక్షల మంది ఆధారపడాల్సిన పరిస్థితి. మరింత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే.. రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 29 జిల్లాల్లో ప్రభుత్వ ఎంఆర్ఐ సౌకర్యమే లేదు. ఈ తొమ్మిది యంత్రాలు కేవలం ఎనిమిది ప్రభుత్వ సంస్థల్లో, నాలుగు జిల్లాల్లోనే ఉన్నాయి. హైదరాబాద్‌లోనే ఆరు యంత్రాలు ఉండగా, మిగిలినవి వరంగల్, ఆదిలాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో ఉన్నాయి. ఎంఆర్ఐ పరీక్ష అనేది సాధారణ నిర్ధారణ పరీక్ష కాదు. మెదడు, వెన్నెముక, కీళ్లు, కండరాలు, కొన్ని రకాల కణితులు తదితర అనేక సమస్యలను గుర్తించడంలో ఇది కీలకమైనది. ప్రభుత్వ ఆసుపత్రిలో యంత్రం లేకపోతే రోగి ప్రైవేటు కేంద్రాన్ని ఆశ్రయించాల్సి వస్తుంది. పరీక్ష ఖర్చు, ప్రయాణ వ్యయం, వేచి ఉండే సమయం.. ఇవన్నీ ఆ కుటుంబంపై అదనపు భారమే. అత్యవసర పరిస్థితుల్లో పరీక్ష ఆలస్యం చికిత్సపైనా ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రభుత్వ ఆసుపత్రి భవనం పెద్దదిగా ఉండటం కాదు.. అందులో అవసరమైన వైద్య సేవలు అందుబాటులో ఉండటమే అసలు ప్రమాణం. అందుకే జిల్లాల వారీగా వైద్య పరికరాల అవసరాలను శాస్త్రీయంగా అంచనా వేసి, అత్యవసర పరీక్షలను స్థానికంగానే అందించేలా చర్యలు తీసుకోవాలి. యంత్రాలు కొనుగోలు చేయడం మాత్రమే సరిపోదు. వాటిని నిర్వహించే సాంకేతిక సిబ్బంది, రేడియాలజిస్టులు, నిరంతర నిర్వహణ, విద్యుత్–మౌలిక వసతులు కూడా సమకూరాలి. పరికరాలు పనిచేయని సమయాన్ని తగ్గించేందుకు కట్టుదిట్టమైన నిర్వహణ వ్యవస్థ అవసరం. ప్రభుత్వం కొత్త ఎంఆర్ఐ, సీటీ స్కాన్ యంత్రాలను ఏర్పాటు చేయాలనే నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో వాటిని అవసరం ఎక్కువగా ఉన్న జిల్లాలకు ప్రాధాన్యంతో కేటాయించడం ముఖ్యం. ప్రతి చిన్న పరీక్ష కోసం జిల్లా ప్రజలు హైదరాబాద్‌కు వెళ్లాల్సిన పరిస్థితి తొలగాలి. రోగికి పరీక్ష కోసం దూరం ప్రయాణించాల్సిన అవసరం లేకుండా.. వైద్యం అతని గుమ్మానికి చేరువ కావాలి. పరికరాల సంఖ్య పెరగడం మాత్రమే కాదు, అవి పనిచేసే సమయం పెరగాలి. ప్రజారోగ్య వ్యవస్థకు అదే నిజమైన పరీక్ష.


– సి.హెచ్. ప్రతాప్

వైభవంగా కుంకుమ పూజ

విశేష సంఖ్యలో పాల్గొన్న మహిళా భక్తులు

పెద్దపల్లి: సెప్టెంబర్ 18 ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పట్టణంలోని 33 వ వార్డు పరిధిలో వెలసిన త్రినేత్ర యూత్ వినాయక మండపం వద్ద శుక్రవారం కుంకుమ పూజ కార్యక్రమం అత్యంత వైభవంగా,భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.త్రినేత్ర యూత్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గంగుల సంధ్యారాణి సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ గంగుల సంధ్యారాణి మాట్లాడుతూ లోక కల్యాణం,వార్డు ప్రజలందరి సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు కాపాడాలని కాంక్షిస్తూ ఈ పూజా కార్యక్రమాన్ని నిర్వహించడంఅభినందనీయమన్నారు.వినాయకచవితి నవరాత్రిఉత్సవాల్లో భాగంగా వార్డు పరిధిలో ప్రతిరోజూ ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనడం ఎంతో సంతోషాన్ని ఇస్తోందని తెలిపారు.గణపతి బప్పా ఆశీస్సులు వార్డు ప్రజలపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కుంకుమ పూజలో వార్డుకు చెందిన మహిళలు,భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని,మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి, గణపయ్యకు భక్తితో పూజలు నిర్వహించారు.భక్తుల సమక్షంలో మండపం ప్రాంగణమంతా ఆధ్యాత్మిక శోభతో విలసిల్లింది.కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి కష్టపడిన త్రినేత్ర యూత్ సభ్యులను,పూజలో పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసిన భక్తులకు,మహిళలకు కౌన్సిలర్, నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.పూజ అనంతరం భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ జరిగింది.



హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు



మంచిర్యాల జిల్లా//ప్రజాకలం జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 18

జిల్లా లో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సెప్టెంబర్ 18, 2026సవరణలు మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో గల ఓటర్లకు అందించిన నోటీసుల ప్రకారం హియరింగ్ ప్రక్రియ వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.రాములు అన్నారు. శుక్రవారం జిల్లాలోని చెన్నూరు మండల తహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించి వివిధ రెవెన్యూ సంబంధిత అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియలో భాగంగా ఇప్పటికే నిర్వహించిన విచారణలకు సంబంధించిన కేసుల డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని, రానున్న 2 రోజులలో పురోగతి స్పష్టంగా కనిపించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తుల పురోగతిని సమీక్షించి, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. చెన్నూర్ మండలం కిష్టంపేట గ్రామంలో చేపడుతున్న రీ–సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను వేగవంతం చేసి, కో–రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీ ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. చెన్నూర్ గ్రామంలో రీ–సర్వేలో భాగంగా ప్రారంభమైన గ్రామ సరిహద్దుల నిర్ధారణ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సర్వే ప్రక్రియను నిర్ణీత ప్రణాళిక ప్రకారం సమర్థవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం భీమారం మండల తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ, సాదాబైనామా, భూ భారతి, రీ–సర్వే తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఎస్.ఐ.ఆర్. కు సంబంధించి విచారణలు పూర్తయిన కేసుల డిజిటలైజేషన్‌ను వేగవంతం చేయాలని తెలిపారు. సాదాబైనామా, భూ భారతి దరఖాస్తులను ప్రాధాన్యతతో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. మండలంలోని మద్దికల్ గ్రామంలో కొనసాగుతున్న రీ–సర్వే ప్రక్రియను సమీక్షించి, సర్వే పనులను వేగవంతం చేయడంతో పాటు కో–రిలేషన్ స్టేట్‌మెంట్ తయారీని త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.

బుజ్జి బుజ్జి మాటలకు మురిసిన కలెక్టర్

అంగన్వాడీ చిన్నారులతో సరదాగా ముచ్చటించిన బి. సత్యప్రసాద్





జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 18 (ప్రజాకలం):

కథలాపూర్ మండలం ఇప్పపెల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా చిన్నారులతో ఆప్యాయంగా ముచ్చటిస్తూ వారిలో ఉత్సాహాన్ని నింపారు. చిన్నారుల వద్దకు వెళ్లిన కలెక్టర్ వారి పేర్లు, చదువు, ఇష్టమైన ఆటలు, పాటల గురించి అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ అడిగిన ప్రశ్నలకు చిన్నారులు తమదైన శైలిలో బుజ్జి బుజ్జి సమాధానాలు చెప్పడంతో ఆయన సంతోషం వ్యక్తం చేసి వారిని అభినందించారు. కొంతమంది చిన్నారులు ధైర్యంగా ఎబీసీడీలు, 1, 2, 3లు చెప్పి తమ ప్రతిభను ప్రదర్శించారు. పిల్లల చురుకుదనం, సమయస్ఫూర్తిని చూసి కలెక్టర్ మురిసిపోయారు. చిన్నారులతో కొద్దిసేపు సరదాగా గడిపారు. అనంతరం అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు అందుతున్న సౌకర్యాలను కలెక్టర్ పరిశీలించారు.పౌష్టికాహారం, మెనూ అమలు, పరిశుభ్రత తదితర అంశాలపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పిల్లల ఆరోగ్యం, పోషణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అంగన్వాడీ కేంద్రాల్లో ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించాలని సూచించారు.ఆటపాటలు, కథలు, చిత్రలేఖనం వంటి కార్యక్రమాల ద్వారా చిన్నారుల్లో అభ్యసన ఆనక్తిని పెంపొందించాలని తెలిపారు. పిల్లల సమగ్ర అభివృద్ధిలో అంగన్వాడీ కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు. చిన్నారులకు విద్యతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత, ఆరోగ్యకరమైన ఆహారం, చేతులు శుభ్రంగా కడుక్కోవడం వంటి మంచి అలవాట్లను చిన్న వయస్సు నుంచే నేర్పించాలని సూచించారు. ప్రతి చిన్నారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలని, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు.అదేవిధంగా గ్రామంలో నిర్మిస్తున్న వీఓ భవనాన్ని కలెక్టర్ పరిశీలించారు.నిర్మాణ పనులను పూర్తిస్థాయిలో చేపట్టి భవనాన్ని ప్రారంభోత్సవం చేసి వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. గ్రామ జనాభా, మహిళా సంఘాల వివరాలతో పాటు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి పనుల వివరాలను గ్రామ సర్పంచ్ సంబ నవీన్ కలెక్టర్‌కు వివరించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేసి గ్రామాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జీవాకర్ రెడ్డి, డీఈవో కె. రాము, డీపీవో మదన్ మోహన్, తహసీల్దార్, ఎంపీడీవో, ఇప్పపెల్లి గ్రామ సర్పంచ్ సంబ నవీన్, వార్డు సభ్యులు, గ్రామస్థులు, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ స్థల పరిశీలన

తాటిపల్లి శివారులో 25 ఎకరాల్లో నిర్మాణం - ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 18 (ప్రజాకలం)

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనుల కోసం తాటిపల్లి శివారులో కేటాయించిన స్థలాన్ని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ శుక్రవారం ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఎం.డి. గణపతి రెడ్డి, సీఈ లక్ష్మారెడ్డితో కలిసి నిర్మాణ స్థలాన్ని, సంబంధిత మ్యాప్‌ను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. జగిత్యాల నియోజకవర్గానికి మంజూరైన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌ను తాటిపల్లి శివారులో 25 ఎకరాల్లో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. నిర్మాణ పనులను వేగవంతంగా చేపట్టేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి సౌకర్యాలను ఒకే ప్రాంగణంలో అందించడమే ఈ పాఠశాలల ప్రధాన ఉద్దేశమని అన్నారు. సుమారు 2,500 మంది విద్యార్థులు, 300 మంది సిబ్బందికి అవసరమైన ఆధునిక విద్యా సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. ప్రాథమిక స్థాయి నుంచి ఉన్నత విద్య వరకు సమగ్ర విద్యతో పాటు హాస్టల్, భోజనం వంటి వసతి సౌకర్యాలను ప్రభుత్వం అందించనుందని చెప్పారు. పాఠశాల బ్లాక్, వసతి గృహాలు, క్రీడా మైదానం తదితర నిర్మాణాల కోసం స్థలాన్ని పరిశీలించిన అధికారులు, సైట్ ఇంజనీర్లతో చర్చించారు. ఎం.డి. గణపతి రెడ్డి సూచనలకు అనుగుణంగా జీం3 అంతస్తుల్లో నిర్మాణాలు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యం ఇస్తోందని డా. సంజయ్ కుమార్ పేర్కొన్నారు. అభివృద్ధి పనులకు ఎవరూ అడ్డంకులు సృష్టించవద్దని, కావాలని బురదజల్లే ప్రయత్నాలు చేయడం సరికాదని అన్నారు. అభివృద్ధి పనుల కోసం మోరం విక్రయించాల్సిన అవసరం ఎవరికీ లేదని వ్యాఖ్యానించారు. ఇందిరమ్మ రాజ్యంలో 2008లో అర్బన్ హౌసింగ్ కాలనీలో ఇళ్లు మంజూరు చేసిన విషయాన్ని ప్రస్తావించిన ఎమ్మెల్యే ప్రస్తుతం ప్రభుత్వం ఏర్పాటైన ఎనిమిది నెలల్లోనూ కొందరు లబ్ధిదారులు విద్యుత్ కనెక్షన్లు తీసుకోకపోవడం వారి నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో సుమారు 1,500 కుటుంబాలు నివసిస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాజా గౌడ్, ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి, సర్పంచులు బొలిశెట్టి గంగారెడ్డి, కట్ట రాజేందర్, నోముల శేఖర్ రెడ్డి, ఎంఆర్ఓ హకీం, ఏఈ శశి, జగిత్యాల అసెంబ్లీ కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు కర్నె భూమారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముఖీద్, అబ్బూరి మల్లేశం గౌడ్, నలువల సురేష్, ఏఎంసీ డైరెక్టర్ గడ్డం గంగారెడ్డి, సదానందం, స్వామిరెడ్డి, తంగెళ్ల రమేశ్, ఏనుగు మల్లారెడ్డి, శేఖర్ తదితర ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వద్దు.. స్టీల్ ముద్దు

ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణకు స్టీల్ సామాగ్రి వినియోగం అవసరం



మెట్‌పల్లి టౌన్ ప్రతినిధి సెప్టెంబర్ 18(ప్రజా కలం): నిత్య జీవితంలో భోజనం కోసం ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులకు బదులుగా స్టీల్ సామాగ్రిని వినియోగించాలని మెట్‌పల్లి పట్టణం 16వ వార్డు బీజేపీ నాయకులు అరిసె మురళి సూచించారు. శుక్రవారం మెట్‌పల్లి కోర్టు ప్రాంగణంలో ఏర్పాటు చేసిన వినాయక అన్నప్రసాద కార్యక్రమంలో న్యాయవాదులకు భోజనం చేసేందుకు స్టీల్ సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరిసె మురళి మాట్లాడుతూ.. డిస్పోజబుల్ ప్లేట్లు, గ్లాసుల వినియోగం వల్ల ఆరోగ్యానికి హాని కలగడంతో పాటు పర్యావరణానికి కూడా నష్టం వాటిల్లుతుందని పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని తన వంతు బాధ్యతగా స్టీల్ సామాగ్రి వినియోగాన్ని ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించి పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఒజ్జెల శ్రీనివాస్, తునికి వేణుగోపాల్, పసునూరి శ్రీనివాస్, మ్యాడపు గోపి తదితరులు పాల్గొన్నారు.

వచ్చే అసెంబ్లీ ఎన్నికలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తా: టీపీసీసీ సభ్యులు నాతరి స్వామి

బెల్లంపల్లి టౌన్, సెప్టెంబర్ 18, (ప్రజాకలం) ప్రతినిధి. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ గెలుపు కోసం అహర్నిశలు కష్టపడ్డ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలను పట్టించుకోవడం లేదని, వలసవాదులకు ప్రాముఖ్యత ఇస్తూ కాంగ్రెస్ పార్టీని ఎమ్మెల్యే భ్రష్టు పట్టిస్తున్నాడని టీపీసీసీ నాయకులు నాతరి స్వామి అన్నారు.ఎమ్మెల్యే వైఖరి ఇలాగే కొనసాగితే కాంగ్రెస్ పార్టీకి భవిష్యత్తులో తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. తన ఎమ్మెల్యే టికెట్ త్యాగం చేసి ప్రస్తుత ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంట ఉండి గెలిపిస్తే తన పుట్టినరోజు వేడుకలకు నాయకులు కార్యకర్తలను వెళ్ళవద్దని హెచ్చరికలు జారీ చేయడం ఎంతవరకు సబబు అని అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో స్థానికతను ప్రాధాన్యంగా తీసుకొని ఎమ్మెల్యే టికెట్ సాధించి, అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసే గెలుస్తానని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



కొడంగల్ పాంచజన్య సంకల్ప సభకు ముమ్మర ఏర్పాట్లు

జనసమీకరణ, బస్సులు-వాహనాల ఏర్పాట్లపై నాయకుల సమీక్ష

మెట్ పల్లి టౌన్ ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజాకలం): తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) ఆధ్వర్యంలో ఈ నెల 20న కొడంగల్‌లో నిర్వహించనున్న పాంచజన్య



సంకల్ప సభకు సంబంధించిన ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి.సభ ఏర్పాట్లలో భాగంగా కోరుట్ల ఇన్‌చార్జి, సంకల్ప సభ పర్యవేక్షకులు డాక్టర్ రఘు ఆదేశాల మేరకు మెట్‌పల్లి టీఆర్ఎస్ సీనియర్ నాయకులు, మొయినాబాద్ సభ ఇన్‌చార్జి చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ అధ్యక్షుడు కుమారి శివశంకర్ ప్రజాపతి, చేవెళ్ల నియోజకవర్గ ఇన్‌చార్జి బేగరి రాజు, నియోజకవర్గ జనరల్ సెక్రటరీ సంజీవ రెడ్డి కలిసి సభ ఏర్పాట్లను సమీక్షించారు. వివిధ ప్రాంతాల నుంచి కొడంగల్ సభా వేదికకు చేపట్టాల్సిన జనసమీకరణపై నాయకులు ప్రత్యేకంగా చర్చించారు. కార్యకర్తలు, ప్రజలను సభకు తరలించేందుకు అవసరమైన బస్సులు, ఇతర వాహనాల ఏర్పాటు, ప్రయాణ సమన్వయం తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు.సభకు హాజరయ్యే ప్రజలు, పార్టీ శ్రేణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తు ప్రణాళికతో రవాణా, ఇతర ఏర్పాట్లు పూర్తి చేయాలని నాయకులు నిర్ణయించారు.

అంగన్వాడీ కేంద్రంలో పోషణ మాసం, శ్రీమంతం

గొల్లపల్లి సెప్టెంబర్ 18 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలం గోవిందుపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో సూపర్వైజర్ జానకి ఆధ్వర్యంలో శుక్రవారం పోషణ మాసంలో భాగంగా గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ జానకి మాట్లాడుతూ గర్భిణులకు పౌష్టికాహారం, ఆరోగ్య పరిరక్షణ, గర్భధారణ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు.గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు సమతుల్యమైన పోషకాహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని అంగన్వాడీ సిబ్బంది సూచించారు.అనంతరం గర్భిణులకు పసుపు, కుంకుమతో శ్రీమంతం నిర్వహించి, పౌష్టికాహార పదార్థాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచి మ్యాక స్వామి, ఉప సర్పంచ్ కోట అశోక్ కుమార్, వార్డ్ సభ్యులు అంగన్వాడి టీచర్లు బి సరోజన, ఆర్ పద్మ, ఆశ వర్కర్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



భారత్ రక్తదాన్ అవార్డుకు
సముద్రాల రాజ్‌కుమార్ ఎంపిక
– హర్షం వక్తం చేసిన మెగా అభిమానులు



పెద్దపల్లి:సెప్టెంబర్ 18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి) మానవత్వంతో ప్రాణదాతగా నిలుస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్న పెద్దపల్లి జిల్లాకు చెందిన సముద్రాల రాజ్ కుమార్ గౌడ్ భారత్ రక్తదాన్ అవార్డు-2026 కు ఎంపికయ్యారు.భారత్ రక్తదాన్ సేవా అసోసియేషన్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి జిల్లాలో ఉత్తమ సేవ పురస్కారం-2026 ప్రధానోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో అత్యధికంగా రక్తదానం చేసి పలువురి ప్రాణాలను కాపాడిన రక్తాదాతలకు ఈ ప్రతిష్టాత్మక అవార్డును అందజేస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటివరకు రికార్డు స్థాయిలో 103 సార్లు రక్తదానం చేసి ఎంతోమందికి పునర్జన్మ ప్రసాదించిన రాజ్ కుమార్ గౌడ్‌ను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ నెల 20న జరిగే ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ఈ అవార్డును అందుకోనున్నారు.రాజ్ కుమార్ గౌడ్ ఈ అవార్డుకు ఎంపిక కావడం పట్ల పలువురు స్థానికులు,సేవా స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

గాయత్రి విద్యానికేతన్ క్రీడాకారుల ఘనవిజయం
- జోనల్ వాలీబాల్‌లో తొలిస్థానం.. జిల్లా స్థాయికి ఎంపిక



పెద్దపల్లి:సెప్టెంబర్ 18:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) ఎస్జీఎఫ్ఐ పెద్దపల్లి జోనల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌లో గాయత్రి విద్యానికేతన్ విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. శుక్రవారం మండలంలోని అప్పన్నపేటలో నిర్వహించిన పోటీల్లో పాఠశాల క్రీడాకారులు అసాధారణ ప్రతిభతో ప్రత్యర్థులను చిత్తు చేసి ప్రథమ బహుమతిని సొంతం చేసుకున్నారు. ఈ పోటీల్లో గాయత్రి విద్యానికేతన్‌కు చెందిన కే.గౌతమ్ అండర్-14 విభాగంలో,జి.ప్రభాస్ అండర్-17 విభాగంలో అత్యుత్తమ ప్రదర్శనతో మొదటి స్థానంలో నిలిచి పెద్దపల్లి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జోనల్ స్థాయిలో పాఠశాల పేరును నిలబెట్టి జిల్లా స్థాయికి అర్హత సాధించిన విజేతలను గాయత్రి విద్యా సంస్థల చైర్మన్ అల్లంకి శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించి, జ్ఞాపికలతో సత్కరించారు.విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. ఈ వేడుకలో పాఠశాల కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజయ్,వ్యాయామ ఉపాధ్యాయులు అజయ్ కుమార్, మహేందర్,పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొని విజేతలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఘనంగా కుంకుమ పూజ..



వెల్గటూర్, సెప్టెంబర్ 18, ప్రజాకాలం, ప్రతినిధి : వెల్గటూర్ మండల కేంద్రంలో రాష్ట్ర రహదారి పక్కన, దుబ్బల వాడ లో ఏర్పాటు చేసిన గణనాథుని వద్ద శుక్రవారం మహిళలు కుంకు పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి లో నుంచి మహిళలు మంగళ హారతులతో తరలివచ్చి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం భక్తి,శ్రద్ధలతో కొబ్బరికాయలు కొట్టి మొక్కలు చెల్లించుకున్నారు. అన్నదాన కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు.

వివాదాస్పద పట్టా రద్దు చేయాలని రైతుల డిమాండ్




మల్లాపూర్, సెప్టెంబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి):మల్లాపూర్ మండలంలోని నడికూడ-రాఘవపేట గ్రామాల మధ్య ఉన్న పశువుల మేత భూమిని పరిరక్షించాలని రెండు గ్రామాల ప్రజలు డిమాండ్ చేశారు. సర్వే నంబర్ 299/2/1లోని భూమికి డీ-1 పట్టా ఆధారంగా చందా నర్సారెడ్డి అనే వ్యక్తికి పట్టా చేసినట్లు పేర్కొంటూ, ఆ పట్టాను రద్దు చేయాలని కొంతకాలంగా అధికారులను కలిసి వినతిపత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు.నడికూడ గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇరు గ్రామస్థులు మాట్లాడుతూ ఈ భూమి రెండు గ్రామాల పశు గ్రాసం కోసం కేటాయించిన భూమి అని తెలిపారు. అట్టి భూమి ప్రైవేటు వ్యక్తి పేరుపై పట్టా కావడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ, భూమిని కాపాడేందుకు రెండు గ్రామాల ప్రజలు కలిసి పోరాడుతున్నట్లు చెప్పారు. భూమికి సంబంధించిన పాత నక్ష, రెవెన్యూ రికార్డులను పరిశీలించి అధికారులు సమగ్రంగా విచారణ చేపట్టి వాస్తవాలను తేల్చాలని కోరారు. ఇటీవల ఓ యూట్యూబ్ ఛానల్‌లో ఈ అంశంపై ప్రసారమైన వార్తలో తమ వివరణ తీసుకోకుండా కొన్ని విషయాలను ప్రస్తావించడంపై గ్రామస్థులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇలాంటి సున్నితమైన అంశాలపై పూర్తి ఆధారాలు, సంబంధిత వ్యక్తుల వివరణ తీసుకున్న తర్వాతే వార్తలు ప్రసారం చేయాలని సూచించారు.

ఇరుముడి మూవీ ప్రదర్శన

మల్లాపూర్, సెప్టెంబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి) మల్లాపూర్ మండలం కొత్త దాం రాజ్‌పల్లి గ్రామంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మిత్ర మండలి యూత్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద శుక్రవారం 'ఇరుముడి' మూవీని ప్రదర్శించారు. ఈ సందర్భంగా యువత, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై సినిమాను ఆసక్తిగా వీక్షించారు. మూవీ ప్రదర్శనతో మండపం వద్ద సందడి వాతావరణం నెలకొంది. యువత ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులు అభినందించారు.

సర్వాయి పాపన్న ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలి
గీత కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి - మాజీ మంత్రి తాటిపర్తి జీవన్‌రెడ్డి



జగిత్యాల ప్రతినిధి సెప్టెంబర్ 18 (ప్రజాకలం)

రాయికల్ పట్టణంలో నిర్వహించిన సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి, జిల్లా పరిషత్ తొలి చైర్‌పర్సన్ దావ వసంత సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించి ఆయన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ సాధారణ గౌడ కుటుంబంలో జన్మించి ఉద్యమ నాయకుడిగా ఎదిగిన గొప్ప వ్యక్తి సర్వాయి పాపన్న గౌడ్ అని అన్నారు. ఆయన ఆలోచనా విధానాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సర్వాయి పాపన్న గోల్కొండ కోటపై జెండా ఎగురవేసిన స్ఫూర్తితోనే కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని చేపట్టారని పేర్కొన్నారు. విద్య, ఉద్యోగాలతో పాటు కులవృత్తులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. గీత కార్మికులు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని, అన్ని వృత్తుల్లోకెల్లా గీత వృత్తి అత్యంత ప్రమాదకరమైనదని అన్నారు. గీత కార్మికులకు ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని కొనుగోలు చేసి ఇవ్వాలని కోరారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గౌడ కులస్తులకు వైన్‌షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించామని తెలిపారు. ప్రస్తుతం బెల్ట్‌షాపులను ప్రోత్సహించడం వల్ల కల్తీ మద్యం సమస్య పెరిగి ప్రజల ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని ఆరోపించారు. గతంలో అబ్కారీ శాఖ ఆదాయం రూ.18 వేల కోట్లుగా ఉండగా ప్రస్తుతం రూ.35 వేల కోట్లకు పెరిగిందని పేర్కొన్నారు. రాయికల్ మండలంలో పెద్ద సంఖ్యలో బీడీలు చుట్టే కార్మికులు ఉన్నారని, వారికి కొత్త పింఛన్లు మంజూరు చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో బీడీ కార్మికులకు పింఛన్లు అందించామని గుర్తు చేశారు. స్థానిక నాయకుడు వేముల పేరుమాలు గౌడ్ సర్వాయి పాపన్నను ఆదర్శంగా తీసుకుని భూస్వామ్య వర్గాలకు వ్యతిరేకంగా పోరాడారని, ఎన్నికల్లో కూడా పోటీ చేశారని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి కేసీఆర్ శ్రీరామరక్ష అని, ఆయన నాయకత్వంలోనే తెలంగాణ ప్రజలకు న్యాయం జరుగుతుందని జీవన్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడిచినా ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేకపోయిందని విమర్శించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కటకం రవి, వైస్ చైర్‌పర్సన్ సౌజన్య శ్రీధర్‌రెడ్డి, కౌన్సిలర్లు మహేశ్వరి నాగరాజు, లతిక అనిల్, రాకేష్‌తో పాటు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, గౌడ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒంటరి మహిళల ఆర్థిక స్వాలంబనే లక్ష్యం
ఆయిల్‌పామ్ సాగుకు అదనపు ఆర్థిక సాయం -జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి: సెప్టెంబర్18:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలోని ఒంటరి మహిళా రైతుల జీవనోపాధిని మెరుగుపరిచి,వారిని ఆర్థికంగా స్వయంసమృద్ధి దిశగా నడిపించేందుకు జిల్లా యంత్రాంగం ప్రత్యేక చర్యలు చేపడుతోందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు గాను ఉద్యానవన శాఖ ద్వారా మొక్కలు,అంతర పంటలు,బిందు సేద్యం పరికరాలపై నాలుగు సంవత్సరాల కాలానికి ఎకరానికి రూ. 16,800 చొప్పున ప్రభుత్వం రాయితీ అందిస్తోందని,దీనికి అదనంగా రైతు వాటాగా చెల్లించాల్సిన సొమ్మును లేదా అదనపు వ్యయాన్ని కూడా జిల్లా యంత్రాంగమే ప్రత్యేక సహాయం కింద భరిస్తుందని జిల్లా కలెక్టర్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.భర్తను కోల్పోయిన లేదా ఇతర కారణాల వల్ల ఒంటరిగా జీవిస్తున్న ఆర్థికంగా వెనుకబడిన మహిళా రైతులు,1 ఎకరం నుండి 5 ఎకరాల వరకు భూమి కలిగి ఉంటే ఈ అదనపు ఆర్థిక సహాయం పొందేందుకు అర్హులవుతారు.ఆయిల్ పామ్ తోటలు పక్వానికి వచ్చే మొదటి నాలుగు సంవత్సరాల కాలంలో కూరగాయలు వంటి అంతర పంటలు సాగు చేయడం ద్వారా రైతులు క్రమం తప్పకుండా ఆదాయం పొందవచ్చని,నాలుగో సంవత్సరం నుండి పంట దిగుబడి ప్రారంభమై ఎకరానికి ఏటా సుమారు రూ. 1.50 లక్షల నుండి రూ. 2 లక్షల వరకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని కలెక్టర్ వివరించారు.అర్హత కలిగిన మహిళా రైతులు తమ గ్రామంలోని ఉద్యానవన విస్తరణ అధికారులు,ఉద్యానవన అధికారులు, ఆయిల్ పామ్ క్షేత్ర స్థాయి సిబ్బందిని లేదా స్వయం సహాయక సంఘాల ప్రతినిధులను సంప్రదించవచ్చని,అలాగే సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని జిల్లా ఉద్యానవన శాఖాధికారి కార్యాలయాన్ని నేరుగా సంప్రదించి వివరాలు తెలుసుకోవచ్చని సూచించారు.ఒంటరి మహిళా రైతులు తమ ఆధీనంలో ఉన్న భూమిని సద్వినియోగం చేసుకుని,ఆయిల్ పామ్ మరియు అంతర పంటల సాగు ద్వారా ఆర్థికంగా బలోపేతం కావాలని,ఈ అవకాశాన్ని అర్హులైన ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.



అల్పాహారం విద్యార్థుల ఏకాగ్రతకు దోహదం
జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష - విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్న జిల్లా కలెక్టర్



పెద్దపల్లి,సెప్టెంబర్18:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) విద్యార్థులు ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువుపై మరింత ఏకాగ్రత సాధించేందుకు పాఠశాలల్లో నిర్వహిస్తున్న అల్పాహార కార్యక్రమం దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శుక్రవారం పెద్దపల్లి జిల్లా కమాన్‌పూర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార కార్యక్రమాన్ని పరిశీలించి,విద్యార్థులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి అల్పాహారం నాణ్యత,రుచి, పరిమాణంపై వారి అభిప్రాయాలను నేరుగా తెలుసుకున్నారు. విద్యార్థుల ఏకాగ్రతకు అల్పాహారం దోహదం ఉదయం పాఠశాలకు వచ్చే విద్యార్థులు అల్పాహారం తీసుకోవడం వల్ల ఆకలి సమస్య లేకుండా చదువుపై ఎక్కువగా దృష్టి కేంద్రీకరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. పోషకాహారం అందించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యం,అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరిచేందుకు ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.ప్రతిరోజూ విద్యార్థులకు అల్పాహారంతో పాటు పాలు,రాగిజావ అందిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థులకు అందించే అల్పాహారం నాణ్యత విషయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాలని,కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రతిరోజూ అందిస్తున్న అల్పాహారం ఎలా ఉంది,రుచిగా ఉంటుందా,పాలు లేదా రాగిజావ అందుతున్నాయా తదితర అంశాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల నుంచి వచ్చిన అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, పోషణతో పాటు వారి విద్యాభ్యాసానికి అవసరమైన అనుకూల వాతావరణం కల్పించేందుకు అధికారులు,ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వర్‌రావు,ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వెదురు ఉత్పత్తులతో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి
అంతర్జాతీయ వెదురు దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లో ఉత్పత్తుల ప్రదర్శన



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 18 (ప్రజా కలం): అంతర్జాతీయ వెదురు దినోత్సవాన్ని పురస్కరించుకుని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టరేట్ ప్రాంగణం నందు బీసీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వెదురు ఉత్పత్తుల ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ బి. చెన్నయ్య హాజరై వెదురుతో తయారు చేసిన గృహోపకరణాలు, అలంకరణ వస్తువులను పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వెదురు వనరులను సద్వినియోగం చేసుకుని కళాకారులు ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంపొందించుకోవాలని సూచించారు. సంప్రదాయ వెదురు కళాకారుల నైపుణ్యాలను ప్రోత్సహించడంతో పాటు ఆధునిక డిజైన్లు, నూతన ఉత్పత్తుల తయారీపై దృష్టి సారించాలని అన్నారు. వెదురు ఉత్పత్తుల నాణ్యత, ఆకర్షణీయమైన డిజైన్లు, మార్కెటింగ్‌ను మెరుగుపరచడం ద్వారా మరింత ఆదాయం పొందే అవకాశాలున్నాయని తెలిపారు. వెదురు ఆధారిత ఉత్పత్తుల వినియోగం ద్వారా పర్యావరణ పరిరక్షణతో పాటు మెరుగైన జీవనోపాధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని వెదురు కళాకారులను గుర్తించి వారికి అవసరమైన శిక్షణ అందించడంతో పాటు ప్రభుత్వ పథకాల ద్వారా సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో బీసీ అభివృద్ధి శాఖ అధికారి ఇందిర, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటయ్య, ఎస్సీ అభివృద్ధి అధికారి ఉమాపతి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జోనల్ స్థాయి ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు



పెద్దపల్లి:సెప్టెంబర్ 18:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి) పెద్దపల్లి జిల్లా ఎస్జిఎఫ్ జోనల్ స్థాయి క్రీడా పోటీలు శుక్రవారం మండలంలోని అప్పన్నపేట జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అండర్ 14, 17 బాల,బాలికల విభాగంలో ఖోఖో,వాలీబాల్,కబడ్డీ పోటీలు నిర్వహించగా,జిల్లా స్థాయికి పలువురు క్రీడాకారులను ఎంపిక చేశారు.పాఠశాల హెడ్మాస్టర్ పురుషోత్తం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల్లో క్రీడాకారులకు భోజన తదితర వసతి సౌకర్యాలను అప్పన్నపేట సర్పంచ్ ఆరె సంతోష్ సమకూర్చారు.అనంతరం నిర్వహించిన పోటీల్లో జిల్లా స్థాయికి పలువురిని ఎంపిక చేశారు.అలాగే ఎంపికైన విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపి,వారికి బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆరే సంతోష్ కుమార్,దేవునిపల్లి సర్పంచ్ రేఖా సంతోష్ కుమార్,పాక్స్ చైర్మన్ సంపత్,ఆరే తిరుపతి,సత్యం రెడ్డి,వెంకటేష్, అధికారులు,తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఆరె సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన హెచ్ఎం, ఉపాధ్యాయులు,అధికారులకు ఆయన అభినందన తెలిపారు.జిల్లా స్థాయిలో ఎంపికైన విద్యార్థులు రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని ఆయన ఆకాంక్షించారు.

అంబేద్కర్‌పై దుష్ప్రచారాన్ని అరికట్టాలి
- కేవీపీఎస్ కార్యదర్శి కల్లెపల్లి అశోక్



పెద్దపల్లి:సెప్టెంబర్18:(ప్రజాకలం జిల్లాప్రతినిధి)

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్‌పై, రాజ్యాంగంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ దుష్ప్రచారం సాగిస్తున్న హమారా ప్రసాద్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, అతడిని దేశం నుంచి బహిష్కరించాలని కేవీపీఎస్ కార్యదర్శి కల్లెపల్లి అశోక్ డిమాండ్ చేశారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్దా కేవీపీఎస్ విద్యార్థి సంఘాలు,దళిత సంఘాల సంయుక్త ఆధ్వర్యంలో హమారా ప్రసాద్ చిత్రపటానికి నిప్పుపెట్టి తీవ్ర నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ ఆర్ఎస్ఎస్-బీజేపీ భావజాల ప్రోత్సాహంతోనే హమారా ప్రసాద్ పుస్తకాలు,రచనలు,వ్యాఖ్యల ద్వారా అంబేద్కర్‌ను అవమానించే యత్నం చేస్తున్నారని ఆరోపించారు.దేశంలో సమానత్వం,స్వేచ్ఛ, సామాజిక న్యాయం అందించిన మహనీయుడిపై ఇటువంటి వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విలువలకే ముప్పని పేర్కొన్నారు.ఎస్సీ రిజర్వేషన్లతో గెలిచిన ప్రజాప్రతినిధులు,ఎమ్మెల్యేలు, ఎంపీలు తక్షణమే స్పందించి అతడికి తగిన శిక్ష పడే వరకు పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమంలో విద్యార్థి నాయకులు బాలసాని లెనిన్, జిల్లాల ప్రశాంత్,ఈదునూరి ప్రేమ్,ఎమ్మార్పీఎస్ అంబాలా నరేష్,కాల్వల మల్లేష్,పెరుక సాగర్,ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం నాయకులు మామిడిపల్లి బావయ్య,బొంకూరి మధు,మైన రాజేష్ పెరక సత్యనారాయణ,గొట్టే రాజయ్య,కట్కూరి సందీప్,కొంకటి లింగమూర్తి,కుమ్మరి నవీన్,బర్ల రాకేష్, మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

పోషకాహార ప్రాధాన్యతపై అవగాహన కల్పించాలి
- జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి,సెప్టెంబర్18:(ప్రజాకలం జిల్లా ప్రతినిధి)

పోషకాహారం ప్రాధాన్యత,పోషక విలువలు, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై గర్భిణులు,బాలింతలు,చిన్నారులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు.పోషణ మాసం-2026లో భాగంగా శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయ సముదాయంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పోషణ్ మహా పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లాలో పోషణ మాసం కార్యక్రమాల నిర్వహణపై సంబంధిత అధికారులతో వివరాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ గర్భిణులు,బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిరక్షణలో పోషకాహారం కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు. పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు,సమతుల్య ఆహారం ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో గర్భిణులు,బాలింతలు,చిన్నారులకు పోషకాహారం,దాని ప్రాధాన్యత,ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లపై అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సంబంధిత అధికారులకు సూచించారు.

సెప్టెంబర్ 9 నుంచి అక్టోబర్ 8 వరకు కార్యక్రమాలు

పోషణ మాసం-2026లో భాగంగా సెప్టెంబర్ 9వ తేదీ నుంచి అక్టోబర్ 8వ తేదీ వరకు జిల్లాలో వివిధ కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.అన్ని అంగన్‌వాడీ కేంద్రాల పరిధిలో ప్రజల భాగస్వామ్యంతో పోషకాహారంపై అవగాహన కార్యక్రమాలను చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. గర్భిణులు,బాలింతలు,చిన్నారుల పోషక స్థితిని మెరుగుపరిచే విధంగా కార్యక్ర మాలను సమర్థవంతంగా నిర్వహించాలని,పోషకాహార ప్రాధాన్యతపై కుటుంబాలకు అవగాహన కల్పించాలని సూచించారు.అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అవగాహన పోషణ మాసం కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని,అంగన్‌వాడీ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ పోషకాహారంపై అవసరమైన సూచనలు,అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.పిల్లల ఆరోగ్యకరమైన ఎదుగుదలతో పాటు గర్భిణులు,బాలింతల ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన పోషకాహారం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచే యాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి సీడీపీఓ అనిత,రామగుండం సీడీపీఓ అలేఖ్య పటేల్,మంథని ఇన్‌చార్జి సీడీపీఓ పుష్పలత,జిల్లా సంక్షేమ కార్యాలయం సీనియర్ అసిస్టెంట్ శ్రీ సత్యనారాయణ,బ్లాక్ కోఆర్డినేటర్లు కుమార్,హసీబ్,స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ, ఎస్టీ బాధితులకు పెండింగ్ ఎక్స్‌గ్రేషియా వెంటనే విడుదల చేయాలి

కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు డిమాండ్

నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 18 (ప్రజా కలం): ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధకచట్టం–1989 కింద నమోదైన కేసుల్లో బాధితులకు చట్టప్రకారం అందాల్సిన ఎక్స్‌గ్రేషియా, పరిహారాన్ని వెంటనే విడుదల చేయాలని కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిజాల పరశురాములు డిమాండ్ చేశారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయం ఎదుట కేవీపీఎస్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. జిల్లా ఉపాధ్యక్షుడు గుంపల్లి అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పరశురాములు మాట్లాడారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగిన దాడులు, వివక్ష, అవమానాలు, ఇతర నేరాలకు సంబంధించి చట్టం కింద అనేక కేసులు నమోదయ్యాయని తెలిపారు. అయితే ఆయా కేసుల్లో బాధితులకు చట్టప్రకారం అందాల్సిన పరిహారం గత రెండు, మూడు సంవత్సరాలుగా అనేక కేసుల్లో పెండింగ్‌లో ఉందన్నారు. ఇప్పటికే నేరాలకు గురై ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత కుటుంబాలకు పరిహారం అందకపోవడంతో వారి పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. నాగర్‌కర్నూల్ జిల్లాలో సుమారు 300 మంది ఎస్సీ, ఎస్టీ కేసుల బాధితులకు చట్టప్రకారం అందాల్సిన ఎక్స్‌గ్రేషియా, పరిహారం ఇంకా పూర్తిగా అందలేదని పేర్కొన్నారు. కేసు నమోదైన దశ, దర్యాప్తు, చార్జిషీట్, విచారణ తదితర అర్హత దశలకు అనుగుణంగా చెల్లించాల్సిన పరిహారం పెండింగ్‌లో ఉండటం బాధితుల హక్కులకు విఘాతం కలిగిస్తోందన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలపై జరిగే నేరాలను అరికట్టడంతో పాటు బాధితులకు తక్షణ రక్షణ కల్పించడం, చట్టబద్ధంగా అందాల్సిన పరిహారాన్ని సకాలంలో అందించడం ప్రభుత్వ బాధ్యత అని పరశురాములు అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఎక్స్‌గ్రేషియాన వెంటనే విడుదల చేసి బాధిత కుటుంబాలకున్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు అంతటి కాశన్న ఉపాధ్యక్షులు గుంపల్లి అశోక్ హనుమంతు బత్తిని రాజు మంత్రి వెంకటయ్య సంచి తదితరులు పాల్గొన్నారు.



వినాయక నవరాత్రి వేడుకల్లో ఘనంగా అన్నదానం

నూతనకల్ గ్రామంలో భక్తిశ్రద్ధలతో భక్తులు ప్రత్యేక పూజలు


పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు, నాయకులు, గ్రామస్తులు



తల్లాడ సెప్టెంబర్ 18, ప్రజా కలం న్యూస్ తల్లాడ మండలం నూతనకల్ గ్రామంలో వినాయక చవితి పర్వదిన నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్థానిక నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతనకల్ మాజీ సర్పంచ్ తూము శ్రీనివాసరావు,ఉప సర్పంచ్ తెనాలి సత్యం,నాయకులు నాయుడు శ్రీనివాసరావు, శెట్టిపల్లి లక్ష్మణరావు, అడపా అనిల్, కళ్యాణపు కృష్ణయ్య, కళ్యాణపు వెంకటేశ్వరావు, తదితర ముఖ్య నాయకులు అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గ్రామ ప్రజలకు అన్నప్రసాదాలను వడ్డించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి అన్నప్రసాదాలను స్వీకరించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన అన్నదాన కార్యక్రమం భక్తుల్లో ఆధ్యాత్మిక ఆనందాన్ని నింపింది.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ నాగూల్ మీరా,పసుపులేటి ప్రభాకర్,అత్తులూరి శ్రీను,తమ్మినేని పాపారావు, కళ్యాణపు మధు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పీఎం విశ్వకర్మ రుణాలు త్వరితగతిన మంజూరు చేయాలి

బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి



పాలేరు సెప్టెంబర్ 18(ప్రజా కలం న్యూస్) కూసుమంచి మండల కేంద్రంలోని శుక్రవారం పీఎం విశ్వకర్మ యోజన కింద ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు, యూనిట్లు మంజూరైనప్పటికీ బ్యాంకుల ద్వారా రుణాలు అందడం లేదని బీజేపీ జిల్లా నాయకులు గుండా ఉపేందర్ రెడ్డి అన్నారు. లబ్ధిదారులకు వెంటనే రుణాలు మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని కోరుతూ శుక్రవారం కూసుమంచి ఎస్‌బీఐ శాఖ మేనేజర్‌కు లబ్ధిదారులతో కలిసి వినతిపత్రం అందజేశారు. చేతివృత్తులు, సంప్రదాయ కళాకారులకు పీఎం విశ్వకర్మ పథకం ద్వారా ఎలాంటి పూచీకత్తు లేకుండా రెండు విడతల్లో రూ. 3 లక్షల వరకు రుణం, ఉచిత శిక్షణ అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడప నాగభూషణం, ఆళ్లగడప సాగర్, వీరబాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి

మల్హర్, సెప్టెంబర్ 18 ప్రజాకలం ప్రతినిధి. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తాడిచర్ల సర్పంచ్ బండి స్వామి అన్నారు. తాడిచర్ల జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం 70వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ మండల స్థాయి క్రీడా పోటీలు, ఎంపికలు ప్రారంభమయ్యాయి. ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ బండి స్వామి పోటీలను ప్రారంభించారు. గ్రామీణ విద్యార్థుల్లో దాగిన క్రీడా ప్రతిభను వెలికితీయడంలో పోటీలు దోహదపడతాయన్నారు. అండర్–14, అండర్–17 విభాగాల్లో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో హెచ్ఎం సిహెచ్. తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు, పీఈటీలు, విద్యార్థులు పాల్గొన్నారు.



డిగ్రీతోనే ఉద్యోగం సాధ్యం కాదు..

నైపుణ్యాలు తప్పనిసరి

– ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు ఆత్మవిశ్వాసం సామాజిక బాధ్యత పెంపొందించుకోవాలి– కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



నాగర్‌కర్నూల్: డిగ్రీ విద్యతో పాటు భవిష్యత్ పోటీని ఎదుర్కొనేందుకు ఆధునిక సాంకేతిక, వృత్తి నైపుణ్యాలను విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ సూచించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ కామర్స్ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన తెలంగాణ భాషా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాడమిక్ విద్యతో పాటు ఏఐ, మెషిన్ లెర్నింగ్, డేటా సైన్స్ వంటి ఆధునిక రంగాల్లో నైపుణ్యాలను పెంపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. మార్కెట్‌లో పోటీని ఎదుర్కోవాలంటే డిగ్రీ ఒక్కటే సరిపోదని, మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అదనపు నైపుణ్యాలను అలవరచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు తమ ఆసక్తి, సామర్థ్యాలను గుర్తించి వివిధ రంగాల్లోని అవకాశాలను అన్వేషించాలని, కళాశాల విద్య పూర్తయ్యేలోపే భవిష్యత్ లక్ష్యాన్ని నిర్దేశించుకుని దానిని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. సమకాలీన అంశాలు, రాష్ట్ర, జాతీయ పరిణామాలపై అవగాహన పెంచుకోవడంతో పాటు విస్తృత జ్ఞానం, ఆత్మవిశ్వాసం, సామాజిక బాధ్యతను పెంపొందించుకోవాలన్నారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులు తమ స్వగ్రామాలు, స్థానిక వార్డుల్లో చురుకైన పాత్ర పోషిస్తూ సమాజ అభివృద్ధికి తమ వంతు సహకారం అందించాలని కలెక్టర్ తెలిపారు. తెలంగాణ భాష, సంస్కృతి, సంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందించుకుంటూనే ఆధునిక ప్రపంచానికి అవసరమైన సాంకేతిక, వృత్తి నైపుణ్యాలను సాధించాలన్నారు. తమలోని ప్రతిభను గుర్తించి సమాజ ప్రయోజనానికి ఉపయోగపడేలా విద్యార్థులు ముందుకు సాగాలని కలెక్టర్ సూచించారు. ఇలాంటి నైపుణ్యత కార్యక్రమాలు చేపట్టిన కళాశాల ప్రిన్సిపాల్ ముచ్చర్లను పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు అనంతరం కళాశాల ప్రిన్సిపల్ కలెక్టర్ గారిని సన్మానించారు

అశ్రునయనాల మధ్య గువ్వల రామిరెడ్డి అంత్యక్రియలు

- అశేష జనవాహిని మధ్య ముగిసిన అంతిమయాత్ర

- పాల్గొన్న వివిధ పార్టీల మండల నాయకులు.కార్యకర్తలు,ప్రజలు



తల్లాడ సెప్టెంబర్ 18, ప్రజా కలం న్యూస్

మాజీ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గువ్వల రామిరెడ్డి అంత్యక్రియలు శుక్రవారం అశ్రునయనాల మధ్య,అశేష జనవాహిని సమక్షంలో నిర్వహించారు. రామిరెడ్డి మృతి పట్ల మండలంలోని పలువురు రాజకీయ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. రామిరెడ్డి అంతిమ యాత్రలో వివిధ పార్టీల మండల మండల నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,వివిధ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు.తమతో సన్నిహితంగా మెలిగిన రామిరెడ్డి ఇక లేరన్న విషయాన్ని జీర్ణించుకోలేక పలువురు కన్నీటిపర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నూతి సత్యనారాయణ, తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు,తల్లాడ మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పెరికే నాగేశ్వరరావు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి,సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు తాతా భాస్కర రావు,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడుగునూరి లక్ష్మారెడ్డి,కాపా సుధాకర్, రామారావు,ఐలూరి బాబు,గోపిశెట్టి వెంకటేశ్వర్లు, దుగ్గిదేవర వెంకటలాల్,ఎర్రి నరసింహారావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి,రాయల రాము,నరసింహారావు,గుంటుపల్లి వెంకటయ్య,దగ్గుల అప్పిరెడ్డి,నంబూరి మోహన్రావు,దుండేటి వీరారెడ్డి,పైడిపల్లి రవి, పైడిపల్లి జగన్,పొట్టేటి జనార్దన్ రెడ్డి,మాజీ జడ్పిటిసి మూకర ప్రసాద్,టిడిపి పార్టీ మండల అధ్యక్షులు సరికొండ శ్రీనివాసరాజు, సరికొండ అప్పలరాజు, మర్సకట్ల బాబు,మొక్క బసవయ్య,కీసర వెంకటరెడ్డి,కరుణగిరి అప్పారావు,గడల రాంప్రసాద్,రంగా, శంకర్, ప్రింట్ అండ్ ఎలక్ట్రాన్ మీడియా మిత్రులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మారుమూల ప్రాంతాలకు మెరుగైన కమ్యూనికేషన్ సౌకర్యాలు

- నల్లమల్లతో పాటు జిల్లాలో నెట్‌వర్క్ విస్తరణకు చర్యలు చేపట్టాలి

- కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్



నాగర్‌కర్నూల్, సెప్టెంబర్ 18 ప్రజాకలం (ప్రతినిధి): జిల్లాలోని ప్రతి మారుమూల ప్రాంతానికి మెరుగైన కమ్యూనికేషన్ సౌకర్యాలు అందేలా చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో బీఎస్ఎన్ఎల్ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో జిల్లాలో కమ్యూనికేషన్ నెట్‌వర్క్ విస్తరణపై ఆయన సమీక్షించారు. నల్లమల్ల అటవీ ప్రాంతంతో పాటు మారుమూల గ్రామాల్లో బీఎస్ఎన్ఎల్ 4జీ సాచ్యురేషన్ మోడ్స్ ఏర్పాటు చేయాలని, అవసరమైన ప్రాంతాలను గుర్తించి కొత్త సెల్‌ఫోన్ టవర్ల ఏర్పాటుకు చర్యలు వేగవంతం చేయాలని సూచించారు. టవర్ల ఏర్పాటుకు అవసరమైన భూమి, వివిధ శాఖల అనుమతుల ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నల్లమల్ల అటవీ ప్రాంతంలో కమ్యూనికేషన్ టవర్ల ఏర్పాటు సందర్భంగా వన్యప్రాణులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అటవీశాఖ నిబంధనలు, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ టవర్ల ఏర్పాటుకు అనువైన ప్రాంతాలను గుర్తించాలని తెలిపారు. మారుమూల ప్రాంతాల్లో నివసించే చెంచు గిరిజనులకు మెరుగైన నెట్‌వర్క్ సేవలు అందించాల్సిన అవసరం ఉందన్నారు. కమ్యూనికేషన్ సౌకర్యాలు మెరుగుపడితే ప్రభుత్వ సేవలు, డిజిటల్ సేవలు, అత్యవసర సేవలు ప్రజలకు మరింత చేరువవుతాయని పేర్కొన్నారు. అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు బీఎస్ఎన్ఎల్ అధికారులతో సమన్వయం చేసుకుని టవర్ల ఏర్పాటుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన కమ్యూనికేషన్ సౌకర్యాలు అందించేందుకు అన్ని శాఖలు సమయంతో పనిచేయాలని సూచించారు. ఈ సమావేశంలో సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, జిల్లా అటవీ శాఖ అధికారి రేవంత్ చంద్ర, బిఎస్ఎన్ఎల్ అధికారులు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు

ముదిరాజ్ సంఘం తరపున ఘనంగా కుంకుమ పూజలు



మల్హర్, సెప్టెంబర్ 18 ప్రజాకలం ప్రతినిధి...

మండల కేంద్రమైన తాడిచర్ల పరిధిలోని లక్ష్మీనగర్ లో వినాయక నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా శుక్రవారం లక్ష్మీనగర్ లోని లక్ష్మీ గణపతి యూత్ ముదిరాజ్ ఆధ్వర్యంలో వినాయక మండపం వద్ద మహిళల చేత ఘనంగా కుంకుమ పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో గ్రామ పరిసర ప్రాంతాల నుంచి మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి పీటలపై కూర్చొని సాంప్రదాయబద్ధంగా కుంకుమ పూజలు పూర్తి చేశారు. లోకకల్యాణార్థం, గ్రామంలోని ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని స్వామివారిని ప్రార్థించినట్లు లక్ష్మీ గణపతి యూత్ ముదిరాజ్ సభ్యులు తెలిపారు. పూజల అనంతరం భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ సభ్యులు, మహిళలు మరియు గ్రామ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పశువుల వివరాల డిజిటలైజేషన్‌ను పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్



నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 18 (ప్రజా కలం):

నేషనల్ డిజిటల్ లైవ్‌స్టాక్ మిషన్‌లో భాగంగా జిల్లాలోని అన్ని పశువులు ఇతర జంతువుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియను 100 శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటీల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమీక్ష సమావేశం హాల్లో నిర్వహించిన సమావేశం జిల్లాలో మొత్తం 31,06,607 పశువులు ఇతర జంతువులు ఉన్నట్లు అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఇప్పటివరకు 78 శాతం వివరాల డిజిటలైజేషన్ పూర్తయిందని ఆయన తెలిపారు. మిగిలిన వివరాల నమోదును వేగవంతం చేసి నిర్దేశిత లక్ష్యాన్ని త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.గ్రామాల వారీగా నమోదు ప్రక్రియను పర్యవేక్షిస్తూ ఒక్క జంతువు వివరాలు కూడా నమోదు కాకుండా మిగలకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఆన్‌లైన్‌లో నమోదు చేసే వివరాల్లో ఎలాంటి తప్పులు లేకుండా సంబంధిత సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. డిజిటల్ లైవ్‌స్టాక్ వివరాలు అందుబాటులో ఉంటే పశుసంవర్ధక శాఖ సేవలు, సంక్షేమ పథకాలను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి వీలవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, పశుసంవర్ధక శాఖ అధికారులు పాల్గొన్నారు.

వైకల్యం ఉన్న చిన్నారుల పట్ల వివక్ష చూపొద్దు

– భవిత విలీన విద్య వనరుల కేంద్రం పాఠశాల సందర్శన

– జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ నిహారిక




నాగర్‌కర్నూల్ సెప్టెంబర్ 18 (ప్రజా కలం): రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు నాగర్‌కర్నూల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ శ్రీమతి నిహారిక శుక్రవారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని భవిత విలీన విద్య వనరుల కేంద్రం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా నిహారిక మాట్లాడుతూ వైకల్యం ఉన్న పిల్లల పట్ల సమాజంలో ఎలాంటి వివక్ష చూపరాదని సూచించారు. వారికి అవసరమైన ప్రత్యేక వసతులు కల్పిస్తూ అందరితో సమానంగా చూడాలని పిలుపునిచ్చారు. నేటితరం యువతలో అనేక మంది శారీరక, మానసిక సమస్యలతో బాధపడుతున్నారని పేర్కొన్నారు. పాఠశాలలోని చిన్నారులతో నిహారిక మాట్లాడి వారి సమస్యలు, పాఠశాలలో కల్పిస్తున్న వసతుల గురించి ఆరా తీశారు. ఎవరూ అధైర్యపడవద్దని, ధైర్యంగా ముందుకు సాగాలని చిన్నారులకు భరోసా కల్పించారు. ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న వారు ఒంటరిగా ఉన్నామనే భావనకు గురికాకుండా సమాజం వారికి అండగా నిలవాలని సూచించారు. వైకల్యం ఉన్న వ్యక్తుల పట్ల ప్రతి ఒక్కరూ సహృద్భావంతో, గౌరవంగా మెలగాలని నిహారిక కోరారు. అనంతరం చిన్నారులకు పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వాహకుడు ప్రకాష్, చిన్నారులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తరలింపునకు దొంగ 'రశీదు' దందా..?

- ట్రాక్టర్ ట్రిప్పుకు రూ.100 వసూలు

- ఎవరి కనుసన్నల్లో ఈ అక్రమ దందా..!



మల్హర్, సెప్టెంబర్ 18 ప్రజాకలం ప్రతినిధి... మల్హర్‌రావు మండలంలోని వల్లెంకుంట మానేరు పరివాహక ప్రాంతంలో ఇసుక తరలింపుపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇసుక తరలిస్తున్న ఒక్కో ట్రాక్టర్ ట్రిప్పుకు రూ. 100 చొప్పున ప్రైవేట్ రశీదుల ద్వారా వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. 'వల్లెంకుంట గ్రామ అభివృద్ధి కొరకు గ్రామ ప్రజలు' పేరుతో ఉన్న రశీదులు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఈ వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.ఇసుక తరలింపునకు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా? ప్రైవేట్ రశీదులతో నగదు వసూలు చేయడానికి ఎవరు అనుమతించారు? ఈ వసూళ్ల వెనుక ఎవరి పాత్ర ఉంది? అనే ప్రశ్నలు స్థానికంగా వినిపిస్తున్నాయి. మానేరు పరివాహక ప్రాంతంలో జరుగుతున్న ఇసుక తవ్వకాలు, రవాణా, ప్రైవేట్ వసూళ్లపై సంబంధిత అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజా సమస్యలను సమన్వయంతో పరిష్కరించాలి

- పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య

మల్హర్, సెప్టెంబర్ 18 ప్రజాకలం ప్రతినిధి.ప్రజా సమస్యల పరిష్కారంతో పాటు మండల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని పీఏసీఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య అన్నారు.తాడిచెర్లలోని మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక అధికారి బాబూరావు అధ్యక్షతన శుక్రవారం మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. సమావేశంలో గ్రామాల్లో నెలకొన్న సమస్యలు, అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలుపై చర్చించారు. ప్రజలకు మౌలిక వసతులు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజాప్రతినిధులు కోరారు. ప్రజల సమస్యలను అధికారులు గుర్తించి సంబంధిత శాఖల ద్వారా పరిష్కరించాలని ఇప్ప మొండయ్య సూచించారు.సమావేశంలో ఎంపీడీవో క్రాంతికుమార్, తహసీల్దార్ కె. రవికుమార్, ఇన్‌చార్జి ఎంపీవో మల్లికార్జున్‌రెడ్డి, పలువురు సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



28వ ప్యాకేజీకి 500 కోట్లు విడుదల చేయాలి

- అసెంబ్లీలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ డిమాండ్

- పలుమార్లు విన్నవించినా ప్రభుత్వం నిర్లక్ష్యం

- పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్‌కు మరో 2.20 కోట్లు కేటాయించాలని వినతి

నిర్మల్ ,సెప్టెంబర్ 19(ప్రజా కలం జిల్లా ప్రతినిధి): దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి కలల ప్రాజెక్టైన 28వ ప్యాకేజీ పనులను పూర్తి చేయడానికి



వెంటనే రూ.500 కోట్ల నిధులు కేటాయించాలని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,శుక్రవారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో 50 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన ఈ ప్యాకేజీ పనులు ప్రస్తుతం అర్ధాంతరంగా నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు, ఈ విషయమై అసెంబ్లీలో పలుమార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా ఎలాంటి స్పందనా లేదని మండిపడ్డారు, శ్రీరాంసాగర్ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం ముధోల్ నియోజకవర్గ రైతులు ఎంతో భూమిని త్యాగం చేశారని, అయినా ప్రభుత్వం తమ ప్రాంతాన్ని తీవ్రంగా నిర్లక్ష్యం చేస్తోందన్నారు, నిలిచిపోయిన 28వ ప్యాకేజీ పనులకు రూ.500 కోట్లు కేటాయిస్తే పనులు పూర్తయి, వేలాది మంది రైతులకు సాగునీరు అందుతుందన్నారు,

పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్‌కు రూ.2.20 కోట్లు ఇవ్వాలి

అలాగే రూ.80 కోట్ల వ్యయంతో చేపట్టిన పిప్రి లిఫ్ట్ ఇరిగేషన్ పనులు దాదాపు పూర్తయినప్పటికీ, ట్రాన్స్‌ఫార్మర్లు మరియు విద్యుత్ సరఫరా కోసం మరో రూ.2.20 కోట్ల నిధులు అవసరమని ఎమ్మెల్యే సభ దృష్టికి తెచ్చారు, ప్రభుత్వం తక్షణమే ఈ నిధులను విడుదల చేస్తే మరో 5,000 ఎకరాలకు సాగునీరు అందుతుందని, రైతుల ప్రయోజనాల దృష్ట్యా ప్రభుత్వం వెంటనే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

భక్తిశ్రద్ధలతో గణేష్ నిమజ్జన శోభాయాత్రలు

- ఆకట్టుకున్న యువకుల సాంస్కృతిక నృత్యాలు

- పోలీసుల గట్టి బందోబస్తు



తానూర్, సెప్టెంబర్ 02 (ప్రజా కలం): వినాయక చవితి ఉత్సవాలలో భాగంగా తానూర్ మండలంలోని కోలూర్, జౌలా(కే), కుప్టీ, కళ్యాణి, వడ్డాం, సింగన్గావ్, నందిగాం, దహగాంతో పాటు పలు గ్రామాల్లో ఐదు రోజుల పాటు విశేష పూజలందుకున్న గణనాథుల నిమజ్జన శోభాయాత్రలను శుక్రవారం వైభవంగా నిర్వహించారు, ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నిర్వహించిన వినాయక లడ్డూ వేలంపాటల్లో భక్తులు, యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు,అనంతరం స్వామివారి విగ్రహాలను ట్రాక్టర్లలో కొలువుదీర్చి ప్రధాన వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు,డప్పు వాయిద్యాలు, డీజే పాటల మధ్య ప్రజాప్రతినిధులు, యువకులు, గ్రామస్తులు నృత్యాలు చేస్తూ కోలాహలంగా శోభాయాత్రను సాగించారు, అనంతరం సమీపంలోని చెరువులు, వాగుల్లో గణనాథులను భక్తిశ్రద్ధలతో నిమజ్జనం చేశారు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముధోల్ సీఐ రవీందర్ నాయక్ పర్యవేక్షణలో, తానూర్ ఎస్సై షేక్ జుబేర్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచులు, మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు,వీడీసీ కమిటీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,ఆలయ, ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు,యువకులు,పాల్గొన్నారు.

పుష్కరాల పనులు గడువులోగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

- బాసరలో పుష్కరాల పనులపై అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్.

నిర్మల్ సెప్టెంబర్ 18 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

గోదావరి పుష్కరాల పనులన్నీ నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.

శుక్రవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా బాసర ఈవో కార్యాలయంలో గోదావరి పుష్కరాల పనులపై సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బాసరలో పుష్కరాలకు వచ్చే భక్తుల



అధిక రద్దీని దృష్టిలో ఉంచుకొని తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు, వీఐపీ, వీవీఐపీ భక్తులకు ప్రత్యేకంగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. పుష్కరాల నిర్వహణ, భక్తుల రద్దీ నియంత్రణ, సంఖ్య లెక్కింపు అంశాల్లో కృత్రిమ మేధ సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలన్నారు. చేపట్టే పనులను సంబంధిత ఇంజనీరింగ్ శాఖల అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. పనులన్నీ నాణ్యవంతంగా ఉండాలని స్పష్టం చేశారు. భక్తుల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని చెప్పారు. భక్తుల రద్దీ మేరకు తగిన రవాణా సౌకర్యం కల్పించాలన్నారు. పార్కింగ్, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. తగినన్ని మరుగుదొడ్లు ఏర్పాటు చేయాలని, త్రాగునీటి వసతి కల్పించాలని చెప్పారు. హెలిప్యాడ్ ఏర్పాటు చేయాలని తెలిపారు.

అనంతరం పుష్కరాల కొరకు బాసరలో హెలిప్యాడ్ ఏర్పాటు చేయనున్న ప్రాంతాన్ని కలెక్టర్, అధికారులతో కలిసి పరిశీలించారు.

ఈ సమావేశంలో భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ రమేష్, ఆర్ అండ్ బి, ఆర్డబ్ల్యుఎస్, నీటిపారుదల శాఖల ఈఈ లు సుభాష్, సందీప్, అనిల్, ఆలయ ఈవో అంజనా దేవి, తహసిల్దార్ పవన్ చంద్ర, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

యువతలో హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కల్పించాలి

– జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ – హెచ్ఐవి రహిత జిల్లాగా ఖమ్మం ను తీర్చిదిద్దాలి



ఖమ్మం సెప్టెంబర్ 18(ప్రజా కలం న్యూస్)

ఖమ్మం జిల్లాను హెచ్ఐవి, ఎయిడ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలోని ఎస్ఆర్‌డబిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఎయిడ్స్ అవగాహన బైక్ ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు. ఎస్ఆర్‌డబిజిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుంచి ప్రారంభమైన ర్యాలీ పాత బస్టాండ్ వరకు కొనసాగింది. ర్యాలీలో పాల్గొన్న విద్యార్థులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, లింక్ వర్కర్లు తదితరులు హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణ, నియంత్రణ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, హెచ్ఐవి వ్యాప్తిని అరికట్టేందుకు ముందస్తు అవగాహన, జాగ్రత్తలు, బాధ్యతాయుతమైన ఆరోగ్య అలవాట్లు ఎంతో కీలకమని అన్నారు. ముఖ్యంగా యువతలో ఎయిడ్స్ పై శాస్త్రీయమైన అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఎయిడ్స్ తో జీవిస్తున్న వ్యక్తుల పట్ల వివక్ష చూపకుండా, వారికి సామాజిక మద్దతు అందించేలా ప్రజల్లో చైతన్యం కల్పించాలని సూచించారు. జిల్లావ్యాప్తంగా హెచ్ఐవి నివారణ, నియంత్రణ కార్యక్రమాలను మరింత విస్తృతంగా అమలు చేయాలని, ముఖ్యంగా యువత, విద్యార్థులు, అధిక ప్రమాదానికి లోనయ్యే వర్గాల్లో అవగాహన కార్యక్రమాలను నిరంతరం నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. ఎచ్ఐవి ఎలా వ్యాప్తి చెందుతుంది, ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి, వ్యాధి నిర్ధారణ, చికిత్స, అందుబాటులో ఉన్న ప్రభుత్వ ఆరోగ్య సేవలపై ప్రజలకు సరైన సమాచారాన్ని చేరవేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జానపద కళాబృందం ఆధ్వర్యంలో నిర్వహించిన కళాజాతా సాంస్కృతిక ప్రదర్శనలు, సంప్రదాయ కథన విధానం 'పల్లె సుద్దులు' ద్వారా ఎయిడ్స్ వ్యాప్తి, నివారణ, చికిత్స మరియు వివక్ష నిర్మూలనపై యువత, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డియంహెచ్ఓ డా. రామారావు, డిప్యూటీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వేణు మాధవ్, అదనపు జిల్లా వైద్యఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎల్. ప్రవీణ, ఎస్ఆర్‌డబిజిఎన్ఆర్ ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ మహమ్మద్ జాకీరుల్లా, ఆర్ఆర్సీ కోఆర్డినేటర్ డాక్టర్ బి. చెంచు రత్నయ్య, ఐక్యూఎసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎం. సునంద, జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం అధికారులు, సిబ్బంది, కె.సి. పుల్లయ్య స్వచ్ఛంద సేవా సిబ్బంది, జనవాణి స్వచ్ఛంద సేవా సిబ్బంది, లింక్ వర్కర్స్ స్వచ్ఛంద సేవా సిబ్బంది, ఎ. శంకర్, అప్నా ప్రెసిడెంట్, డిగ్రీ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వినాయక విగ్రహాల నిమజ్జనానికి పటిష్ట ఏర్పాట్లు

- అప్పనపల్లి లో కృత్రిమ బేబీ కుంటల ఏర్పాటును పరిశీలించిన కలెక్టర్ ఖుష్బూ గుప్తా

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 18:

వినాయక చవితి ఉత్సవాలను పురస్కరించుకుని జిల్లాలో వినాయక విగ్రహాల నిమజ్జనానికి జిల్లా యంత్రాంగం విస్తృత ఏర్పాట్లు చేపట్టింది. వర్షాభావ పరిస్థితుల కారణంగా పలు ప్రాంతాల్లో చెరువులు, కుంటల్లో నీటి లభ్యత తక్కువగా ఉన్న నేపథ్యంలో చిన్న, మధ్యతరహా వినాయక విగ్రహాల నిమజ్జనానికి ప్రత్యామ్నాయంగా కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేశారు.

మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఐదు అడుగుల ఎత్తు వరకు ఉన్న వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం అప్పనపల్లి సమీపంలోని మయూరి పార్క్ ఎదురుగా గంగోస్కుంట వద్ద రెండు పెద్ద కృత్రిమ బేబీ కుంటలను, అలాగే పంచవటి స్కూల్ సమీపంలోని పార్కు స్థలంలో కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేశారు.అప్పనపల్లిలో గంగోస్కుంట వద్ద ఏర్పాటు చేసిన కృత్రిమ బేబీ కుంటలను జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా శుక్రవారం పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చే భక్తులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కృత్రిమ కుంటల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. నిమజ్జన ప్రదేశాల్లో పారిశుధ్యం, విద్యుత్, లైటింగ్, తాగునీరు, భద్రత తదితర ఏర్పాట్లను పూర్తిస్థాయిలో చేపట్టాలని ఆదేశించారు.చిన్న, మధ్యతరహా వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం మండపాల నిర్వాహకులు, ప్రజలు తమకు సమీపంలోని కృత్రిమ బేబీ కుంటలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కోరారు. జిల్లా యంత్రాంగం ఏర్పాటు చేసిన నిమజ్జన



ప్రదేశాలను వినియోగించుకుని సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. కృత్రిమ బేబీ కుంటలను వినియోగించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించి పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని కోరారు.

జిల్లాలోని ఇతర మున్సిపాలిటీల్లోనూ చిన్న, మధ్యతరహా వినాయక విగ్రహాల నిమజ్జనం కోసం కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో స్టేషన్ రోడ్‌లోని చర్చి సమీపంలో కృత్రిమ బేబీ కుంటను ఏర్పాటు చేశారు. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కార్యాలయం వద్ద, బీసీ హాస్టల్ వెనుక ఉన్న మూడో వార్డు పార్కులో, 8వ వార్డు హౌసింగ్ బోర్డు కాలనీ పార్కులో కృత్రిమ బేబీ కుంటలను ఏర్పాటు చేశారు. భూత్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాందాస్ తండాలోనూ కృత్రిమ బేబీ కుంటను ఏర్పాటు చేశారు.జిల్లా కలెక్టర్ వెంట అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు

పారిశుధ్యం, తాగునీరు, విద్యార్థుల వసతులపై పరిశీలన

- జడ్.పి.ఉన్నత పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 18:

భూత్పూర్ మండల పరిధిలోని కొత్త మొల్గర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)ను స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డి.మధుసూదన్ నాయక్, శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థులకు కల్పిస్తున్న మౌలిక వసతులు, పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సౌకర్యాలను ఆయన పరిశీలించారు. తరగతి గదులు, పాఠశాల ప్రాంగణం, క్రీడా మైదానం, మరుగుదొడ్లను స్వయంగా పరిశీలించి పరిశుభ్రత పరిస్థితులను సమీక్షించారు.విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి పరిశుభ్రమైన వాతావరణం ఎంతో అవసరమని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. పాఠశాల ఆవరణలో ప్రతిరోజూ పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని పాఠశాల యాజమాన్యం, గ్రామ పంచాయతీ సిబ్బందికి సూచించారు.అనంతరం విద్యార్థులతో అదనపు కలెక్టర్ నేరుగా మాట్లాడి పాఠశాలలో అందుతున్న సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తాగునీటి లభ్యత, విద్యుత్ సౌకర్యం, ఫ్యాన్ల పనితీరు, మధ్యాహ్న భోజనం నాణ్యత తదితర అంశాలపై విద్యార్థులను అడిగి వివరాలు సేకరించారు. పాఠశాలలో మౌలిక వసతులకు సంబంధించి ఏవైనా సమస్యలు, లోపాలు ఉంటే వాటిని గుర్తించి వెంటనే పరిష్కరించాలని క్షేత్రస్థాయి అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం, అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం నిరంతరం కృషి చేస్తుందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రతి ఒక్కరూ పరిశుభ్రత పాటించాలి

- జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా



మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 18: వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా అన్నారు.ఈ నెల 17 నుంచి అక్టోబర్ 2 వరకు నిర్వహించనున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల నేపథ్యంలో శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను కలెక్టర్ ఖుష్బూ గుప్తా, రెవెన్యూ అదనపు కలెక్టర్ జె ఎల్ బి హరిప్రియ, అసిస్టెంట్ కలెక్టర్ అండర్ ట్రైనీ సాయి శివాని,జెడ్పీ సీఈఓ, ఇన్‌చార్జి డీపీఓ వెంకట రెడ్డి, డీఆర్‌డీఓ నర్సింహులు తదితర అధికారులతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలు, పట్టణాల్లో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు. పరిసరాల పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించడం, చెత్తాచెదారాన్ని తొలగించడం, పారిశుద్ధ్య చర్యలను ముమ్మరం చేయాలని అన్నారు. ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరినీ స్వచ్ఛతా కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలని సూచించారు. గ్రామాలు, పట్టణాలు పరిశుభ్రంగా ఉన్నప్పుడే ప్రజల ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు దేశం అభివృద్ధి బాటలో ముందుకు సాగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. స్వచ్ఛతను ఒక కార్యక్రమంగా కాకుండా ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో భాగంగా చేసుకోవాలని ఆమె సూచించారు.

తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి అభిషేకం

బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్ కు సన్మానం : అభినందించిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్.

ఖమ్మం సెప్టెంబర్ 18(ప్రజా కలం న్యూస్)ఖమ్మం నగరంలోనే శుక్రవారం హమారా ప్రసాద్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసి కల్పిత నాయకుడని అవమానించి కించపరుస్తూ తను రాసిన బుక్కును ఆవిష్కరిస్తానని అంబేద్కర్ బావ జల వ్యక్తులను అవమానపరిచినందుకు దీనిపై హైకోర్టు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తగు చర్యలు తీసుకుని అరెస్టు చేసిన సందర్భంగా కృతజ్ఞతలు తెలుపుతూ తెలంగాణ మాదిగ హక్కుల దండోరా (వీణ) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో జడ్పీ సెంటర్ నందు అంబేద్కర్ విగ్రహానికి పాలాభిషేకం చేసి టపాసులు కాల్చినారు . హమారా ప్రసాద్ అరెస్ట్ పై హైదరాబాద్ డిజిపి ని కలిసి అతనిపై కేసు నమోదు చేయాలని చట్టపరమిన చర్యలు తీసుకోవాలని పోరాటం చేసినందుకు ఖమ్మం జిల్లా వాసి అయినా బీఎంపీ పార్టీ జిల్లా అధ్యక్షులు మట్టి ప్రసాద్ ను ఈ సందర్భంగా డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ అభినందించి సన్మానించారు . ఈ కార్యక్రమంలో మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్ , తెలంగాణ గోర్ బంజార ఎంప్లాయిస్ స్టేట్ ప్రెసిడెంట్ భూక్యా శోభనాయక్ , మాల దాసరి సంఘం రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ మార్కంపూడి శ్రీనివాస్ , టిఎం హెచ్చి జిల్లా నాయకులు మునగలేటి వీరస్వామి , జంగం వెంకయ్య , కొండ వెంకన్న , రాయల నాగేశ్వరరావు , మధు , సి బి ఎఫ్ ఫౌండేషన్ చందు ఆగస్టిన్ , కొప్పుల రాజు , మైనారిటీ నాయకుడు షేక్ అబ్దుల్ రహమాన్ , తెలంగాణ ఉద్యమకారుడు పాలకుర్తి కృష్ణ , కుక్కల కృష్ణ , మెట్టు నవీన్ , తదితరులు పాల్గొన్నారు .

అంబేద్కర్‌పై దాడిని ఖండిస్తూ కేవీపీఎస్ నిరసన

- ఖమ్మం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం



ఖమ్మం, సెప్టెంబర్ 18(ప్రజా కలం న్యూస్) డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్‌పై జరిగిన దాడిని ఖండిస్తూ, ఆర్ఎస్ఎస్-బీజేపీ మతోన్మాద, మనువాద విధానాలకు వ్యతిరేకంగా కేవీపీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్తమాల ప్రసాద్, నందిపాటి మనోహర్ మాట్లాడుతూ.. బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగంలోని లౌకికవాదం, సమైక్యత, ఆర్థిక-సామాజిక న్యాయం వంటి మౌలిక అంశాలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు. మతోన్మాద ఎజెండాను బలవంతంగా ముందుకు తీసుకెళ్లే ప్రయత్నాలను ప్రజలు ఐక్యంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.భారత రాజ్యాంగాన్ని దెబ్బతీసేలా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అంబేద్కర్‌పై జరిగిన దాడికి బాధ్యులైన వారిని శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజలంతా ఐక్యంగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పాపిట్ల సత్యనారాయణ, నాయకులు రెడ్డప్పంగి ప్రకాష్, సుభాష్, పీవాల్, చెరుకుపల్లి వీరభద్రం, గుమ్మడి బిక్షం, హెచ్. వెంకటేశ్వర్లు, ఆర్యంపుల సురేష్, సిద్ధిల రాజు, మాచర్ల గోపాల్, జె. వెంకన్నబాబు, జిల్లా ఉపేందర్, రాందాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మాణికొండలో ఘనంగా బోనాల పండుగ మహోత్సవం

- అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు సంజీవ్ ముదిరాజ్



సనేమోని యాదయ్య గౌడ్, గంజి నరేష్, గంజి కేశి, జంగం రత్నసాగర్, రామాంజనేయులు, పిర్ల శివ, ఏట విజయ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అమ్మవారి ఆశీస్సులు ప్రతి కుటుంబంపై ఉండాలని, మాణికొండ గ్రామం సుభిక్షంగా, సంతోషంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటూ...

మహబూబ్ నగర్ ప్రజా కలం ప్రతినిధి సెప్టెంబర్ 18:

మండలంలోని మాణికొండ గ్రామంలో నిర్వహించిన బోనాల పండుగ మహోత్సవ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు శ్రీ ఎ. సంజీవ్ ముదిరాజ్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, ప్రతి కుటుంబంపై అమ్మవారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. గ్రామంలో సౌభ్రాతృత్వం, ఐకమత్యం, శాంతి సౌఖ్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించారు.బోనాల పండుగ తెలంగాణ ప్రజల సాంప్రదాయాలు, సంస్కృతి, భక్తి విశ్వాసాలకు ప్రతీకగా నిలుస్తుందని పేర్కొంటూ, పండుగను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్న మాణికొండ గ్రామ ప్రజలకు, నిర్వాహకులకు మరియు భక్తులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాణికొండ గ్రామంలో ప్రతిష్ఠించిన వినాయక మండపాలను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు బెక్కరి మధుసూదన్ రెడ్డి, బురేమోని చందు యాదవ్, గ్రామ అధ్యక్షులు గంజి నర్సింహులు, జంగం సుధాసాగర్, మహబూబ్‌నగర్ మండల యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీక్, గంజి నితీష్, ఆకుల బసవరాజు, జంగం గోవింద్,

ప్రణయ్ మార్గ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో

అన్నదానం కార్యక్రమం

- పాల్గొన్న డా.అభినవ భాస్కర్





హనుమకొండ సెప్టెంబర్ 18 ప్రజా కలం ప్రతినిధి : హనుమకొండ సుబేదారి లోని ప్రణయ్ మార్గ్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో గణేశ్ నవరాత్రులను పురస్కరించుకొని నిర్వహించిన అన్నప్రసాద వితరణ కార్యక్రమంలో GWMC 60వ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ డా.దాస్యం అభినవ్ భాస్కర్..మౌనిక టూర్స్ ఆ ట్రావెల్స్ ప్రో.యుగేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను అభినవ్ భాస్కర్ స్వాగతించి,కండువాలతో సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ.. గణనాథుడు అంటే ఎంతో భక్తి శ్రద్ధలతో మనం పూజించుకునే బొజ్జ గణపయ్య అన్నారు.ఈ పుణ్యకార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించినభక్తులు,దాతలు,సేవకులు,ప్రతి ఒక్కరికీ ప్రణయ్ మార్గ్ ఉత్సవ కమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

రోళ్లకల్‌లో అభివృద్ధి పనులపై అధికారుల క్షేత్రస్థాయి పరిశీలన



(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 18, ప్రజాకలం ప్రతినిధి. పర్వతగిరి మండలం రోళ్లకల్ గ్రామంలో వివిధ ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల అమలుపై అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలన చేపట్టారు. ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, సూపరింటెండెంట్ విష్ణుమూర్తి కలిసి గ్రామంలో పర్యటించి పలు కార్యక్రమాల పురోగతిని పరిశీలించారు. కొత్తగా చేయూత పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలను పరిశీలించి, అర్హత, దరఖాస్తు ప్రక్రియకు సంబంధించిన అంశాలను అధికారులు పరిశీలించారు. అర్హులైన వారికి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పింఛన్ ప్రయోజనం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను పరిశీలించిన అధికారులు, నిర్మాణాల పురోగతిని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఇళ్ల నిర్మాణాలను చేపట్టాలని, పనులను వేగవంతం చేసుకోవాలని లబ్ధిదారులకు పలు సూచనలు చేశారు. అనంతరం గ్రామంలో చేపడుతున్న అవెన్యూ ప్లాంటేషన్ ఫినిషింగ్ వర్క్‌ను అధికారులు పరిశీలించారు. మొక్కల సంరక్షణ, వాటి చుట్టూ చేపడుతున్న పనులు, ప్లాంటేషన్ అభివృద్ధి తదితర అంశాలను పరిశీలించి, పనులను నాణ్యతతో పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గ్రామంలో ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధి పనులు ప్రజలకు పూర్తిస్థాయిలో అందేలా అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మాలోత్ శంకర్ నాయక్, సూపరింటెండెంట్ విష్ణుమూర్తి, గ్రామపంచాయతీ కార్యదర్శి సుమన్ నాయక్, ఫీల్డ్ అసిస్టెంట్ నాలం రాజు తదితరులు పాల్గొన్నారు.

కల్లెడ మత్స్య సహకార సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్

- పాలకవర్గ స్థానాలకు అక్టోబర్ 01న పోలింగ్

(వరంగల్/పర్వతగిరి) సెప్టెంబర్ 18, ప్రజాకలం ప్రతినిధి:

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం లిమిటెడ్ (రిజిస్ట్రేషన్ నెం. వీ-312) పాలకవర్గ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. రాష్ట్ర సహకార ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసినట్లు సీనియర్ ఎన్నికల అధికారి సోమశేఖర్ తెలిపారు. మొత్తం 9 జనరల్ స్థానాలకు రహస్య బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నామినేషన్లను సెప్టెంబర్ 22, 23, 24 తేదీల్లో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కల్లెడలోని సంఘ కార్యాలయంలో స్వీకరించనున్నారు. సెప్టెంబర్ 25న నామినేషన్ల పరిశీలన నిర్వహించి, అర్హులైన అభ్యర్థుల జాబితాను ప్రకటిస్తారు. సెప్టెంబర్ 26న ఉదయం 11 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం ఉంటుంది. అనంతరం తుది అభ్యర్థుల జాబితా, ఎన్నికల గుర్తులను ప్రకటిస్తారు. అక్టోబర్ 1న ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు కల్లెడ సంఘ కార్యాలయంలో పోలింగ్ నిర్వహించనున్నారు. అదే రోజు మధ్యాహ్నం 1:30 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి, అనంతరం ఫలితాలను ప్రకటిస్తారు. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు నిర్ణీత రుసుముతో పాటు ప్రభుత్వ గుర్తింపు పొందిన ఫొటో గుర్తింపు కార్డు, ఓటరు గుర్తింపు కార్డు, లేదా ఆధార్ కార్డు నకళ్లను సమర్పించాల్సి ఉంటుందని ఎన్నికల అధికారి తెలిపారు. అర్హులైన ఓటర్ల జాబితాను కల్లెడ సంఘ కార్యాలయం, గ్రామపంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులపై అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు. సంఘ సభ్యులందరూ ఎన్నికల ప్రక్రియకు సహకరించి, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా తోడ్పడాలని ఆయన కోరారు.

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్‌కు ఘన సన్మానం

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా కలం):జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన జిల్లా ఉన్నతాధికారుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను దళిత జర్నలిస్ట్ ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిజ్వారం ఎస్. తిరుమలేష్, జిల్లా ఉపసర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షుడు పాల్వాయి ఎస్. రంజిత్ కుమార్ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎస్. తిరుమలేష్ మాట్లాడుతూ.. రేపల్లె గ్రామానికి చెందిన దళిత రంగముణి కుటుంబాన్ని పరామర్శించి, ప్రభుత్వపరంగా ఆదుకునేందుకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా సమక్షంలో ప్రభుత్వ ఉద్యోగం ప్రకటించిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. బాధిత కుటుంబానికి తగిన నష్టపరిహారం అందించడంతో పాటు, కుటుంబ సభ్యులకు పూర్తి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య స్పందిస్తూ.. దళిత రంగముణి కుటుంబాన్ని ప్రభుత్వపరంగా అన్ని విధాలా ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు.

బీఆర్ఎస్‌ది దళిత వ్యతిరేక వైఖరి

-తెలంగాణ ఏర్పాటుకు సోనియా గాంధీ చొరవే కీలకం.. బీఆర్ఎస్ నేతలు దోపిడీకి పాల్పడ్డారు -ఏఎంసీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య ధ్వజం



సెప్టెంబర్ 18 ప్రజాకలం ప్రతినిది:(వరంగల్/వర్ధన్నపేట)

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ సాహసోపేత నిర్ణయ ఫలితమేనని వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నరుకుడు వెంకటయ్య అన్నారు. తెలంగాణ ఉద్యమంలో సబ్బండ వర్గాలు, సకల జనుల పోరాటాల ఫలితంగా రాష్ట్ర ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్.నాగరాజు ఆదేశాల మేరకు వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పోశాల వెంకన్నగౌడ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ అగ్రనాయకత్వం రెచ్చగొట్టే ప్రసంగాలతో యువతను ఆవేశానికి గురిచేసిందని వెంకటయ్య ఆరోపించారు. ఆత్మబలిదానాలు చేసుకున్న యువత కుటుంబాలను కాంగ్రెస్ నాయకులు పరామర్శించారని, వారి అంతిమయాత్రల్లోనూ పాల్గొన్నామని తెలిపారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం సోనియా గాంధీని కేసీఆర్ కుటుంబ సమేతంగా కలసి కృతజ్ఞతలు తెలిపిన విషయాన్ని బీఆర్ఎస్ నాయకులు గుర్తు చేసుకోవాలని అన్నారు. తెలంగాణ ఇస్తే కాంగ్రెస్‌కు రాజకీయంగా నష్టం జరుగుతుందని తెలిసినా ప్రజల ఆకాంక్షను గౌరవించి సోనియా గాంధీ రాష్ట్ర ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు.

దళిత సీఎం హామీ ఏమైంది?

తెలంగాణ ఏర్పడితే దళితుడిని ముఖ్యమంత్రిని చేస్తానని అప్పట్లో కేసీఆర్ ప్రకటించారని, అధికారంలోకి వచ్చిన తరువాత ఆ హామీని అమలు చేయలేదని వెంకటయ్య విమర్శించారు. దళితుడైన ఉపముఖ్యమంత్రిని పదవి నుంచి తొలగించిన ఘటనను కూడా బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయలేదని ఆరోపించారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ హయాంలో ల్యాండ్ సీలింగ్ చట్టం ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు భూములు పంపిణీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని పేర్కొన్నారు.

భూ కబ్జాలపై ప్రశ్నలు

బీఆర్ఎస్ హయాంలో ధరణి పేరుతో భూ అక్రమాలకు అవకాశం కల్పించారని, హైదరాబాద్ పరిసర జిల్లాల్లో విలువైన భూముల విషయంలో అక్రమాలు జరిగాయని వెంకటయ్య ఆరోపించారు. ఫామ్‌హౌస్‌లు, గెస్ట్‌హౌస్‌ల నిర్మాణం కోసం భూములను వినియోగించుకున్నారని విమర్శించారు.వర్ధన్నపేట నియోజకవర్గంలో పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన మాజీ ఎమ్మెల్యే ల్యాండ్ పూలింగ్ పేరుతో దళితుల భూములను ఆక్రమించారనే ఆరోపణలపై బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. భూ వ్యవహారాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపించాలని కోరారు. ఈ సమావేశంలో వర్ధన్నపేట మున్సిపల్ చైర్‌పర్సన్ పాలకుర్తి సారంగపాణి, వర్ధన్నపేట టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఈగ దామోదర్, సర్పంచ్‌లు చీటూరి రాజు, బత్తిని దశరథం, దుబ్బ అంజయ్య, రాజాక్, కాంగ్రెస్ నాయకులు సిందం లక్ష్మీనారాయణ, ఎండీ సోహెల్, కొండేటి సుధాకర్, విలసారపు వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై

విచారణ సరైన నిర్ణయమే

- అక్రమాలు తేలితే ప్రభుత్వ భూములను పేదలకు పంచాలి

- అయినవోలులో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నకరకంటి మోహన్‌గౌడ్

అయినవోలు, సెప్టెంబర్ 18:- (ప్రజా కలం ప్రతినిధి)

మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు చెందిన ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిధిలోని భూములపై సమగ్ర విచారణకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించడం సరైన నిర్ణయమని అయినవోలు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నకరకంటి మోహన్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం అయినవోలు మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మోహన్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, పట్టా భూములకు సంబంధించిన హక్కులు, రికార్డులు, భూ లావాదేవీలపై సమగ్రంగా పరిశీలన జరగాల్సిన అవసరం ఉందన్నారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిధిలోని భూములపై అనేక అనుమానాలు, ఆరోపణలు ఉన్న నేపథ్యంలో వాస్తవాలను అధికారిక విచారణ ద్వారా వెలుగులోకి తీసుకురావడం అవసరమన్నారు.

30 రోజుల్లో నివేదిక ఇవ్వాలి

శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ అంశాన్ని ప్రస్తావిస్తూ ఎర్రవల్లి ఫామ్‌హౌస్ పరిధిలోని భూముల వివరాలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని రెవెన్యూ అధికారులను ఆదేశించినట్లు మోహన్‌గౌడ్ తెలిపారు. విచారణలో ప్రభుత్వ భూములు ఉన్నట్లు తేలితే వాటిని చట్ట ప్రకారం స్వాధీనం చేసుకుని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని కోరారు.

రికార్డులు బయటకు రావాలి

భూముల విషయంలో ఎవరు తప్పు చేసినా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు అన్నారు. రాజకీయాలకు అతీతంగా రెవెన్యూ రికార్డులు, పాత పహాణీలు, పట్టాదారు పాస్‌బుక్కులు, రిజిస్ట్రేషన్ వివరాలు, సర్వే రికార్డులను పరిశీలించి వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూమి ఒక్క ఎకరం కూడా ప్రైవేటు వ్యక్తుల ఆధీనంలో ఉండకూడదని, అదే సమయంలో ప్రైవేటు వ్యక్తుల చట్టబద్ధమైన భూములకు కూడా ఎలాంటి అన్యాయం జరగకుండా



విచారణ పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు.

పేదలకు భూములు దక్కాలి

రాష్ట్రంలో భూమిలేని పేదలు, దళితులు, అణగారిన వర్గాలకు భూమి అందించడమే ప్రభుత్వ భూముల పరిరక్షణ లక్ష్యంగా ఉండాలని మోహన్‌గౌడ్ అన్నారు. విచారణలో ప్రభుత్వ భూములు ఉన్నట్లు నిర్ధారణ అయితే వాటిని తిరిగి ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకుని అర్హులైన పేదలకు అందించేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కేసీఆర్ ఫామ్‌హౌస్ భూములపై ప్రభుత్వం చేపడుతున్న విచారణపై బీఆర్ఎస్ నుంచి అభ్యంతరాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో, విచారణ పూర్తయ్యే వరకు ఆరోపణలను తుది నిజాలుగా పరిగణించకుండా అధికారిక రికార్డులు, విచారణ నివేదిక ఆధారంగా వాస్తవాలు తేల్చాలని కాంగ్రెస్ నేతలు పేర్కొన్నారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కూడా కుటుంబ ఆస్తులపై న్యాయ విచారణ జరపాలని ముఖ్యమంత్రికి సవాల్ చేసినట్లు తాజా వార్తలు పేర్కొంటున్నాయి.

ప్రజలకు వాస్తవాలు తెలియాలి


భూముల వ్యవహారంలో వాస్తవాలు ఏవైనా ప్రజలకు స్పష్టంగా తెలియజేయాలని, విచారణను వేగంగా పూర్తి చేసి నివేదికను బహిర్గతం చేయాలని మోహన్‌గౌడ్ కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. ఈ సమావేశంలో అయినవోలు మండల సర్పంచ్ లు ఉపసర్పంచ్లు వార్డు సభ్యులు మండల కమిటీ సభ్యులు గ్రామ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిన్నారులు,నవజాత శిశువుల కోసం ప్రత్యేక వైద్య శిబిరం

హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు డా.ప్రవీణ్ కుమార్,డా.శతాబ్ది గిరి

హనుమకొండ సెప్టెంబర్ 18 ప్రజా కలం ప్రతినిధి

వరంగల్ ఉమ్మడి జిల్లా ప్రాంతాల ప్రజలకు ముఖ్యంగా చిన్న పిల్లల తల్లిదండ్రుల కోసం ఒక అద్భుతమైన అవకాశం అందుబాటులోకి వచ్చిందని హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్ వైద్యులు జి.ప్రవీణ్ కుమార్,కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్,డాక్టర్ శతాబ్ది గిరి కార్డియాలజిస్ట్ తెలిపారు.నవజాత శిశువులు,చిన్నారుల ఆరోగ్య సమస్యల నివారణార్థం ప్రత్యేక వైద్య నిపుణుల సేవలను అందించనున్నట్లు వారు వెల్లడించారు.ఈ మేరకు గురువారం హనుమకొండలోని యశోద క్లినిక్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలను వివరించారు.ఈ వైద్య శిబిరంలో హైదరాబాద్ హైటెక్ సిటీ యశోద హాస్పిటల్స్‌కు చెందిన ప్రముఖ వైద్య నిపుణులు పాల్గొని వైద్య సలహాలు, సంప్రదింపులు అందించనున్నారు. ప్రతి నెల మూడవ గురువారం రోజున హనుమకొండ లో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ వైద్యులు కన్సల్టెంట్ నియోనాటాలజిస్ట్,జి.ప్రవీణ్ కుమార్,కన్సల్టెంట్ పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్,డాక్టర్ శతాబ్ది గిరి వైద్యులు అందుబాటులో ఉంటారని,నవజాత శిశువుల నమన్యలు,నెలలు నిండకుండా వుట్టడం (ప్రీమెచ్యూరిటీ),పుట్టుకతో వచ్చే శ్వాసకోశ సమస్యలు,తక్కువ బరువుతో జన్మించిన శిశువుల సంరక్షణపై ప్రత్యేక వైద్య



సలహాలు,పిల్లల గుండె సంబంధిత సమస్యలు,చిన్నారుల్లో పుట్టుకతో వచ్చే గుండె లోపాలు,ఇతర కార్డియాక్ సమస్యల నిర్ధారణ,నిపుణులైన కార్డియాలజిస్ట్ చేత వైద్య సేవలు పొందవచ్చునని వారు తెలిపారు.వరంగల్,హనుమకొండ పరిసర ప్రాంతాల తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని,తమ పిల్లల ఆరోగ్య భద్రతకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డాక్టర్లు కోరారు.ఈ సమావేశంలో హైటెక్ సిటీ యశోద హాస్పిటల్ సిబ్బంది వికె రెడ్డి, చంద్రకాంత్,మహేష్,విజయ్, అనుదీప్ తదితరులు పాల్గొన్నారు.

ఏలు కుటుంబాలకు మాజీ మంత్రి ఎర్రబెల్లి పరామర్శ



(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 18, ప్రజాకలం ప్రతినిధి హన్మకొండలో పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన హెచ్.ఎం. వర్ధినేని వసంతరావు మృతి చెందిన విషయం తెలుసుకొని వారి భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం పర్వతగిరి మండలం నారాయణపురం గ్రామానికి చెందిన ఎర్రబెల్లి వెంకటరావు ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకుని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబానికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. బూర్గుమాళ్ళ గ్రామ సర్పంచ్ ఎలికట్టే కృష్ణవేణి -వేణు గారి అమ్మ గారు, పర్వతగిరి మండల కేంద్రానికి చెందిన బాసాని ఉప్పలయ్య కుమార్తె అనారోగ్యంతో రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందేలా చూడాలని వైద్యులకు సూచించిన మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు. ఈ పరామర్శలో కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ ఎం.మనోజ్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ ఏడుదొడ్ల జీతేందర్ రెడ్డి, ఏఎంసీ మాజీ డైరెక్టర్లు బోయినపెల్లి యుగేందర్ రావు, పట్టాపురం ఏకాంతం గౌడ్, వివిధ మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడల వల్ల నాడులన్నీ ప్రేరేపించబడి మానసిక వికాసం పెంపొంది చదువుల్లో రాణిస్తారు

- మండల విద్యాశాఖ అధికారి అల్లందాసు బిక్షపతి



(వరంగల్/ పర్వతగిరి) సెప్టెంబర్ 18, ప్రజాకలం ప్రతినిధి:

స్థానిక ఉన్నత పాఠశాల కొంకపాక లో జరిగే జోనల్ స్థాయి SGFI ఎస్ జిఎఫ్ఐ క్రీడలు నేడు ప్రారంభమయ్యాయి. స్థానిక ప్రధానోపాధ్యాయులు మండల విద్యాధికారి అల్లందాసు బిక్షపతి అధ్యక్షతన జరిగిన ప్రారంభ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గ్రామ సర్పంచ్ రాయబారపు రమాదేవి మాట్లాడుతూ పిల్లల్లో క్రీడలు శారీరక వికాసం తో పాటు మానసిక వికాసం కూడా పెంపొంది చదువుల్లో రాణిస్తారని, విద్యా ఉద్యోగ అవకాశాల్లో కూడా ప్రాధాన్యత లభిస్తుందని, విద్యార్థులు చదువులతో సమాంతరంగా క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. సభాధ్యక్షులు బిక్షపతి మాట్లాడుతూ, క్రీడల్లో గెలుపు ఓటములు సమానంగా స్వీకరించాలని నేటి ఓటమి రేపటి గెలుపుగా మార్చుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట, రాయపర్తి మండల విద్యాధికారులు శ్రీధర్, శ్రీనివాసులు, పర్వతగిరి మండల మాజీ విద్యాశాఖాధికారి లింగారెడ్డి, గ్రామ ఉపసర్పంచ్ హరిప్రసాద్, జిల్లా SGFI సెక్రటరీ అనిల్, జోనల్ సెక్రటరీ మహబూబ్ పాషా, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు వెంకటేశ్వర్లు, రఘువీర్, మూడు మండలాల వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు, గ్రామ వార్డు మెంబర్లు, వైద్య సిబ్బంది, ఇతర ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

పెద్దపల్లిలో ఘనంగా వినాయక చవితి ఆధ్యాత్మిక కార్యక్రమం

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా కలం): జోగులాంబ గద్వాల జిల్లా పెద్దపల్లి గ్రామంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని గ్రామ సర్పంచ్ అల్వాల



శిరీష రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈశ్వరీయ విశ్వవిద్యాలయం బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యసనముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా యువత, ప్రజలు వ్యసనాలకు దూరంగా ఉండేందుకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సూచనలను వివరించారు. అలాగే వినాయక చవితి పండుగ విశిష్టత, ఆధ్యాత్మిక రహస్యాలు, విఘ్నేశ్వరుని తత్వం గురించి ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు.కార్యక్రమంలో బీకే మంజుల, బీకే గౌరమ్మ, బీకే జయమ్మ, బీకే జయలక్ష్మి పాల్గొని ఆధ్యాత్మిక సందేశాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మి నర్సిములు, వార్డు సభ్యులు సవారీ, గుడిసె కిష్టన్న, వెంకటేష్‌తో పాటు గ్రామ పెద్దలు శివన్న, కుర్వ నర్సింహా, శ్రీశైలం, ఉల్వ నర్సింహా, నరేందర్, రమేష్, టీ. నర్సింహా, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

బీచుపల్లి హుండీకి రూ.39.85 లక్షల ఆదాయం

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా కలం):జోగులాంబ గద్వాల జిల్లా ఎర్రవల్లి మండలంలోని బీచుపల్లి శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.39,85,166 వచ్చినట్లు ఆలయ ఈఓ పురేందర్‌కుమార్ తెలిపారు. శుక్రవారం విజయరాయ కల్యాణ మండపంలో దేవాదాయ శాఖ గద్వాల డివిజన్ పరిశీలకురాలు వెంకటేశ్వరి, ఆలయ సిబ్బంది, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గద్వాల శాఖ సిబ్బంది,గద్వాల మహిళా సేవా సమితి సభ్యులు, భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. 205 రోజుల హుండీని లెక్కించగా నోట్ల రూపంలో రూ.37,19,705, నాణేల రూపంలో రూ.2,65,461 లభించాయి. మొత్తంగా రూ.39,85,166 ఆదాయం వచ్చినట్లు అధికారులు వెల్లడించారు. హుండీలో 1.680 కిలోల మిశ్రమ వెండి లభించిందని, బంగారం మాత్రం లభించలేదని ఆలయ అధికారులు తెలిపారు.



ఇందువాసి పంచాయతీ కార్యదర్శి సస్పెన్షన్

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా కలం):విధుల నిర్వహణలో నిర్లక్ష్యం, నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు తేలడంతో గట్టు మండలం ఇందువాసి గ్రామపంచాయతీ కార్యదర్శి గొల్ల శేఖర్‌ను సస్పెండ్ చేసినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీకాంత్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.కొన్ని రోజుల క్రితం పంచాయతీ కార్యదర్శి శేఖర్‌పై పలు ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు గ్రామంలో పలుమార్లు విచారణ చేపట్టినట్లు తెలిపారు. పంచాయతీకి సంబంధించిన వివిధ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం కార్యదర్శి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లు తేలిందన్నారు. ఈ మేరకు సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్‌కు సమర్పించగా, ఆయన ఆదేశాల మేరకు శేఖర్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు డీపీఓ శ్రీకాంత్ వెల్లడించారు.

అంగన్‌వాడీ గుడ్లపై కలకలం

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా కలం):కేటీదొడ్డి మండల కేంద్రంలోని ఓ అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు పంపిణీ చేస్తున్న కోడిగుడ్ల నాణ్యతపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పాడైపోయినట్లు కనిపిస్తున్న కోడిగుడ్లకు సంబంధించిన ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఈ విషయం చర్చనీయాంశంగా మారింది. చిన్నారులకు అందించే పౌష్టికాహారంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని స్థానికులు కోరుతున్నారు. నెలకోసారి అందించాల్సిన కోడిగుడ్లను సుమారు 50 రోజులకు ఒకసారి మాత్రమే పంపిణీ చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి, కోడిగుడ్ల నాణ్యతపై సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. నాణ్యతలో లోపాలు ఉన్నట్లు నిర్ధారణ అయితే బాధ్యులపై తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.



300 మంది విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ పరీక్షలు



గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా కలం):గద్వాల పట్టణంలోని మహారాణి ఆదిలక్ష్మి దేవమ్మ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జువాలజీ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్లడ్ గ్రూప్ టెస్టింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య షేక్ కలందర్ భాషా కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. క్రమం తప్పకుండా రక్త పరీక్షలు చేయించుకోవడం ద్వారా రక్తహీనతతో పాటు ఇతర ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవచ్చని తెలిపారు. ఆరోగ్యంగా ఉన్న యువత, విద్యార్థులు సామాజిక బాధ్యతగా రక్తదానానికి ముందుకు రావాలని పిలుపునిచ్చారు.జువాలజీ విభాగాధిపతి డాక్టర్ వెంకటేశ్వరమ్మ మాట్లాడుతూ రక్తం ప్రాముఖ్యత, వివిధ రక్త వర్గాలు, ఆరోగ్య పరీక్షల్లో రక్త పరీక్షల ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించారు. బ్లడ్ గ్రూప్ తెలియని 300 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి, వారి రక్త వర్గ వివరాలను అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కే. చంద్రమోహన్, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ ఏ. రాధిక, సీనియర్ అధ్యాపకులు వి. సురేందర్ రెడ్డి, జువాలజీ విభాగాధిపతి డాక్టర్ వెంకటేశ్వరమ్మ, డాక్టర్ కే. సత్యన్న, కే. భాస్కర్, జువాలజీ విభాగం అధ్యాపకులు డాక్టర్ హరినాథ్, జి. ఎల్లస్వామి, కే. సునీతతో పాటు బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంబీబీఎస్ సీటు సాధించిన నరేందర్‌కు ఘన సత్కారం

గద్వాల ప్రతినిధి, సెప్టెంబర్ 18 (ప్రజా కలం): గద్వాల జిల్లా కేంద్రంలోని 12వ వార్డుకు చెందిన జ్యోతి–నాగరాజ్ దంపతుల కుమారుడు నరేందర్ మహబూబ్‌నగర్ ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉచిత ఎంబీబీఎస్ సీటు సాధించిన సందర్భంగా శుక్రవారం గద్వాల మాజీ మున్సిపల్ చైర్మన్ బీఎన్ కేశవ్ ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా బీఎన్ కేశవ్ మాట్లాడుతూ నరేందర్ సాధించిన విజయం తల్లిదండ్రులతో పాటు గద్వాల ప్రజలకు గర్వకారణమని అన్నారు. పట్టుదలతో చదివి వైద్య విద్యలో ఉన్నతంగా రాణించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో మంచి వైద్యుడిగా ఎదిగి సమాజానికి సేవ చేస్తూ గద్వాల పేరును మరింత ఉన్నతంగా నిలబెట్టాలని నరేందర్‌కు సూచించారు. నరేందర్ సాధించిన విజయం ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో 12వ వార్డు కౌన్సిలర్ లతా రామకృష్ణ, 21వ వార్డు కౌన్సిలర్ పులిపాటి వెంకటేష్, 24వ వార్డు కౌన్సిలర్ గువ్వల గోపాల్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిత్తారి కిరణ్, కమ్మరి రాము, సాక్రే శ్రీనివాసులు, తిప్పన తదితరులు పాల్గొన్నారు.



మాజీ ముఖ్యమంత్రి ను కలసిన రాంపురం వైసిపి నాయకులు

తుగ్గలి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ను తుగ్గలి మండలం రాంపురం గ్రామానికి చెందిన వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు మండల బీసీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గంగాధర్,గోవిందరాజులు, రామాంజనేయులు విజయవాడ నందుమర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భం గా వైసీపీ నాయకులు మాట్లాడుతూ పత్తికొండ నియోజకవర్గం యొక్క సమస్యలను అధినేత దృష్టికి తీసుకువెళ్లినట్లు వారు తెలియజేశారు. 2024వ సంవత్సరంలో విడుదల చేసిన ఇన్పుట్ సబ్సిడీ రైతుల ఖాతాలో జమ కాలేదని వారు మాజీ ముఖ్యమంత్రికి తెలియజేశామన్నారు.అదేవిధంగా ఎల్నినో ప్రభావంతో పంటలు పూర్తిగా ఎండిపోయాయని తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని అధినేత దృష్టికి తీసుకువెళ్లామని వారు తెలియజేశారు.పత్తికొండ నియోజకవర్గం నందు ప్రజలకు సాగు మరియు త్రాగునీరు పూర్తిగా కరువైందని వారు తెలియజేశామన్నారు.త్వరలో రాబోయే పంచాయతీ ఎన్నికలలో పార్టీ నాయకుల కార్యకర్తల సమన్వయంతో వైయస్సార్సీపి పార్టీ అభ్యర్థుల విజయం కొరకు కృషి చేస్తామని అధినేత సీఎం జగన్మోహన్ రెడ్డి కు తెలియజేసినట్లు వారు వివరించారు.

సర్వారం తండాలో కేసీఆర్‌కు క్షీరాభిషేకం

బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 18 (ప్రజా కలం న్యూస్)

తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల ఆరాధ్య నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం సర్వారం తండ గ్రామంలో శుక్రవారం గిరిజన బిడ్డలు ఘనంగా క్షీరాభిషేకం చేశారు.బీఆర్ఎస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షులు లావుడ్యా సత్యనారాయణ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రాష్ట్రంలో గిరిజన రిజర్వేషన్‌ను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచుతూ అప్పటి కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న చారిత్రక నిర్ణయానికి నాలుగేళ్లు పూర్తయిన సందర్భంగా కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, మిఠాయిలు పంచుకుని సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా సత్యనారాయణ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ అనేక విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని అన్నారు. దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా 6 లక్షల మందికి పైగా నిరుపేద గిరిజనులకు పోడు భూములకు పట్టాలు పంపిణీ చేసి వారికి భూమిపై శాశ్వత హక్కు కల్పించిన మహానుభావుడు కేసీఆర్ అని కొనియాడారు. గిరిజన బిడ్డలు ఉన్నత చదువులు చదవాలనే లక్ష్యంతో 183 గిరిజన గురుకుల పాఠశాలలను స్థాపించి వారిని డాక్టర్లు, ఇంజనీర్లుగా తీర్చిదిద్దారన్నారు. 4146 తండాలు, గూడెంలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజన బిడ్డలకే సర్పంచ్, ఉప సర్పంచ్ పదవులు దక్కేలా చేసి రాజ్యాధికారం కల్పించారని తెలిపారు. అంతేకాకుండా ట్రైకార్ ద్వారా కోట్లాది రూపాయల సబ్సిడీ రుణాలు, గిరిజన విద్యార్థుల విదేశీ విద్య కోసం 20 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందించారని, హైదరాబాద్ నడిబొడ్డున సంత్ సేవాలాల్ మహారాజ్ భవన్, కొమురం భీం భవన్ నిర్మించి గిరిజనుల ఆత్మగౌరవాన్ని నిలబెట్టారని అన్నారు.

కాంగ్రెస్ సర్కార్‌పై నిప్పులు... రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై సత్యనారాయణ నాయక్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఆకర్షణీయమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజనులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. ట్రైకార్ రుణాలను పూర్తిగా నిలిపివేశారని, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మళ్లించారని, లగచర్ల, ఫ్యూచర్ సిటీ పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా గిరిజనుల భూములను లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. గిరిజన గురుకులాలను నిర్వీర్యం చేసే కుట్ర చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గిరిజనుల బతుకులు మళ్లీ బాగుపడాలంటే కేసీఆర్ ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందని, ఆ దిశగా ప్రతి గిరిజన బిడ్డ ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్వారం తండ వార్డు సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, మాలోత్ కళ్యాణి, బీఆర్ఎస్ నాయకులు మాలోత్ కుమార్, భూక్యా భీముడు, నునావత్ బద్రు, పెరుగు లక్ష్మీనారాయణ, మాలోత్ చంద్రు, మాలోత్ దేవా, దేవేందర్, రఘు, సేట, మాలోత్ దేవి, రాంబాయి, గౌతమి, సోనా, మానా, సుశీల, బద్రి, జ్యోతిబాయి తదితర నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

పోలీసులు మూల్యం చెల్లించుకోక తప్పదు

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ పోలీసులు అమెరికాకు చెందిన ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (ఎఫ్‌బీఐ) అధికారులమంటూ నటిస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ సంచలన ఆరోపణలు చేశారు. సోషల్ మీడియా పోస్టులను తొలగించేందుకు రాష్ట్ర పోలీసులు ఇలాంటి చర్యలకు పాల్పడటం దారుణమని, ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో జరుగుతున్న ప్రభుత్వ స్పాన్సర్డ్ మోసమని ఆయన తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.ఈ మేరకు 'ఎక్స్' వేదికగా స్పందించారు. "చంద్రబాబు గారి రెడ్ బుక్ పాలన ఇప్పుడు ప్రపంచస్థాయికి చేరింది. ఇప్పుడు ఏపీ పోలీసులు ఎఫ్‌బీఐగా నటిస్తున్నారు! ఇది నకిలీ గుర్తింపు, కానీ ప్రజాస్వామ్యానికి నిజమైన ముప్పు" అని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు. చంద్రబాబు గారూ, ఇది పోలీసింగా? లేక రాజకీయ వేధింపుల కోసం చేస్తున్న ప్రభుత్వ ప్రాయోజిత మోసమా? ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న పోస్టులను తొలగించేందుకు ఏపీ పోలీసులే తమ అధికారిక ఈమెయిల్ నుంచి 'ఎక్స్'కు అభ్యర్థన పంపారని, కానీ అభ్యర్థన పంపిన సంస్థ పేరుగా 'ఎఫ్‌బీఐ'ని పేర్కొన్నారని 'ఎక్స్' సంస్థే ధ్రువీకరించింది. ఈ ఆదేశాలు ఎవరు ఇచ్చారు? ఎఫ్‌బీఐ పేరును ఎందుకు దుర్వినియోగం చేశారు?" అంటూ జగన్ ప్రశ్నల వర్షం కురిపించారు.సూపర్ సిక్స్,సూపర్ సెవెన్ హామీల వైఫల్యం,డీఎస్సీ స్కామ్, అమరావతి దోపిడీ, రాష్ట్ర అప్పులు వంటి అంశాలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతులను అణచివేయడానికే ఈ కుట్ర చేశారా? అని ఆయన నిలదీశారు. పోలీసు యూనిఫాం చట్టాన్ని రక్షించడానికి ఉద్దేశించిందని, రాజకీయ సెన్సార్‌షిప్ కోసం కాదని హితవు పలికారు. ఈ చర్య ద్వారా విదేశీ దర్యాప్తు సంస్థ పేరును రాజకీయాల్లోకి లాగి ఆంధ్రప్రదేశ్ పరువును తీశారని, పోలీసు వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీశారని ఆవేదన వ్యక్తం చేశారు.విమర్శకుల గొంతు నొక్కేందుకు వెచ్చిస్తున్న శక్తిని సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ హామీల అమలుపై పెట్టాలని జగన్ సూచించారు. కరవుతో ఇబ్బంది పడుతున్న రైతులకు అండగా నిలవడం, ఉద్యోగాలు సృష్టించడం,రాష్ట్రాభివృద్ధిపై దృష్టి పెట్టడం వంటి పనులు చేయాలన్నారు. ప్రభుత్వం తన పనితీరుపై నమ్మకంతో ఉంటే, విమర్శలకు సెన్సార్‌షిప్‌తో కాకుండా పనితీరు, పారదర్శకతతో సమాధానం చెప్పాలని ఆయన తన పోస్టులో పేర్కొన్నారు.

కాంగ్రెస్‌కు రివర్స్ అవుతున్న అతి రాజకీయం!

హైదరాబాద్ : రాజకీయాల్లో వ్యూహాత్మక పైచేయి సాధించడం ఎంత కళో, దక్కిన ఆ ఆధిక్యతను పదిలపరుచుకుంటూ నిలబెట్టుకోవడం అంతకంటే పెద్ద పరిపక్వత. ఎదుటి పక్షం వేసే ఎత్తులకు పైఎత్తులు వేసి ఇరుకున పెట్టినప్పుడు వచ్చే మైలేజీని హుందాగా మలుచుకోవాలి తప్ప, అత్యుత్సాహంతో అతి చేస్తే అది అంతిమంగా చెట్టుకొట్టి మీదేసుకున్న చందంగా మారుతుంది. ప్రస్తుతం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్‌తో సాగిస్తున్న తాజా ఘర్షణల పర్వంలో సరిగ్గా ఇదే జరుగుతోందన్న భావన వ్యక్తమవుతోంది. అసెంబ్లీ వేదికగా మొదలైన వివాదంలో బీఆర్ఎస్ స్వయంకృతాపరాధంతో ఇరుక్కుపోయి, కాంగ్రెస్‌కు అయాచితంగా భారీ పొలిటికల్ అడ్వాంటేజ్ దక్కినప్పటికీ.. ఆ తర్వాత సాగుతున్న పరిణామాలు ఆ పైచేయిని చేజేతులా పోగొట్టుకునే దిశగా సాగుతున్నాయి. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీలు తాతా మధు, నవీన్ కుమార్ రెడ్డి చేసినట్లుగా వచ్చిన వ్యాఖ్యలను కాంగ్రెస్ పార్టీ చాలా తెలివిగా దళిత ఆత్మగౌరవ పోరాటంగా మలిచింది. ఒక రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న దళిత నేతను అవమానించారంటూ అధికార పక్షం సంధించిన అస్త్రం బీఆర్ఎస్‌ను పూర్తిగా ఆత్మరక్షణలోకి నెట్టింది. అసెంబ్లీలో 22 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేల సస్పెన్షన్, సభలో ఆమోదించిన తీర్మానాలు, ఎర్రవల్లి ఫామ్‌హౌస్ వైపు దండోరా మోగిస్తూ సాగిన నిరసనలతో రాజకీయంగా రావాల్సినంత మైలేజ్ కాంగ్రెస్ ఖాతాలోకి చేరింది. అసెంబ్లీ గేట్ల వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ప్రవర్తించిన తీరు, చొక్కాలు విప్పి చేసిన ఆందోళనలు ప్రజల్లో ఆ పార్టీకి తీవ్రమైన సెల్ఫ్ గోల్‌గా మారాయి. ఇక్కడితో ఆగి ఉంటే.. నైతికంగా, రాజకీయంగా కాంగ్రెస్ సంపూర్ణ విజయం సాధించి ఉండేది.కానీ, అసలు సమస్య ఇక్కడే మొదలైంది. వచ్చిన రాజకీయ పైచేయిని కాపాడుకోవాల్సింది పోయి.. వ్యవహారాన్ని సాగదీసి తెగేదాకా లాగడమే కాంగ్రెస్ వ్యూహకర్తల అతిపెద్ద వైఫల్యంగా కనిపిస్తోంది. సాధారణంగా సభా ప్రాంగణంలో జరిగే నిరసనలు, వాగ్వాదాలను రాజకీయంగా ఎదుర్కోవాలి లేదా ప్రివిలేజ్ కమిటీలు, చైర్మన్, స్పీకర్ విచారణల



పరిధిలో క్రమశిక్షణా చర్యలతో ముగించాలి. కానీ ఏకంగా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసులు నమోదు చేయించి, ఇద్దరు ఎమ్మెల్సీలను తెల్లవారుజామునే అరెస్ట్ చేయించడం.. కేటీఆర్, హరీశ్‌రావు సహా ముఖ్య నేతలపై , పోలీసులతో ఫిర్యాదులు చేయించి కేసులు బనాయించడం ద్వారా వ్యవహారం అతి రాజకీయ పగ గా మారిపోయింది.ఒక దశ దాటిన తర్వాత చట్టపరమైన అతి దూకుడు ఎప్పుడూ ఎదురుదెబ్బే కొడుతుంది. అసెంబ్లీ ముట్టడి వెనుక పెద్ద కుట్ర ఉందని, పోలీసులను ఉద్దేశపూర్వకంగా కాలర్‌లు పట్టుకుని తోసేశారని కేసులు నమోదు చేసి కోర్టులు, రిమాండ్లు అంటూ ముందుకు వెళ్లడం వల్ల.. సహజంగానే ప్రజాక్షేత్రంలో బాధితులెవరో, వేధిస్తున్నదెవరో అనే సరిహద్దులు చెదిరిపోతాయి. రాజకీయాల్లో ప్రత్యర్థి తప్పు చేసినప్పుడు ఆ తప్పును ఎత్తిచూపి ప్రజా క్షేత్రంలో దోషిగా నిలబెట్టడం వరకే పరిమితం కావాలి. అంతేకానీ, అదే తప్పును సాకుగా తీసుకుని పోలీసు వ్యవస్థను ప్రయోగించి కక్షసాధింపులకు దిగితే.. ప్రజల్లో ప్రభుత్వ పరిపక్వతపై అనుమానాలు మొదలవుతాయి. తాము సాధించిన దళితవాద ఆధిపత్యాన్ని అరెస్టుల రూపంలో కరిగిపోకుండా కాపాడుకోవడంలో కాంగ్రెస్ నాయకత్వం విఫలమవుతోందన్నది కాదనలేని సత్యం.

డీలిమిటేషన్ బిల్లుతో కమలానికి గులాబీ పువ్వులు

హైదరాబాద్ : ప్రస్తుతం ఉన్న నిష్పత్తి ప్రకారం డీ లిమిటేషన్ చేస్తే తాము మద్దతిస్తామని కేటీఆర్ ప్రకటించారు. గతంలో యాభై శాతం పార్ములా వెనుక కూడా పెద్ద కుట్ర ఉందని ఆరోపించిన ఆయన ఇప్పుడు.. అదే ప్రకారం చేస్తే నిష్పత్తి మారదు కాబట్టి మద్దతు ఇస్తామన్నట్లుగా ఢిల్లీలో మీడియాకు చెబుతున్నారు. అయితే బీజేపీతో మాత్రం పొత్తు ఉండదని చెబుతున్నారు. ఓ మీడియా సంస్థ చర్చా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.బీజేపీతో తమ పార్టీ ఎలాంటి పొత్తు పెట్టుకోదని స్పష్టం చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినప్పటి నుంచి జరిగిన మూడు సార్వత్రిక ఎన్నికల్లోనూ బీఆర్ఎస్ ఒంటరిగానే పోటీ చేసిందని, ఏ పార్టీతోనూ పొత్తు పెట్టుకోలేదని ఆయన గుర్తుచేశారు. తమ సిద్ధాంతం, వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, భవిష్యత్తులో కూడా బీజేపీతో జతకట్టే ప్రసక్తే లేదని చెప్పుకొచ్చారు.

ఎన్‌సీపీ-ఎన్డీయే మహాకూటమిలో

కీలక బాధ్యతలకు రంగం సిద్ధం..?

- మద్దిశెట్టి సామేల్‌కు అరుదైన గౌరవం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 18: (ప్రజా కలం న్యూస్)

జాతీయ రాజకీయాల్లో తెలుగు బిడ్డకు అరుదైన గౌరవం దక్కనుంది.



ఎన్‌సీపీ–ఎన్డీయే మహాకూటమిలో సీనియర్ నాయకుడు, ప్రముఖ సామాజికవేత్త మద్దిశెట్టి సామేలుకు జాతీయ స్థాయిలో అత్యంత కీలకమైన బాధ్యతను అప్పగించేందుకు పార్టీ జాతీయ అధిష్టానం నిర్ణయం తీసుకున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.ఈ నెల 21వ తేదీన మహారాష్ట్ర రాజధాని ముంబైలో జరగనున్న ఉన్నత స్థాయి సమావేశంలో ఆయన కీలక బాధ్యతల స్వీకరణ ఉండనున్నట్లు తెలుస్తోంది. జాతీయ అధిష్టానం నుంచి అధికారిక ప్రకటన వెలువడిన వెంటనే ఈ విషయం స్పష్టతకు రానుంది. ప్రస్తుతం పార్టీ వర్గాల్లో ఈ అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతోంది.పార్టీ బలోపేతం కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం గత కొంత కాలంగా మద్దిశెట్టి సామేలు చేస్తున్న కృషికి గుర్తింపుగా ఈ కీలక బాధ్యత దక్కుతోందని పార్టీ శ్రేణులు భావిస్తున్నాయి. జాతీయ స్థాయిలో అప్పగించబోయే బాధ్యతతో పాటు, ప్రజలు కోరుకుంటున్న మరింత శక్తివంతమైన రాజకీయ బాధ్యతలను స్వీకరించేందుకు ఆయన సిద్ధమవుతున్నట్లు సమాచారం. ఈ పరిణామం అధికారికంగా వెలువడిన అనంతరం మద్దిశెట్టి సామేలు రాజకీయ ప్రస్థానంలో మరో సువర్ణాధ్యాయానికి నాంది పలకనుందని, తెలుగు రాష్ట్రాలతో పాటు జాతీయ స్థాయిలో ఆయన పాత్ర మరింత కీలకం కానుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

ఆసుపత్రి "మరుగుదొడ్లు" గబ్బు

వాష్ రూమ్స్ సరిగ్గా లేక ఇబ్బందులు

శాశ్వత పరిష్కారం అయ్యేనా?

పారిశుద్ధ్యాన్ని మరింత మెరుగుపరచాలి



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:సెప్టెంబర్ 18:(ప్రజా కలం న్యూస్) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రభుత్వ జనరల్ దవాఖాన సమస్యల వలయంగా మారింది. బయట నుంచి చూస్తే అందంగా కనిపిస్తున్నా లోపల మాత్రం వసతుల లేమితో కొట్టుమిట్టాడుతున్నది. దీంతో రోగులతోపాటు పేషెంట్లతో ఉండేవారు సైతం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రధానంగా ఈ ధర్మాస్పత్రికి నీళ్ల కొరత తీవ్రంగా ఉంది. అయితే ఈ సమస్యను కేవలం తాత్కాలిక పరిష్కారం చూపే చర్యలు చేపట్టకుండా శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని సందర్శకులు డిమాండ్ చేస్తున్నారు. నీటి వసతి సక్రమంగా లేక ఆసుపత్రిలో ఉండే మరుగుదొడ్లు గబ్బు కొడుతున్నాయి. నీటి కొరత కారణంగా అనేకమంది బయట నుండి నీళ్లను కొనుగోలు చేసుకోవాల్సిన పరిస్థితి వస్తుంది. లూజ్ వాటర్ తో లీటర్ కు ఐదు రూపాయలు వసూలు చేయడంతో ఆర్థిక భారం పడుతుంది. ఇదిలా ఉంటే ఆస్పత్రిలో ఎక్కడ పడితే అక్కడ కుక్కలు సంచరిస్తున్న పరిస్థితి నెలకొంది. ఈ కుక్కలు ఆవరణలో అటు ఇటు తిరుగుతుండడం వల్ల వైద్య సిబ్బందికి సందర్శకులకు అసౌకర్యంగా మారింది. పెద్ద ఆస్పత్రిలో ప్రధాన సమస్యలను పాలకులు పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు వేడుకుంటున్నారు.



నాగబాబును కలిసిన నరసరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు

నరసరావుపేట :ఏపీ గ్రీన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ చైర్మన్, ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్రబాబును నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు గురువారం హైదరాబాద్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నాగబాబును శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. రాష్ట్రాన్ని హరితాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై ఇరువురు నేతలు చర్చించారు. విజన్ 2047 లక్ష్యాలకు అనుగుణంగా పచ్చదనం, అటవీ విస్తీర్ణాన్ని పెంచేందుకు చేపట్టాల్సిన చర్యలపై ఎమ్మెల్యే అరవింద బాబు నాగబాబుతో చర్చించారు. పల్నాడు ప్రాంతంలో పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రత్యేక ప్రాజెక్టులు చేపట్టాలని కోరారు. నరసరావుపేట నియోజకవర్గంలో పచ్చదనం పెంపొందించేలా మొక్కల పెంపకం, ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం నరసరావుపేట నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్యక్షేత్రం కోటప్పకొండ శ్రీ త్రికోటేశ్వర స్వామివారిని దర్శించుకోవాలని నాగబాబును ఎమ్మెల్యే ఆహ్వానించారు. దీనికి నాగబాబు సానుకూలంగా స్పందించారని,ఈ నెలాఖరులో కోటప్పకొండ పర్యటనకు వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సమావేశంలో జనసేన ఆస్ట్రేలియా కన్వీనర్ మిరియాల రావితో పాటు ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఈనెల 20వ తేదీన ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశాన్ని జయప్రదం చేయండి

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు పిలుపు

నరసరావుపేట:ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా రాంబాబు నరసరావుపేటలోని ఏఐటిసి కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈనెల 20వ తేదీన ఏఐటియుసి కార్యాలయంలో ఉదయం 10 గంటలకి జిల్లా కౌన్సిల్ సమావేశం జరుగుతుందని ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏ ఐ టి యు సి రాష్ట్ర కార్యదర్శి మేడా హనుమంతు రావు పాల్గొంటారని అన్నారు. అదే విధంగా ఈ సమావేశంలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు అధిక ధరలు స్కీం సమస్యలు భవిష్యత్ కార్యక్రమం రూపొందించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపైన సమస్యల పైన పోరాటాలకి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

‘22(ఏ)’పై బీఆర్ఎస్‌ది దుష్ప్రచారం

- కోటి ఎకరాలు ఉన్నాయనడం అవాస్తవం.. సత్యం శ్రీరంగం



సంగారెడ్డి, సెప్టెంబరు 18
(ప్రజా కలం ప్రతినిధి)

‘22(ఏ)’ నిషేధిత జాబితా లో కోటి ఎకరాల భూమి ఉందంటూ బీఆర్ఎస్ నేతలు కేటీఆర్, హరీశ్‌రావు దుష్ప్రచారం చేస్తున్నారని టీపీసీసీ సీనియర్ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం ఆరోపించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ధరణి తీసుకొచ్చి 22(ఏ) జాబితాలో 22.93 లక్షల ఎకరాలను చేర్చారని ఆయన పేర్కొన్నా రు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ విస్తీర్ణాన్ని ఏడు లక్షల ఎకరాలకు తగ్గించామని, ప్రస్తుతం 3.75 లక్షల ఎకరాలు మా త్ర మే ఉన్నాయని తెలిపా రు. సంగారెడ్డిలో డీసీసీ అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డితో కలిసి శు క్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో సత్యం శ్రీరం గం మాట్లాడారు. 22(ఏ) భూముల సమస్యకు పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని చెప్పారు. 22(ఏ)లో ఉ న్న భూముల విషయంలో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా పరిష్కారం చూపే ప్రయత్నం జరుగు తోందన్నారు.

‘అసైన్డ్ భూములు దోచుకున్నారు’

బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ల పాలనలో ధరణిని అడ్డుపెట్టుకుని అసైన్డ్ భూములను ఆ పార్టీ నేతలు అక్రమంగా దక్కించుకున్నారని సత్యం శ్రీరంగం ఆరోపించారు. అడ్డగోలుగా పట్టాలు సృష్టించి బీఆర్ఎస్ నేతలు దోచుకున్న భూ ముల వివరాలను త్వరలో బయటపెడతామని చెప్పారు. కేసీఆర్, హరీశ్‌రావు, కేటీఆర్‌కు సంబంధించిన భూముల వివరాలను కూడా ప్రజల ముందుంచుతామని అన్నారు.

గత ప్రభుత్వ హయాంలో అన్ని వర్గాలకు అన్యాయం జరిగిందని విమర్శించారు. బిల్లులు రాక పలువురు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని పేర్కొన్నారు. రూ.లక్ష కోట్లతో కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని ఆరోపించారు. అప్పుల భారం ఉన్నప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేస్తూ ముందుకు సాగుతోందన్నారు.

దళితులను అవమానించారని ఆరోపణ

ఫామ్‌హౌస్ ముందు దప్పు కొట్టిన దళితులను అవమానించేలా అక్కడి రహదారులను పసుపు నీటితో శుద్ధి చేశారని సత్యం శ్రీరంగం ఆరోపించారు. స్పీకర్‌ను ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన ఘటనలను కూడా ఆయన ప్రస్తావించారు.

‘అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యం’

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 30 నెలల్లో ఇచ్చిన, ఇవ్వని హామీలను అమలు చేస్తోందని సత్యం శ్రీరంగం తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి కొత్త విధానాలను తీసుకొచ్చి అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తున్నారని చెప్పారు. హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. బీఆర్ఎస్‌తో బీజేపీ లోపాయికారీ ఒప్పందం చేసుకుందని ఆరోపించారు. ఈ కారణంగానే ఎనిమిది మంది బీజేపీ ఎంపీలు గెలిచారని విలేకరులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా పేర్కొన్నారు. సమావేశంలో టీపీసీసీ అధికార ప్రతినిధి తోపాజి అనంతకిషన్, కాంగ్రెస్ సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి చేర్యాల ఆంజనేయులు, సీడీసీ చైర్మన్ గడీల రామ్‌రెడ్డి, సీనియర్ నాయకులు రఘుగౌడ్, మునిపల్లి సత్యనారాయణ, కూన సంతోష్, పట్టణ అధ్యక్షుడు కిరణ్‌గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలనా దినోత్సవం ఘనంగా సరస్వతిగూడలో జెండా ఆవిష్కరణ

- సరస్వతిగూడ సర్పంచ్ కంబాలపల్లి గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి

-సరస్వతిగూడ గ్రామ పంచాయతీ వద్ద జెండా ఆవిష్కరణ

మహేశ్వరం, సెప్టెంబర్ 18,(ప్రజా కలం)

ప్రజా పాలనా దినోత్సవం సందర్భంగా సరస్వతిగూడ గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కంబాలపల్లి గిరిజ విష్ణువర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ గిరిజ గారు మాట్లాడుతూ నాటి నిజాం



పాలనలో పేద రైతుకు తన పొలంలో పండించిన పంటపై కూడా పూర్తి హక్కు ఉండేది కాదని, కూలీకి తన శ్రమకు తగిన కూలి దక్కేది కాదని గుర్తు చేశారు. ‘వెట్టిచాకిరి’ పేరుతో రోజులు, వారాల తరబడి బలవంతంగా పనులు చేయించేవారని, పెద్దల ఇళ్లకు నీళ్లు మోయడం, పొలాల్లో పని చేయడం, బరువులు మోయడం లాంటి పనులు చేయించి, ప్రతిఫలం అడిగే హక్కు కూడా లేకుండా చేసేవారని ఆవేదన వ్యక్తం చేశారు.పేదరికం, ఆకలి ఒకవైపు, దోపిడీ, అవమానం, అణచివేత మరోవైపు ఉన్న ఆ క్లిష్ట పరిస్థితుల్లో ఆ వెట్టిచాకిరీ సంకెళ్లను తెంచడానికి వేలాది మంది సామాన్య ప్రజలు తిరుగుబాటు చేశారని, ఎన్ని బెదిరింపులు, హింసలు ఎదురైనా వెనక్కి తగ్గకుండా తమ రక్తాన్ని ధారపోసి స్వేచ్ఛ కోసం పోరాడారని తెలిపారు. నేటి యువత గత చరిత్రను తెలుసుకోవాలని, మీ తాతలు, నానమ్మలు, అమ్మమ్మలను అడిగితే ఆనాటి కష్టాలు తెలుస్తాయని, ఆనాడు మన పూర్వీకులు పడ్డ బాధలను నేటి యువత తెలుసుకోకపోవడం బాధాకరమన్నారు. వారి త్యాగాలను మరచిపోవడం అంటే తరతరాల బాధలను మరచిపోవడమేనని, తెలంగాణ విముక్తి కోసం ప్రాణాలర్పించిన ప్రతి అమరవీరుడికి ఘన నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మూల హన్మంత్ రెడ్డి, ఉప సర్పంచ్ బుసరామోని భాస్కర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ కమిటీకి ఎన్నికల సందడి

- 15 స్థానాలకు అక్టోబరు 4న పోలింగ్..

24న నామినేషన్ల స్వీకరణ.

- జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్.

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబరు 18 (ప్రజా కలం ప్రతినిధి) :

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ (ఐఆర్‌సీఎస్) రాజన్న సిరిసిల్ల జిల్లా మేనేజింగ్ కమిటీ ఎన్నికలు అక్టోబరు 4న నిర్వహించనున్నట్లు జిల్లా ప్రెసిడెంట్, కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా కేంద్రంలోని జిల్లా సమాఖ్య భవనంలో ఎన్నికలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. మేనేజింగ్ కమిటీలో మొత్తం 15 మంది సభ్యులను ఎన్నుకోనున్నట్లు వెల్లడించారు. ఐఆర్‌సీఎస్‌లో సభ్యత్వం ఉన్నవారు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హులని తెలిపారు. ఈ నెల 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. 25న నామినేషన్ల పరిశీలన చేపట్టనున్నారు. 26న నామినేషన్ల ఉపసంహరణకు అవకాశం కల్పిస్తారు. అదే రోజు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.అక్టోబరు 4న ఉదయం 8 గంటల నుంచి ఎన్నికల ప్రక్రియ ప్రారంభమవుతుంది. సాయంత్రం 4 గంటలకు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటించనున్నట్లు వెల్లడించారు. ఎన్నికల అధికారిగా జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్ వ్యవహరించనున్నట్లు కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.



హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

- 18 మంది సాక్షుల వాంగ్మూలాలు.. శాస్త్రీయ ఆధారాలతో నేర నిరూపణ.

- రూ.10 వేల జరిమానా విధించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి.

- పోలీసుల సమర్థ దర్యాప్తు, ప్రాసిక్యూషన్ సమన్వయంతో తీర్పు.

వేములవాడ, సెప్టెంబరు 18
(ప్రజా కలం ప్రతినిధి) :

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు పడింది. పకడ్బందీ దర్యాప్తు, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలు, సాక్షుల వాంగ్మూలాలతో నేరాన్ని నిరూపించ డంతో జిల్లా ప్రధాన న్యాయస్థానం సంచలన తీర్పు వెలువరించింది, వేము లవాడ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఐదు సంవత్సరాల క్రితం జరిగిన హత్య కేసులో నిందితుడు రాజ్‌కుమార్‌కు జీవిత ఖైదుతో పాటు రూ.10 వేల జరిమానా విధిస్తూ జిల్లా ప్రధాన న్యాయ మూర్తి నీరజ శుక్రవారం తీర్పు వెల్లడిం చారు. వేములవాడ పట్టణంలోని గాంధీ నగర్‌కు చెందిన రాజ్‌కుమార్, శ్రీనివాస్ గౌడ్ మధ్య గతంలో వివాదాలు ఉండేవి ఈ క్రమంలో తరచూ గొడవలు జరిగేవి. ఐదు సంవత్సరాల క్రితం పనినిమిత్తం వెళ్తున్న శ్రీనివాస్‌గౌడ్‌పై రాజ్‌కుమార్ గొడ్డలితో దాడి చేయగా తీవ్ర గాయాలపాలైన శ్రీనివాస్‌గౌడ్ మృతి చెందాడు, మృతుడి భార్య పుడారి వసంత ఇచ్చిన ఫిర్యాదు మేరకు అప్పటి వేములవాడ సీఐ వెంకటేశ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు, ఆధారాలను



సేకరించి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. అనంతరం కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారు, కేసు విచారణలో భాగంగా 18 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టారు, శాస్త్రీయ, సాంకేతిక ఆధారాలతో పాటు సాక్షుల వాంగ్మూలాలను ప్రాసిక్యూషన్ సమర్పించింది. కేసు దర్యాప్తు, విచారణ ప్రక్రియను కోర్టు మానిటరింగ్ ఎస్ఐ శ్రవణ్‌యాదవ్ ఆధ్వర్యంలో కోర్టు కానిస్టేబుల్ మహేందర్, సీఎంఎస్ కానిస్టేబుల్ నవీన్ సమన్వయంతో కొనసాగించారు. ప్రాసిక్యూషన్ తరఫున అప్పటి పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీనివాస్, ప్రస్తుత పబ్లిక్ ప్రాసిక్యూటర్ రజనీకాంత్ వాదనలు వినిపించారు,సాక్షుల వాంగ్మూ లాలు,శాస్త్రీయ, సాంకేతిక ఆధారా లను పరిశీలించిన అనంతరం నింది తుడు రాజ్‌కుమార్ నేరానికి పాల్పడి నట్లు నిర్ధారించిన న్యాయస్థానం జీవిత ఖైదు తో పాటు రూ.10 వేల జరిమానా విధిం చింది.

నేరస్తులు శిక్ష నుంచి తప్పించుకోలేరు..!

నేరాలకు పాల్పడిన వారు చట్టం నుంచి తప్పించుకోలేరని జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే తెలిపారు. సమర్థవంతమైన దర్యాప్తు, పటిష్ఠమైన సాక్ష్యాధారాల సేకరణ, ప్రాసిక్యూషన్‌తో సమన్వయం ద్వారా నేరస్తులకు శిక్ష పడేలా పోలీసులు చర్యలు తీసుకుం టారని పేర్కొన్నారు. శిక్షల ద్వారా నేరాల నియంత్రణకు, సమాజంలో చట్టంపై విశ్వాసం పెంపొందించడానికి దోహదం అవుతుందని తెలిపారు ,కేసు ను పకడ్బందీగా దర్యాప్తు చేసి నింది తుడికి శిక్ష పడేలా కృషి చేసిన అప్పటి వేములవాడ సీఐ వెంకటేశ్, ప్రస్తుత సీఐ బి.వీరప్రసాద్, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు శ్రీనివాస్, రజనీకాంత్, కోర్టు మానిట రింగ్ ఎస్ఐ శ్రవణ్ యాదవ్, కోర్టు కానిస్టేబుల్ మహేందర్, సీఎంఎస్ కానిస్టేబుల్ నవీన్‌లను ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

లండన్‌లో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు లండన్‌లో ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు, శ్రేయోభిలాషులు కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు



తెలిపారు.ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలని, ప్రజల కోసం మరింత సేవ చేయాలని ఆకాంక్షించారు. ఆది శ్రీనివాస్ సంపూర్ణ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు కొనసాగాలని కోరుకున్నారు. లండన్‌లో నిర్వహించిన ఈ వేడుకల్లో అభిమానులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఆదికి మంత్రి పదవి ఇవ్వాలి

- రాజన్న ఆశీస్సులతో ఉన్నత పదవి దక్కాలి.

- మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు.

- విప్ ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకల్లో కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు.



వేములవాడ, సెప్టెంబరు 18
(ప్రజా కలం ప్రతినిధి) :

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు రాష్ట్ర మంత్రి వర్గంలో చోటు కల్పించాలని మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు కోరారు. శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆశీస్సులతో విప్ ఆది శ్రీనివాస్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు.విప్ ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్క రించుకుని శుక్రవారం వేములవాడ పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పుల్కం రాజు, కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి రాజన్న ఆలయానికి వెళ్లారు. భీమేశ్వరస్వామి సన్నిధిలో కోడె మొక్కు చెల్లించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. విప్ ఆది శ్రీనివాస్ పేరిట అర్చనలు చే యించారు అనంతరం ఆలయ ప్రాంగ ణంలో భక్తులు, నిరుపేదలు, బాటసారులకు పండ్లు పంపిణీ చేశారు. రూ.1,000 కోట్లతో అభివృద్ధి..

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం గడిచిన వెయ్యి రోజుల ప్రజాపాలనలో వేములవాడ నియోజకవర్గ అభివృద్ధికి సుమారు రూ.1,000 కోట్ల నిధులు తీసుకువచ్చినట్లు పుల్కం రాజు తెలిపారు. విద్య, వైద్య రంగాలతో పాటు వివిధ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఆది శ్రీనివాస్ నిరంతరం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

మంత్రి పదవి కోసం విజ్ఞప్తి..

విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రి పదవి దక్కితే వేములవాడ నియోజక వర్గంతో పాటు రాష్ట్రానికి మరింత ప్రయోజనం చేకూరుతుందని పుల్కం రాజు అన్నారు. ఆయన సేవలను గుర్తించి కాంగ్రెస్ అధిష్ఠానం, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్ర మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని కోరారు, విప్ ఆది శ్రీనివాస్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, ప్రజాసే వలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షించారు.



తెలంగాణ చౌక్‌లో కేక్ కటింగ్...

ఆలయంలో పూజలు, పండ్ల పంపిణీ అనంతరం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ చౌక్‌కు చేరుకు న్నారు. విప్ ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా భారీ కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఒకరికొకరు కేక్ తినిపించుకుని, మిఠాయిలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నాయకులు, కన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విప్ ఆది శ్రీనివాస్‌కు సీఎం రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు



రాజన్న సిరిసిల్ల జిల్లా సెప్టెంబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్‌లో శుక్రవారం ఆది శ్రీనివాస్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజా సేవలో మరింతగా కొనసాగుతూ రాష్ట్ర అభివృద్ధికి, ప్రజా పాలనకు ఆయన తన వంతు సేవలందించాలని ఆకాంక్షించారు. ఆది శ్రీనివాస్‌కు భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలిపారు.

48 కిలోమీటర్ల గుర్రపు డెక్క తొలగింపు పూడిక ప్రారంభం

భూదాన్ పోచంపల్లి సెప్టెంబర్ 18 (ప్రజా కలం)

పిల్లాయిపల్లి కాలువలో 48 కిలోమీటర్ల గుర్రపు డెక్క తొలగింపు పూడిక ప్రారంభ కార్యక్రమం శుక్రవారం రోజు ప్రారంభించారు. మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి, సహకారంతో సి ఎస్ ఆర్ నిధులు చౌటుప్పల్ డివిస్ లేబరేటరీస్ ఆర్థిక సహాయంతో బండరావిరాల పిలాయిపల్లి మొదలుకొని పెద్దగాపర్తి గ్రామం వరకు గుర్రపుడెక్కాకు, పూడిక పనులు ప్రారంభించారు.



ఈ పనులు నెల రోజులలో పూర్తి చేసి రైతులకు నీటిపారుదల సకాలంలో జరిగేటట్టు సుమారు 20 లక్షల నిధులతో జరిగే పనులకు 30 వేల ఎకరాలకు నీరు అందే విధంగా శ్రీకారం చుట్టారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ ఈఈ రాధాకృష్ణ,డిఈ కృష్ణారెడ్డి, డివిఎస్ కంపెనీ ప్రతినిధి గోపి,భూదాన్ పోచంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయ దేవేందర్,చౌటుప్పల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల ఇంద్రసేనారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు కళ్లెం రాఘవరెడ్డి సీనియర్ నాయకులు పాక మల్లేష్ యాదవ్,పిల్లాయిపల్లి సర్పంచ్ పెరుమాళ్ళ మాహా లక్ష్మి దానయ్య,సర్పంచుల సంఘం అధ్యక్షులు కాసుల అంజయ్య గౌడ్,సర్పంచులు భీమిడి ప్రదీప్ జీ, తూముకుంట చంద్రయ్య, కిసాన్ సెల్ పక్కిరు యాదిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు నల్ల నరేందర్ రెడ్డి,చిలకల సంతోష్ యాదవ్,చేగూరి ప్రభాకర్, తోట శీను, పడాల సతీష్ చారి,బద్దం రాజేశ్వర్,కంజర్ల గణేష్, భీరెడ్డి సందీప్ రెడ్డి, పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉచిత శిక్షణ.. ఉద్యోగ అవకాశాలు

భూదాన్ పోచంపల్లి సెప్టెంబర్ 18 (ప్రజా కలం)

గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణతో పాటు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు స్వామి రామానంద తీర్థ రూరల్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ చైర్మన్ ఎన్.కిషోర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్‌పోచంపల్లి మండలం జలాల్‌పూర్‌లోని సంస్థలో తెలంగాణ ప్రభుత్వ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్య యోజన (ణణఖ+ళీ) పథకం కింద శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. శిక్షణార్థులకు ఉచిత భోజనం, వసతి సౌకర్యాలు కల్పించడంతో పాటు శిక్షణ పూర్తయిన అనంతరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.

అందించే శిక్షణలు

అకౌంట్స్ ఎగ్జిక్యూటివ్ (ట్యాలీ ప్రైమ్) – 3 నెలలు –బీకాం ఉత్తీర్ణత
సోలార్ టెక్నీషియన్ –3 నెలలు– ఎస్ఎస్సీ ఉత్తీర్ణత
ఎలక్ట్రీషియన్ (గృహోపకరణాలు, మోటార్ వైండింగ్, హౌస్ వైరింగ్) – 3 నెలలు –ఎస్ఎస్సీ ఉత్తీర్ణత
ఆటోమొబైల్ –టూ వీలర్ సర్వీస్ టెక్నీషియన్ – 3 నెలలు – ఎస్ఎస్సీ ఉత్తీర్ణత
మొబైల్ టెక్నీషియన్ -- సీసీటీవీ ఇన్‌స్టాలేషన్ -- 4 నెలలు –ఎస్ఎస్సీ ఉత్తీర్ణత
కంప్యూటర్ హార్డ్‌వేర్ -- 3 నెలలు -- ఇంటర్ ఉత్తీర్ణత
డేటా ఎంట్రీ ఆపరేటర్ (డిజిటల్ మిత్ర) -- 3 నెలలు -- ఇంటర్ ఉత్తీర్ణత

23న హాజరు కావాలి .ఆసక్తి ఉన్న అభ్యర్థులు సెప్టెంబరు 23న జలాల్‌పూర్‌లోని సంస్థలో హాజరు కావాలని నిర్వాహకులు సూచించారు. ఒరిజినల్, జిరాక్స్ విద్యార్హత ధ్రువీకరణ పత్రాలు, ఆధార్, కుల ధ్రువీకరణ పత్రం, ఫొటోలు తీసుకురావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9133908000, 9133908111, 9133908222, 9948466111 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ఖైరతాబాద్ గణనాదున్ని దర్శించుకున్న బండి శ్రీరాములు గౌడ్

పీర్జాదిగూడ, సెప్టెంబర్ 18 (ప్రజాకలం న్యూస్)

ఖైరతాబాద్‌లో కొలువుదీరిన మహాగనాదున్ని మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్, బోడుప్పల్ సర్కిల్ పరిధిలోని పీర్జాదిగూడ 10వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బండి శ్రీరాములు గౌడ్ శుక్రవారం దర్శించుకున్నారు.ఈ సందర్భంగా మహాగణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులు పొందారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. వినాయక చవితి సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో ఖైరతాబాద్ మహాగణపతిని దర్శించుకుంటున్నారు.



బిఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు

పెండ్యాల పవన్ పెండ్యాల నవీన్ లను పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి

మహేశ్వరం, సెప్టెంబర్ 18,(ప్రజా కలం)

మహేశ్వరం మండలం నియోజకవర్గ శాసనసభ్యురాలు, మాజీ మంత్రి సబితా ఇంద్రా రెడ్డి సమక్షంలో ఘనంగా పార్టీ చేరిక కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో పెండ్యాల పవన్, పెండ్యాల నవీన్ బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారికి ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డి పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని, వచ్చే కాలంలో పార్టీ మరింత బలంగా ముందుకు వెళ్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ రవి నాయక్ , సిహెచ్ యాదయ్య, తుక్కుగూడ మాజీ కౌన్సిలర్ బాధవత్ రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



నూతన కార్యవర్గం పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలి

మేడిపల్లి నూతన కార్యవర్గాన్ని మరో ఐదుగురు సభ్యులతో కలిపి విస్తరణ

శుభాకాంక్షలు తెలిపిన తుంగతుర్తి రవి



మేడిపల్లి సెప్టెంబర్ 18(ప్రజాకలం న్యూస్)

మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ కమిటీ నూతన కార్యవర్గాన్ని నియమించిన జిల్లా డీసీసీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జల కాంతం లకు మేడిపల్లి డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఉపాధ్యక్షులు యాసారం మహేష్, పాషం రాజు, చెరుకు మహేష్ గౌడ్,యాసారం నాగేష్,కాటపాక కుమార్,ప్రధాన కార్యదర్శులు బోడిగే కృష్ణగౌడ్, ముదిగొండ రమేష్, సుభాష్ నాయక్, సుదర్శన్ రెడ్డి, సుక్క జయేందర్, దేశగోని శ్రీనివాస్ గౌడ్,కార్యదర్శులు రమణరెడ్డి,సింగం లక్ష్మణ్,కోడూరు రాజ్ కుమార్ రెడ్డి, బోల్గురి నాగరాజు, అడాల అమర్నాథ్, అధికార ప్రతినిధి కె.వెంకటేష్ గౌడ్, కోశాధికారి దుబ్బాక శ్రావణ్ గౌడ్,కార్యవర్గ సభ్యులు దేవ్‌సింగ్ నాయక్, మహేశ్వరప్ప, విట్టల్,శ్రీనివాస్ కుమార్ కె,సతీష్, ఎస్.సుధాకర్లకు తుంగతుర్తి రవి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.నూతనంగా బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరూ పార్టీ అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకుని కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయి నుంచి మరింత బలోపేతం చేయాలని తుంగతుర్తి రవి పిలుపునిచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తూ,కాంగ్రెస్ పార్టీ విధానాలు కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

నూతన కార్యవర్గం సమిష్టి కృషితో మేడిపల్లి డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలని ఆకాంక్షిస్తూ, నూతన బాధ్యతలు చేపట్టిన ప్రతి ఒక్కరికీ మరోసారి శుభాకాంక్షలు తెలిపారు.

క్రీడాస్ఫూర్తితో ప్రతిభకు పదును

70వ ఎస్‌జీఎఫ్ ఇంటర్‌స్కూల్ కరాటే టోర్నమెంట్ జిల్లా స్థాయి ఎంపికలు

పాల్గొన్న 492 మంది క్రీడాకారులు



హైదరాబాద్, సెప్టెంబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి)

విద్యార్థుల్లో క్రమశిక్షణ, శారీరక దృఢత్వం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో క్రీడలు కీలకపాత్ర పోషిస్తాయని పలువురు అతిథులు పేర్కొన్నారు. 70వ ఎస్‌జీఎఫ్ ఇంటర్‌స్కూల్ కరాటే టోర్నమెంట్--2026--27 జిల్లా స్థాయి ఎంపికలు హైదరాబాద్ మూసారాంబాగ్‌లోని సెయింట్ డొమినిక్స్ హైస్కూల్‌లో గురువారం విజయవంతంగా నిర్వహించారు. అండర్--14, అండర్--17 బాలురు, బాలికల విభాగాల్లో జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన 492 మంది క్రీడాకారులు పాల్గొని ప్రతిభను ప్రదర్శించారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పోటీల జిల్లా స్థాయి ఎంపికల బాధ్యతలను జీవీఆర్ కరాటే అకాడమీకి అప్పగిం చారు. అకాడమీ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డా. జి.ఎస్. గోపాల్‌రెడ్డి నాయకత్వంలో పోటీలు నిర్వహించారు.

క్రీడాకారులకు ప్రోత్సాహం

ప్రారంభోత్సవ కార్యక్రమానికి సైదాబాద్ మండల డిప్యూటీ డీఈఓ పోమియా నాయక్, సెయింట్ డొమినిక్స్ స్కూల్ డైరెక్టర్ అంకితారెడ్డి, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ సెక్రటరీ శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు క్రీడాకారులను అభినందించి, కరాటే వంటి క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తాయని వివరించారు. కార్యక్రమంలో సెక్షన్ సెక్రటరీ సాయికుమారి, టోర్నమెంట్ కన్వీనర్ శ్యామ్‌రావు తదితరులు నిర్వహణ బాధ్యతలు చేపట్టారు.

తదుపరి పోటీలకు అవకాశం

అండర్--14, అండర్--17 బాలురు, బాలికల విభాగాల్లో క్రీడాకారులు సాంకేతిక నైపుణ్యం, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతో పోటీపడ్డారు. ఈ పోటీలు జిల్లా స్థాయి ఎంపికలుగా నిర్వహించడంతో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు తదుపరి స్థాయి స్కూల్ గేమ్స్ పోటీల్లో పాల్గొనే అవకాశం లభించనుంది.

రెఫరీ కమిషన్ పర్యవేక్షణ

పోటీల రెఫరీ కమిషన్‌కు డబ్ల్యూకెఎఫ్ రెఫరీ కనకరాజు చీఫ్‌గా వ్యవహరించారు. ఆయన పర్యవేక్షణలో సీనియర్ మాస్టర్ రాజేశ్వరి చౌహాన్, ప్రవీణ్‌చారి తదితరులు పోటీల నిర్వహణలో కీలకపాత్ర పోషించారు.ఈ సందర్భంగా డా. జి.ఎస్. గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ కరాటే టోర్నమెంట్ ఎంపికల నిర్వహణ బాధ్యతను జీవీఆర్ కరాటే అకాడమీకి అప్పగించిన హైదరా బాద్ డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. 492 మంది క్రీడాకారుల భాగస్వామ్యంతో పోటీలు విజయవంతంగా ముగిశాయని, విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీయడానికి ఇవి దోహదపడతాయని పేర్కొన్నారు.

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కళ్యాంకర్ వరుణ్ కుమార్ నియామకం



రంగారెడ్డి జిల్లా, సెప్టెంబర్ 18,(ప్రజా కలం)

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శిగా కళ్యాంకర్ వరుణ్ కుమార్ నియమితులయ్యారు.రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్. కృష్ణయ్య (ఆర్. కృష్ణన్న) జాతీయ బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ రయాగ అరుణ్ కుమార్ సమక్షంలో ఈ నియామక పత్రాన్ని అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ యువజన విభాగం నాయకులు భాస్కర్ ఇతర రాష్ట్ర స్థాయి బీసీ నాయకులు పాల్గొని వరుణ్ కుమార్ కి శుభాకాంక్షలు తెలిపారు.బీసీల హక్కుల కోసం, యువత చైతన్యం కోసం నిరంతరం కృషి చేస్తానని ఈ సందర్భంగా వరుణ్ కుమార్ తెలిపారు. ఆయన నియామకం పట్ల పలువురు బీసీ సంఘం నాయకులు, యువజన నాయకులు హర్షం వ్యక్తం చేశారు.



రహదారిపై అక్రమ నిర్మాణాల తొలగింపు

అక్రమ కట్టడాలపై చర్యలు తప్పవు: డీసీ

ప్రజాకలం/కుత్బుల్లాపూర్ (ప్రతినిధి): సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్, కుత్బుల్లాపూర్ జోనల్ కమిషనర్ ఆదేశాల మేరకు గాజులరామారం సర్కిల్ పరిధిలోని సూరారం ప్రాంతంలో రహదారి ఆక్రమణలను టౌన్ ప్లానింగ్ అధికారులు శుక్రవారం తొలగించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి, రహదారిపై ఏర్పాటు చేసిన అక్రమ నిర్మాణాలను తొలగించారు.



సర్కిల్ పరిధిలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తీసుకుంటామని గాజులరామారం డిప్యూటీ కమిషనర్ యు.వెంకట్రాములు హెచ్చరించారు. రహదారులను ఆక్రమించి ప్రజలకు, వాహనదారులకు ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు.

ఆక్రమణల తొలగింపు కార్యక్రమాన్ని అసిస్టెంట్ సిటీ ప్లానర్ (ఏసీపీ) ఆర్.సుమిత్ర, టౌన్ ప్లానింగ్ సూపర్‌వైజర్ (టీపీఎస్) బి.సరిత సేన్ తమ సిబ్బందితో కలిసి పర్యవేక్షించారు. రహదారులపై అక్రమ నిర్మాణాలు, ఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు.

శ్రీ రుద్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ నవరాత్రి వేడుకలు

మల్కాజిగిరి సెప్టెంబర్ 18(ప్రజాకలం న్యూస్)

మల్కాజిగిరి చింతల్ బస్తీలో శ్రీ రుద్ర ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గణేష్ నవరాత్రి వేడుకల్లో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తులతో



కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని అన్నప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణేష్ నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో,ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని సూచించారు.భక్తులు, నిర్వాహకులు సమన్వయంతో పండుగను విజయవంతంగా నిర్వహించాలని కోరారు. ఈ కారూ బద్దం పరుషం రెడ్డి,జగదీష్ గౌడ్,సిక్క ప్రభాకర్ గౌడ్, చిన్న యాదవ్,రమేష్, ఉపేందర, సంధి, గారి నర్సింగ్ రావు, బాబురావు, జి కృష్ణ, బాలకృష్ణ, జంగారాజు, శ్రీకాంత్ యాదవ్, పిట్టల శ్రీనివాస్, ఉమాపతి, పి శ్రీనివాస్, సోమరాజు, గౌతమ్, రోహన్, కౌశల్ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానికులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

ములుగు జిల్లా బీజేవైఎం ఇంచార్జ్ గా -చింతల రాఘవేందర్ ముదిరాజ్ నియామకం - బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుందే ప్రకటన

మహేశ్వరం, సెప్టెంబర్ 18, (ప్రజా కలం)

భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం) రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన సంస్థాగత బలోపేతంలో భాగంగా జిల్లాల ఇంచార్జుల నియామకం చేపట్టారు. ఇందులో భాగంగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చింతల రాఘవేందర్ ముదిరాజ్ ని ములుగు జిల్లా ఇంచార్జ్ గా నియమిస్తూ బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుందే ఉత్తర్వులు జారీ చేశారు.ఈ సందర్భంగా చింతల రాఘవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు గణేష్ కుందేకి, రాష్ట్ర నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తన కర్తవ్యంగా.. ములుగు జిల్లాలో బీజేవైఎం శక్తిని గ్రామ స్థాయి వరకు బలోపేతం చేస్తానని,యువత సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని, “ఫీజు బకాయి – బీజేపీ లడాయి” లాంటి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా విస్తరిస్తానని, యువతను బీజేపీ వైపు ఆకర్షించేందుకు, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.





జగన్ కుటుంబానికి రూ.10 లక్షల ఆర్థిక సాయం

బీఆర్ఎస్ కార్యకర్తలు ఆత్మహత్యలకు పాల్పడొద్దు: కేటీఆర్

ఎండపల్లి, సెప్టెంబరు 18 (ప్రజా కలం ప్రతినిధి)

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యకు పాల్పడిన ఎండపల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సింహాచలం జగన్ కుటుంబానికి పార్టీ తరఫున రూ. 10 లక్షల ఆర్థిక సాయం అందించనున్నట్లు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. జగన్ మృతిపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కేటీఆర్‌ను కలిసి వివరాలను తెలియజేసి, ఆయన కుటుంబాన్ని ఆదుకోవాలని కోరారు. దీనిపై కేటీఆర్ వెంటనే స్పందిస్తూ.. ఎలాంటి పరిస్థితుల్లోనూ పార్టీ కార్యకర్తలు ఆత్మహత్యలకు పాల్పడవద్దని సూచించారు. జగన్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కుటుంబానికి రూ. 10 లక్షల ఆర్థిక సహాయం ప్రకటించారు. కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాటు బీఆర్ఎస్ మండల నాయకులు ఏలేటి కృష్ణారెడ్డి, గాజుల మల్లేశం, మారం జలందర్‌రెడ్డి, కల్వాల గంగాధర్‌రావు, ముత్యం బలరాంరెడ్డి, రాంచందర్‌గౌడ్, మాధవరావు, సందీప్, కల్వాల తేజ, దూస గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

బాలాపూర్ గణనాథుని దర్శనానికి సీఎం రేవంత్ రెడ్డికి ఆహ్వానించిన మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి


మహేశ్వరం, సెప్టెంబర్ 18,(ప్రజా కలం)

ప్రపంచ ప్రసిద్ధి గాంచిన బాలాపూర్ గణేష్ ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ఘనంగా ఆహ్వానించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి,



మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో బాలాపూర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ఈరోజు సీఎం ని మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. రాబోయే వినాయక ఉత్సవాలకు విచ్చేసి స్వామివారిని దర్శించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి , మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి, కమిటీ సభ్యులు సంరెడ్డి ప్రభాకర్ రెడ్డి, టేకుల శశిధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెట్టుబడులకు స్వర్గధామం
భారత్ ఫ్యూచర్ సిటీ



మహేశ్వరం, సెప్టెంబర్ 18,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

భారత్ ఫ్యూచర్ సిటీ పెట్టుబడులకు స్వర్గధామంగా మారిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.తాజాగా ఎస్ బి ఐ డేటా సెంటర్ ఏర్పాటుకు కందుకూరు మండలం మీర్ఖాన్ పేటలో 10 ఎకరాలు కేటాయించేందుకు తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి అంగీకరించారని తెలిపారు. ఇప్పటికే అమెజాన్, టి సి ఎస్ సహా పలు ఫార్చ్యూన్ కంపెనీలు, హాస్పిటాలిటీ ప్రాజెక్టులు భారీ డేటా సెంటర్ల ఏర్పాటుకు ముందుకు వచ్చాయని చెప్పారు.ఆర్ ఆర్ ఆర్ , 330 ఫీట్ల గ్రీన్ ఫీల్డ్ రోడ్డు, విమానాశ్రయ అనుసంధానంతో ఫ్యూచర్ సిటీ ముఖచిత్రం పూర్తిగా మారిపోయిందని అన్నారు. ఫ్యూచర్ సిటీలో పెట్టుబడులు పెట్టేందుకు ఫార్చ్యూన్ కంపెనీలతో పాటు జాతీయ, అంతర్జాతీయ ఎడ్యుకేషన్, మెడికల్ హబ్స్ క్యూ కడుతున్నాయని వెల్లడించారు.డిసెంబర్ 7 నుంచి 9 వరకు రెండో గ్లోబల్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించారని కె ఎల్ ఆర్ గుర్తు చేశారు. ఈ సమ్మిట్ కు ప్రపంచ దిగ్గజ ఐటీ కంపెనీలతో పాటు ప్రముఖ విద్య, వైద్య సంస్థలు హాజరవుతాయని తెలిపారు.స్టార్టప్, క్లౌడ్ కంపెనీలకు సైతం ఫ్యూచర్ సిటీ కేరాఫ్ అడ్రస్ గా మారనుందని, వచ్చే కంపెనీలకు మౌలిక వసతుల కల్పనలో ఎక్కడా రాజీ పడకుండా ఎఫ్ సి డి ఏ ద్వారా విద్యుత్, రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ వసతులకు పెద్దపీట వేస్తున్నామని అన్నారు.

యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించే స్కిల్ యూనివర్సిటీ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయని, త్వరలోనే పూర్తి కానున్నాయని చెప్పారు. మహేశ్వరం మండలం మొత్తాన్ని ఫ్యూచర్ సిటీలో విలీనం చేస్తే నియోజకవర్గం మరింత వేగంగా అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

కులం లేని రాజకీయాలు లేవు

రిజర్వేషన్ల కంటే మనిషిని మనిషిగా చూసే మానవత్వం కావాలి: ఈటల రాజేందర్



హైదరాబాద్,
సెప్టెంబరు 18 (ప్రజా కలం ప్రతినిధి):

దేశంలో కులం లేని రాజకీయాలు లేవని బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. శుక్రవారం తాజ్ డెక్కన్ హోటల్‌లో నిర్వహించిన 'పాలిటిక్స్ బియాండ్ క్యాస్ట్' రౌండ్‌టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలోని ప్రతి కులం ఏదో ఒక రాష్ట్రంలో రిజర్వేషన్ ప్రయోజనాలను పొందుతోందని తెలిపారు. అయితే సమాజానికి కావాల్సింది కేవలం రిజర్వేషన్లు కాదని, మనిషిని మనిషిగా చూసే మానవత్వమని పేర్కొన్నారు. ఒకే కులం దేశంలోని అన్ని రాష్ట్రాల్లో ఒకే సామాజిక పరిస్థితిలో ఉండదని ఈటల రాజేందర్ అన్నారు. రాజ్యాంగ స్ఫూర్తిని అర్థం చేసుకుని సమగ్రంగా అమలు చేసే నిబద్ధత కలిగిన నాయకత్వం ఉన్నప్పుడే రాజ్యాంగ లక్ష్యాలు పూర్తిస్థాయిలో అమలవుతాయని చెప్పారు.

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రిజర్వేషన్లను పరిమిత కాలానికే ఉద్దేశించినప్పటికీ, దాదాపు ఎనిమిది దశాబ్దాల తర్వాత కూడా ఏబీసీడీ వర్గీకరణ కోసం డిమాండ్ చేసే పరిస్థితి ఎందుకు వచ్చిందో ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. ఇది పురోగమనమా.. తిరోగమనమా అనే విషయాన్ని సమాజం పరిశీలించుకోవాలని సూచించారు. పాలకులు సమస్యలను పరిష్కరించే సామర్థ్యాన్ని కోల్పోయినప్పుడు కులతత్వం, మతతత్వం, ప్రాంతీయత వంటి అంశాలను రాజకీయ ఆయుధాలుగా ముందుకు తీసుకువస్తారనే విషయాన్ని దశాబ్దాల క్రితమే ఒక పత్రంలో పేర్కొన్నారని ఈటల రాజేందర్ తెలిపారు. పాలకులు ప్రజల కోసం మాత్రమే రాయితీలు ఇవ్వడం లేదని, అధికార పోరాటంలో భాగంగా తాయిలాలను ప్రకటిస్తారనే అభిప్రాయాన్ని కూడా ఆయన ప్రస్తావించారు. సమాజంలో మనిషిని మనిషిగా చూడలేని వివక్షాపూరిత ధోరణులు ఏదో ఒకరోజు అంతమవుతాయని, మార్పు కోసం ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని ఈటల రాజేందర్ పిలుపునిచ్చారు. సమాజం మరింత పురోగమించే దిశగా ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

బాధితుల కోణం నుంచే వివక్షను చూడాలి

ఇదే సమావేశంలో తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ దేశంలో ఎంతటి ఉన్నత స్థాయిలో ఉన్నవారైనా కుల వివక్షను పూర్తిగా తప్పించుకోలేకపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. కుల వివక్షను రెండు కోణాల్లో చూడాల్సి ఉంటుందని, ఒకటి వివక్షను ఎదుర్కొంటున్న బాధితుల కోణమైతే, మరొకటి సామాజికంగా ఆధిపత్య స్థానంలో ఉన్న వర్గాల కోణమని తెలిపారు.

వివక్ష సమస్య తీవ్రతను, దాని ప్రభావాన్ని అర్థం చేసుకోవాలంటే దానిని అనుభవిస్తున్న బాధితుల కోణం నుంచే చూడాల్సిన అవసరం ఉందని కవిత పేర్కొన్నారు. కుల ఆధారిత వివక్ష వ్యక్తుల సామాజిక, విద్యా, ఉద్యోగ, రాజకీయ అవకాశాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని అన్నారు. ఈ వివక్షను అధిగమించేందుకు సమాజంలో మార్పు తీసుకురావాల్సిన అవసరం ఉందని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలుకుల సంఘ నాయకులతోపాటు పలు పార్టీల నాయకులు, సామాజికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా శ్రీ శివ గంగ రాజరాజేశ్వరి ఆలయం

- భక్తుల సౌకర్యమే మా లక్ష్యం - ఆలయ చైర్మన్ అల్లే కుమార్
-శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయ అభివృద్ధికి నిరంతర కృషి



మహేశ్వరం సెప్టెంబర్ 18 (ప్రజా కలం):

భక్తుల కోరికలు తీర్చే కొంగు బంగారంగా మహేశ్వరం పరిధిలోని శ్రీ శివ గంగ రాజరాజేశ్వరి ఆలయం దినదినాభివృద్ధి చెందుతోందని, భక్తుల చల్లని చూపుతో, అమ్మవారి ఆశీస్సులతో ఆలయం అంచెలంచెలుగా ఎదుగుతోందని శ్రీ శివ గంగ రాజరాజేశ్వరి ఆలయ చైర్మన్ అల్లే కుమార్ అన్నారు.మహేశ్వరం మండలంలో ప్రసిద్ధి చెందిన శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయంలో గురువారం ఆలయ అభివృద్ధి పనులను చైర్మన్ అల్లే కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోరిన కోరికలు తీర్చే తల్లిగా, భక్తుల ఇంటి ఇలవేల్పుగా రాజరాజేశ్వరి అమ్మవారు పూజలందుకుంటున్నారని, అమ్మవారిని దర్శించుకుంటే సకల శుభాలు కలుగుతాయనే నమ్మకంతో నిత్యం వందలాది మంది భక్తులు ఆలయానికి తరలివస్తున్నారని అన్నారు. ఆలయానికి రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల సందడి దీనికి నిదర్శనమని తెలిపారు.

అమ్మవారి ఆలయానికి నూతన పెయింటింగ్ శోభ:

ఆలయ అభివృద్ధిలో భాగంగా అమ్మవారి ప్రధాన ఆలయానికి, ఆలయ ప్రాంగణానికి ఆకర్షణీయమైన రంగులతో పెయింటింగ్ పనులు చేపడుతున్నామని చైర్మన్ అల్లే కుమార్ వెల్లడించారు. గత కొంతకాలంగా వాతావరణ పరిస్థితుల వల్ల పెయింటింగ్ కొంత మసకబారడంతో, ఆలయానికి నూతన శోభ తీసుకువచ్చేందుకు నాణ్యమైన రంగులతో పెయింటింగ్ వేయిస్తున్నామని చెప్పారు. ఆలయ గోపురం, చుట్టూ ఉన్న ప్రహరీ గోడలు, లోపలి మండపాలకు సరికొత్త హంగులు అద్దుతున్నామని తెలిపారు.

భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట ఏర్పాట్లు:

భక్తులకు ఎప్పుడు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజురోజుకు పెరుగుతున్న నేపథ్యంలో క్యూ లైన్ల నిర్వహణ, తాగునీటి సౌకర్యం, భక్తులకు నీడ ఉండేలా షెడ్ల ఏర్పాటు, పారిశుధ్య నిర్వహణ, పార్కింగ్ సౌకర్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించామని అన్నారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, చిన్న పిల్లలతో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని, ఆలయ సిబ్బందికి ఇప్పటికే తగు సూచనలు జారీ చేశామని పేర్కొన్నారు. పండుగలు, ప్రత్యేక పర్వదినాల్లో భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు ఏర్పాట్లు చేస్తామని





తెలిపారు.

ఆలయ అభివృద్ధికి నిరంతర కృషి: శ్రీ శివ గంగ రాజరాజేశ్వరి ఆలయాన్ని రాష్ట్రంలోనే ఆదర్శ ఆలయంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని చైర్మన్ అల్లే కుమార్ అన్నారు. ఆలయ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నామని వెల్లడించారు. ఆలయ అభివృద్ధికి భక్తులు, దాతలు, గ్రామ పెద్దలు అందిస్తున్న సహకారం మరువలేనిదని, వారి సహకారంతోనే ఆలయం ఇంతగా అభివృద్ధి చెందుతోందని ఆయన కొనియాడారు. భక్తులంతా అమ్మవారిని దర్శించుకుని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

ధర్మారెడ్డిపల్లి రైల్వే బ్రిడ్జి కింద రోడ్డు మరమ్మతులు త్వరితగతిన పూర్తి చేయాలి

ప్రమాదాలు జరగకుండా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి: బీజేపీ నాయకులు

గజ్వేల్: 18సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్ నుంచి చేగుంట వెళ్లే ప్రధాన రహదారిలో ధర్మారెడ్డిపల్లి గ్రామ సమీపంలోని రైల్వే బ్రిడ్జి కింద దెబ్బతిన్న రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని భారతీయ జనతా పార్టీ నాయకులు డిమాండ్ చేశారు.రోడ్డుపై గుంతలు ఏర్పడి ఇసుప రాడ్లు బయటకు తేలడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు.బీజేపీ జిల్లా కార్యదర్శి ఎలికంటి సురేష్, మండల అధ్యక్షులు పంజాల అశోక్ గౌడ్ మాట్లాడుతూ. ఈ మార్గంలో ప్రతిరోజూ వందలాది మంది ప్రయాణిస్తుండగా, చేగుంట పరిసరాల్లోని స్క్రాప్ దుకాణాల కారణంగా భారీ వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉంటున్నాయని తెలిపారు.దీంతో రోడ్డు గుంత రోజురోజుకూ పెద్దదవుతోందని పేర్కొన్నారు.అధికారులు వెంటనే స్పందించి రోడ్డు మరమ్మతులు పూర్తయ్యే వరకు వాహనదారులను అప్రమత్తం చేసేందుకు సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు.ప్రజల సమస్యలను పరిష్కరించాల్సిన కాంగ్రెస్, బీఆర్ఎస్ నాయకులు పరస్పరం విమర్శలు చేసుకోవడం మానుకుని ప్రజా సమస్యలపై దృష్టి సారించాలని సూచించారు.రోడ్డు మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేయకపోతే బీజేపీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు వంజరి రాజు,మండల ప్రధాన కార్యదర్శులు ఇప్ప స్వామి,బారు అరవింద్,మండల ఉపాధ్యక్షులు శివమల్లు,శ్రీకాంత్ గౌడ్,బీజేవైఎం నాయకులు మహేష్ చారి,మండల నాయకులు రామస్వామి,మురాడి లక్ష్మణ్, శ్రీరామ్,నగేష్,శ్రీరామ రాజు, సోషల్ మీడియా నాయకులు మణికంఠ ముదిరాజ్,నాయకులు మల్లేశం, వెంకటేష్ రాజు,నవీన్ తదితరులు పాల్గొన్నారు.



Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com

ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కొలనుగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గొరికెల బీరప్ప, ఉప సర్పంచ్ బండ వేణు

మహేశ్వరం, సెప్టెంబర్ 18,(ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గం, కందుకూర్ మండల కేంద్రంలోని కొలనుగూడ గ్రామ పంచాయతీలో ఎంపీ నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి మంజూరు చేసిన రూ.



5 లక్షల నిధులతో ఈ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. కొలనుగూడ గ్రామ పంచాయతీ సర్పంచ్ గొరికెల బీరప్ప, ఉప సర్పంచ్ బండ వేణు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు కలిసి పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ గొరికెల బీరప్ప మాట్లాడుతూ గ్రామంలో సరైన రోడ్లు లేక వర్షాకాలంలో బురద, గుంతలతో విద్యార్థులు, మహిళలు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గ్రామ ప్రజల రవాణా కష్టాలు తీర్చేందుకు, మౌలిక వసతులు కల్పించేందుకు నాణ్యమైన రోడ్ల నిర్మాణానికే తొలి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పంచాయతీ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు బండ జగన్, రాసూరి కరణ్ జ్యోతి, ఆదరం వెంకటేష్, ఆదరం సుహాసిని, విలేజ్ సెక్రటరీ శ్రీనివాస్ చారి, గ్రామ పెద్దలు పోతురాజు యాదయ్య, సయ్యద్ నజీర్, సోమ గణేష్, వేల్పుల అంజయ్య, పోతురాజు లక్ష్మయ్య, వేల్పుల శ్రీనివాస్, బండ శంకరయ్య, ఆదర్ సామయ్య, వేల్పుల కలమ్మ, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

11వ వార్డులో ఎస్ఐఆర్-2026పై వార్డు సభ

అధికారులు, ప్రజల సమక్షంలో ఓటరు ఎన్యుమరేషన్ ప్రక్రియ

208వ బూత్‌లో ఎస్ఐఆర్-2026 ప్రక్రియ..

ధ్రువీకరణ పత్రాల పరిశీలన

గజ్వేల్:18 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డులో 208వ బూత్ పరిధిలో ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్-2026)లో భాగంగా శుక్రవారం



వార్డు సభ నిర్వహించారు. 11వ వార్డు కౌన్సిలర్ కొలిచేలిమి భవాని కర్ణాకర్ సమక్షంలో మున్సిపల్ అధికారులు,బీఎల్ఓలు ఓటరు ఎన్యుమరేషన్ ప్రక్రియను నిర్వహించారు. 208వ బూత్ పరిధిలో ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న ఓటర్ల సమర్పించిన సంబంధిత ధ్రువీకరణ పత్రాలను అధికారులు పరిశీలించారు. నోటీసులు అందుకున్న వారి వివరాలను నమోదు చేసి, పత్రాలను పరిశీలించిన అనంతరం సంబంధిత సమాచారాన్ని ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేశారు. ఈ ప్రక్రియను కౌన్సిలర్ కొలిచేలిమి భవాని కర్ణాకర్,లక...


బడా గణేశుడి సన్నిధిలో నీలం మధు

ప్రత్యేక పూజలు..

అన్నదానంలో పాల్గొన్న మెదక్ కాంగ్రెస్ ఇన్‌చార్జి..

పటాన్‌చేరు, సెప్టెంబర్ 18 (ప్రజా కలం) ప్రతినిధి

ఖైరతాబాద్‌లో కొలువుదీరిన బడా గణేశుడిని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి నీలం మధు ముదిరాజ్ శుక్రవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని ప్రార్థించారు. దర్శనం అనంతరం ఆలయ నిర్వాహకులు నీలం మధుకు తీర్థప్రసాదాలు అందించి వేద ఆశీర్వచనాలతో సత్కరించారు. ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులను ఆకర్షించే ఖైరతాబాద్ బడా గణేశుడు దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందిన మహా గణపతి అని నీలం మధు తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాలు భక్తి, ఐక్యత, సేవాభావానికి ప్రతీకగా నిలుస్తాయని, ప్రతి ఇంటా విఘ్నేశ్వరుడి కృపతో శాంతి, సౌభాగ్యం నెలకొనాలని ఆకాంక్షించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నీలం మధు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ గణేశ్ ఉత్సవ కమిటీ చైర్మన్ రాజ్‌కుమార్, వ్యవస్థాపకురాలు వీణ మాధురి, రాజశేఖర్, మొగోల్, రాజు, బాబుల్, సందీప్, రాకేష్, అభిషేక్, ఉత్సవ కమిటీ సభ్యులు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు..



వినాయక మండపాలను సందర్శించిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించుకోవాలి



సంగారెడ్డి, సెప్టెంబరు 18 (ప్రజా కలం ప్రతినిధి)

వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సంగారెడ్డి పట్టణంలోని పలు వినాయక మండపాలను ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గురువారం సందర్శించారు. ఆయా మండపాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఉత్సవ నిర్వాహకులను అభినందించారు. పట్టణంలోని 7వ వార్డు కల్వకుంట రోడ్డులో ఛత్రపతి యూత్ ఆధ్వర్యంలో నరేష్‌రావు ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని తొలుత ఎమ్మెల్యే సందర్శించారు. గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మండప నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. అనంతరం 9వ వార్డు గొల్లగూడెంలోని ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో లాడే బాలు నిర్వహిస్తున్న వినాయక మండపాన్ని సందర్శించి పూజలు చేశారు. నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువాతో ఘనంగా సన్మానించారు.

తదుపరి సండే మార్కెట్‌లో రుద్ర యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని చింత ప్రభాకర్ సందర్శించారు. ప్రత్యేక పూజలు నిర్వహించి ఉత్సవాల నిర్వహణ తీరును తెలుసుకున్నారు. నిర్వాహకులను అభినందించారు. అనంతరం రుద్ర యూత్ సభ్యులు ఎమ్మెల్యేను సన్మానించారు.

ఐక్యతతో ఉత్సవాలు నిర్వహించాలి

ఈ సందర్భంగా చింత ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజలంతా వినాయక చవితి వూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకోవాలని ఆకాంక్షించారు. యువత ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలను ఐక్యత, సోదరభావంతో నిర్వహించడం అభినందనీయమన్నారు. ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు.

కార్యక్రమాల్లో మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ ఎంపీటీసీ లాడే మల్లేశం, మాజీ కౌన్సిలర్ కసిని శ్రీకాంత్, సదాశివపేట పట్టణ అధ్యక్షుడు చీల మల్లన్న, మండల అధ్యక్షుడు చక్రపాణి, యువత నాయకులు శ్రవణ్‌రెడ్డి, మల్లేశం, వెంకటేష్, కాలనీ సభ్యులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

అడిషనల్ హెచ్ఆర్ఏ రికవరీ ఉపసంహరించాలి

- రెగ్యులర్ ఎంపీహెచ్ఏ(ఎఫ్)ల జీతాల నుంచి కోత విధించడం బాధాకరం

- ఏఎన్ఎంలపై అదనపు భారం మోపొద్దు

-యూనియన్ జిల్లా అధ్యక్షుడు కల్వ చక్రధర్



సిద్దిపేట జిల్లా ప్రతినిధి:18 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

రెగ్యులర్ ఎంపీహెచ్ఏ (ఎఫ్)లకు నిలిపివేసిన అడిషనల్ హౌస్ రెంట్ అలవెన్స్ (హెచ్ఆర్ఏ)ను కొనసాగించడంతో పాటు,ఇప్పటికే చెల్లించిన అడిషనల్ హెచ్ఆర్ఏ మొత్తాన్ని జీతాల నుంచి రికవరీ చేయాలన్న ఆదేశాలను ఉపసంహరించుకోవాలని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ (3194) సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు కల్వ చక్రధర్ ప్రభుత్వాన్ని కోరారు. సిద్దిపేట జిల్లా ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. జిల్లాలో పనిచేస్తున్న రెగ్యులర్ ఎంపీహెచ్ఏ (ఎఫ్)లకు అడిషనల్ హెచ్ఆర్ఏ నిలిపివేయడంతో పాటు,ఆ మొత్తాన్ని వారి జీతాల నుంచి రికవరీ చేయాలని ఎన్‌టీఓలకు ఆదేశాలు అందాయని తెలిపారు.ఇప్పటికే పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఏఎన్ఎంల జీతాల నుంచి హెచ్ఆర్ఏ మొత్తాన్ని రికవరీ చేయడం బాధాకరమన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సిద్దిపేట డీటీఓ, దుబ్బాక ఎస్‌టీఓలకు తగిన ఆదేశాలు జారీ చేసి రికవరీ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. ఈ సమస్యపై రాష్ట్ర కమిషనర్ ఆఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ సంగీత సత్యనారాయణను కలిసి వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. దీనిపై కమిషనర్ సానుకూలంగా స్పందించి, సమస్యపై చర్చించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చినట్లు చక్రధర్ వెల్లడించారు.అనంతరం గతంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో డీపీఓగా పనిచేసి ప్రస్తుతం ఎన్‌హెచ్ఎంలో ప్లానింగ్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తున్న జగన్నాథరెడ్డిని కలిసి సమస్యను వివరించి, పరిష్కారానికి సహకరించాలని కోరినట్లు తెలిపారు.ఈ సమావేశంలో యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్లగుర్ల శ్రీనివాస్‌రెడ్డి,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ భూంపల్లి రాజు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు కల్వ శోభ,గజ్వేల్ డివిజన్ ప్రధాన కార్యదర్శి దేవసాని వాసుదేవ్,పీఆర్ఓ సురేష్, ఉపాధ్యక్షుడు నాగేందర్‌రెడ్డి, యూనియన్ సభ్యులు పద్మలత,స్వర్ణ, పుష్పలత,అనసూయ, ధనలక్ష్మి,పుష్ప తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన వేడుకలకు సేవా స్ఫూర్తి

రక్తదానంతో రాచకొండ ప్రశాంత్‌కు శుభాకాంక్షలు

పీఆర్ యువసేన ఆధ్వర్యంలో ఘనంగా రక్తదాన శిబిరం

సేవా కార్యక్రమాలకు యువత ముందుకు రావాలి

గజ్వేల్: 18సెప్టెంబర్ (ప్రజా కలం ప్రతినిధి):

సిద్దిపేట జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు, రాచకొండ విద్యాసంస్థల అధినేత రాచకొండ ప్రశాంత్ జన్మదినాన్ని పురస్కరించుకుని పీఆర్ యువసేన ఆధ్వర్యంలో శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని పీవీ బ్లడ్ సెంటర్ (పీవీ నరసింహారావు మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్)లో రక్తదాన శిబిరం నిర్వహించారు.రాచకొండ ప్రశాంత్ జన్మదినం సందర్భంగా వర్గల్ శ్రీ సరస్వతి అమ్మవారి ఆలయం,నాచారం లక్ష్మీ నరసింహస్వామి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం నిర్వహించిన రక్తదాన శిబిరంలో పీఆర్ యువసేన సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. రక్తదానం ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేయగల సేవా కార్యక్రమమని,ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.రాచకొండ ప్రశాంత్ చేపడుతున్న సేవా కార్యక్రమాలకు



స్ఫూర్తిగా ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించినట్లు పీఆర్ యువసేన నాయకులు తెలిపారు. భవిష్యత్తులోనూ మరిన్ని సేవా కార్యక్రమాలను చేపడతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ యువసేన సభ్యులు,ఎన్ఎస్‌యూఐ నాయకులు శ్రావణ్,రవి,వంశీ, నాగరాజు,ప్రశాంత్, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

గణనాథునికి ప్రత్యేక పూజలు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 18, ప్రజా కలం ప్రతినిధి:

వినాయక నవరాత్రుల సందర్భంగా ఎల్లమ్మ బండ వినాయక భక్త బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సింగ్ యాదవ్. ఈ సందర్భంగా వినాయక భక్త బృందం నిర్వాహకులు నర్సింగ్ యాదవ్ ను సత్కరించారు. కార్యక్రమంలో వినాయక భక్త బృందం నిర్వాహకులు చిన్నాల శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, సంపత్, రవి, యాకయ్య గౌడ్, భవాని, శ్రీకాంత్ రాము, కృష్ణ, యూసుఫ్ తదితరులు పాల్గొన్నారు.



క్రీడాకారుల మధ్య ఘనంగా ఆది శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి) : రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే,జిల్లా కబడ్డీ అసోసియేషన్ చైర్మన్ ఆది శ్రీనివాస్ జన్మదినాన్ని పురస్కరించుకుని సిరిసిల్ల మినీ స్టేడియంలో జిల్లా కబడ్డీ అసోసియేషన్



ఆధ్వర్యంలో శుక్రవారం వేడుకలు ఘనంగా నిర్వహించారు. క్రీడాకారుల సమక్షంలో కేక్ కట్ చేసి ఆది శ్రీనివాస్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు, క్రీడాకారులు మాట్లాడుతూ విప్ ఆది శ్రీనివాస్‌కు సంపూర్ణ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఆయన మరింత ఉన్నతంగా కొనసాగాలని, క్రీడల అభివృద్ధికి ప్రత్యేకంగా కృషి చేస్తూ క్రీడాకారులను ప్రోత్సహించాలని కోరారు. జిల్లాలో ప్రతిభ కలిగిన క్రీడాకారులకు మెరుగైన అవకాశాలు, శిక్షణ, వసతులు అందేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. కబడ్డీతో పాటు ఇతర క్రీడలకు ప్రోత్సాహం లభిస్తే జిల్లా నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయిలో మరింత మంది క్రీడాకారులు రాణించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు.జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ముస్కు మల్లారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రటరీలు బాలు, ముస్తాఫా, సిరిసిల్ల మండల అధ్యక్షుడు బొడ్డు నారాయణ, మైలారం రాము, ఖేలో ఇండియా కోచ్ ప్రశాంత్‌తో పాటు పలువురు కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.

కుక్కల సమస్య పరిష్కరించాలని కమిషనర్‌కు వినతి

కుక్క కాటుతో ఇబ్బందిపడుతున్న సింది ప్రసాద్‌కు పరామర్శ

గజ్వేల్: 18 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):

గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని రెండో వార్డులో కుక్క కాటుకు గురై దాదాపు నెల రోజులుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న సింది ప్రసాద్‌ను



వార్డు కౌన్సిలర్ గోలి మమత సంతోష్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకు న్నారు.వార్డులో పెరుగుతున్న వీధికుక్కల బెదదను మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని కుక్కల నియంత్రణకు తక్షణ చర్యలు చేపట్టాలని కోరుతానని కౌన్సిలర్ తెలిపారు.ప్రజలు అప్రమత్తంగా ఉండాలని,చిన్నారులు ఒంటరిగా బయటకు వెళ్లకుండా తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కుక్కలు వెంటపడినప్పుడు వాటిని రెచ్చగొట్టకుండా ప్రశాంతంగా దూరంగా వెళ్లాలని,కుక్క కాటుకు గురైన వెంటనే వైద్యులను సంప్రదించాలని కోరారు.

గణేష్ నిమజ్జనంలో ప్రతి ఒక్కరూ తగు జాగ్రత్తలు తీసుకోవాలి

మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి

మెదక్ సెప్టెంబర్ 18(ప్రజాకలం ప్రతినిధి) గణేష్ నిమజ్జనం సందర్భంగా మండప నిర్వాహకులు, ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని మెదక్ రూరల్ సీఐ కృష్ణమూర్తి సూచించారు. మెదక్ రూరల్ పోలీస్ సర్కిల్ పరిధిలోని హవేలిఘనపూర్, పాపన్నపేట, కొల్చారం, మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ల పరిధిలోని మండలాల ప్రజలు పోలీసుల సూచనలను పాటించా లని అంతే కాకుండా గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసేందుకు ఊరేగింపుగా తీసుకెళ్లే సమయంలో విద్యుత్ తీగల విషయంలో అప్రమత్తంగా ఉండాలని వారు సూచించారు.



చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేసేటప్పుడు నీటి లోతు తెలియక ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వారు తెలిపారు. ముఖ్యంగా విద్యార్థులు, చిన్నారులు నిమజ్జన కార్యక్రమాలకు వెళ్లే సమయంలో తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీఐ సూచించారు. నిమజ్జనం సమయంలో ప్రమాదాలు జరగకుండా నిర్వాహకులు బాధ్యతగా వ్యవహరించాలని అలాగే డీజేలకు ఎలాంటి అనుమతి లేదని, సౌండ్ సిస్టమ్‌ను ఇతరులకు ఇబ్బంది కలగ కుండా ఉ పయోగించాలని నిమజ్జన కార్యక్రమాల్లో పోలీసుల సూచనలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సీఐ కృష్ణమూర్తి కోరారు.

ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి - రంగారావు

కూకట్ పల్లి, సెప్టెంబర్ 18, ప్రజా కలం ప్రతినిధి:
శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్ కమల ప్రసన్న నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఎస్ఐఆర్ నోటీసుల పంపిణీ ప్రక్రియను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు. ఈ సందర్భంగా బీఎల్ఓ మరియు బిఎల్ ఏ లను కలిసి నోటీసుల పంపిణీ, ఓటర్లకు అందుతున్న సమాచారం, పెండింగ్‌లో



ఉన్న నోటీసుల వివరాలు కావలసిన డాక్యుమెంట్ల గురుంచి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరుకు సరైన సమాచారం అందేలా చూడాలని, నోటీసులు అందుకున్న వారికి అవసరమైన మార్గదర్శకాలు ఇవ్వాలని అధికారులను కోరారు. అలాగే ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, నోటీసుల విషయంలో స్పష్టతతో కూడిన ప్రక్రియను కొనసాగించాలని సూచించారు. అర్హుడైన ప్రతి ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా, ఎస్ఐఆర్ ప్రక్రియ పారదర్శకంగా మరియు నిబంధనల ప్రకారం జరిగేలా అన్ని వర్గాలు సహకరించాలని రంగారావు కోరారు. ఈ కార్యక్రమంలో కమలప్రసన్న నగర్ కమిటీ మెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేసిన రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు

కొనసాగుతున్న రైస్ మిల్లర్ల నిరవధిక సమ్మె

గజ్వేల్: 18 సెప్టెంబర్ 2026 (ప్రజా కలం ప్రతినిధి):
రైస్ మిల్లర్లు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గజ్వేల్ రైస్ మిల్లర్స్ వెల్ఫేర్ అసోసియేషన్



ఆధ్వర్యంలో శుక్రవారం ఐటీసీ కార్యాలయంలో ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా గజ్వేల్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎన్.బి. ప్రభాకర్, బాల నారాయణ మాట్లాడుతూ మిల్లర్ల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడి వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. రైస్ మిల్లింగ్ రంగాన్ని నమ్ముకుని వేలాది కుటుంబాలు జీవిస్తున్నాయని, మిల్లర్ల సమస్యలతో పాటు ఈ రంగంపై ఆధారపడిన కార్మికులు, అనుబంధ వ్యాపార వర్గాలు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. రైస్ మిల్లర్ల నిరవధిక సమ్మె కొనసాగుతున్న నేపథ్యంలో ప్రభుత్వం స్పందించి చర్చలు జరిపి సమస్యలను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కోశాధికారి తోట చంద్రశేఖర్, సభ్యులు మల్యాల వెంకటేశం, బిక్కుమల్ల సంతోష్ కుమార్, సతీష్, బచ్చు నాగరాజు, శివ, ప్రవీణ్, రాచర్ల శ్రీనివాస్, నాగరాజ్, అశోక్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

చలో కొడంగల్‌కు గజ్వేల్ తెలంగాణ రక్షణ సేన శ్రేణులు

పాంచజన్య సంకల్ప సభను విజయవంతం చేయాలని పిలుపు

గజ్వేల్: సెప్టెంబర్ 18 (ప్రజా కలం ప్రతినిధి):
ఈనెల 20న కొడంగల్‌లో నిర్వహించనున్న పాంచజన్య సంకల్ప సభకు గజ్వేల్ నియోజకవర్గం నుంచి తెలంగాణ రక్షణ సేన శ్రేణులు భారీగా తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి. ఈ సందర్భంగా తెలంగాణ రక్షణ సేన గజ్వేల్ నియోజకవర్గ ఇన్‌చార్జి కొట్టాల యాదగిరి మాట్లాడుతూ.. బంగారు తెలంగాణ కాకుండా బహుజన తెలంగాణ సాధించాలనే లక్ష్యంతో కొత్త రాజకీయ పార్టీని స్థాపించి రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న కల్వకుంట్ల కవితకు అండగా ఉంటామని తెలిపారు.
బహుజన రాజ్యాధికారం సాధన కోసం తెలంగాణ రక్షణ సేన శ్రేణులు పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. పాంచజన్యంలో భాగంగా ఉచిత విద్య, ఉచిత వైద్యం, ఉపాధి, వ్యవసాయం, సామాజిక న్యాయం వంటి అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఇతర పార్టీలతో పోలిస్తే తెలంగాణ రక్షణ సేనలో సామాజిక న్యాయానికి ప్రాధాన్యం ఉందని, ఇప్పటివరకు ప్రకటించిన పదవుల్లో సామాజిక న్యాయం స్పష్టంగా కనిపిస్తోందని కొట్టాల యాదగిరి పేర్కొన్నారు. కొడంగల్‌లో జరిగే పాంచజన్య సంకల్ప సభకు గజ్వేల్ నియోజకవర్గ ప్రజలు, తెలంగాణ రక్షణ సేన కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ఎడ్ల నర్సింలు, పట్టణ యువజన అధ్యక్షులు కూరాకుల శ్రీకాంత్, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, లింగని రాజు, కనకరాజు, స్వామి, సాయి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



ఫామ్ హౌస్‌లో సగానికిపైగా స్వాధీనం ఖాయం?



మెదక్, హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో గత దశాబ్ద కాలంగా అత్యంత ఆసక్తికరమైన, అంతకుమించి రహస్యమైన కేంద్రం ఏదైనా ఉందంటే అది సిద్దిపేట జిల్లా ఎర్రవల్లిలోని కేసీఆర్ ఫామ్‌హౌస్. ప్రారంభంలో కొద్దిపాటి ఎకరాల విస్తీర్ణంలో, కేవలం రెండు అంతస్తుల సాధారణ గెస్ట్‌హౌస్‌తో మొదలైన ఈ వ్యవసాయ క్షేత్రం.. కాలక్రమేణా వేల మీటర్ల పొడవాటి ప్రహరీ గోడలు, పటిష్టమైన నిఘా వ్యవస్థ, అత్యాధునిక రాజభవన సముదాయాలతో ఒక అభేద్యమైన కోటలా రూపాంతరం చెందింది. పార్టీలో సీనియర్ మంత్రులు, ఎమ్మెల్యేలకు సైతం కేవలం ప్రవేశ ద్వారం వద్ద నిర్మించిన షెడ్డు వరకే అనుమతి ఉంటుంది. లోపల కనుచూపు మేరలో విస్తరించి ఉన్న ఆకుపచ్చని తోటలు, నిర్మాణాల లోగుట్టు సొంత పార్టీ శ్రేణులకు కూడా చిక్కేది కాదన్నది బహిరంగ సత్యం. పాలనా పగ్గాలు చేతిలో ఉన్నప్పుడు ఫామ్‌హౌస్ కేంద్రంగా సాగిన పాలన పై నిరంతరం ఎదురుదాడి చేసిన విపక్షాలకు, అది ఎప్పుడూ ఒక ఛేదించలేని రహస్య కేంద్రంగానే మిగిలిపోయింది.
ఈ సుదీర్ఘ మిస్టరీకి తెరదించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసెంబ్లీ సాక్షిగా విచారణాస్త్రం సంధించడంతో ఎర్రవల్లి కోట చుట్టూ ఉన్న పొగమంచు వీడబోతోంది. కేసీఆర్ వ్యవసాయ క్షేత్రం అసలు పరిమాణం ఎంత? అందులో కేసీఆర్ స్వయంగా కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేయించుకున్న భూమి ఎంత? కౌలు పేరిట చేజిక్కించుకున్నది ఎంత? బినామీల పేరిట చుట్టుపక్కల విస్తరించిన భూభాగం ఎంత? అన్న లెక్కలు తేల్చేందుకు ప్రభుత్వం రంగంలోకి దిగింది. ఫామ్‌హౌస్ పరిధి సుమారు 700 ఎకరాలకు పైగా విస్తరించి ఉందని, అందులోనే ఏకంగా 340 నుంచి 388 ఎకరాల మేర అసైన్డ్, ప్రభుత్వ భూమి కలిసిపోయి ఉందన్న రేవంత్ ఆరోపణలతో అధికార యంత్రాంగం సమగ్ర భూ సర్వేకు నడుం బిగించింది. జిల్లా కలెక్టర్, రెవెన్యూ విభాగాలకు 30 రోజుల స్పష్టమైన డెడ్‌లైన్ విధించడం ఈ విచారణ తీవ్రతను స్పష్టం చేస్తోంది. ఇది కేవలం ఒక రాజకీయ నాయకుడి ఆస్తిపాస్తుల పరిశీలన మాత్రమే కాదు. ల్యాండ్ సీలింగ్ చట్టం, ధరణి పోర్టల్ సమగ్రతపై జరుగుతున్న అతిపెద్ద న్యాయ-పరిపాలనా పరీక్ష. తెలంగాణ అగ్రికల్చర్ ల్యాండ్ సీలింగ్ చట్టం ప్రకారం ఒక కుటుంబ యూనిట్‌కు గరిష్ట పరిమితి ఉండగా, కేసీఆర్ కుటుంబం అధికారికంగానే దాదాపు 439 ఎకరాలను ఎలా కలిగి ఉందన్న సాంకేతిక చిక్కును కాంగ్రెస్ ప్రభుత్వం లేవనెత్తుతోంది.
అంతేకాకుండా, గత ప్రభుత్వ హయాంలో ధరణి ద్వారా రికార్డులను నిషేధిత జాబితా నుంచి తొలగించారా? స్థానిక రైతుల వద్ద నుంచి తీసుకున్న భూములకు చట్టబద్ధమైన బదలాయింపులు జరిగాయా? లేక అధికార బలాన్ని అడ్డం పెట్టుకుని హద్దులు విస్తరించారా? అనే అంశాలపై డ్రోన్ సర్వేలు, పాత పహాణీల రికార్డులు పరిశీలిస్తే విస్తుపోయే వాస్తవాలు వెలుగుచూసే అవకాశముంది. ఒకవేళ విచారణలో ప్రభుత్వ, అసైన్డ్ భూముల ఆక్రమణ నిజమని తేలితే, వాటిని వెంటనే స్వాధీనం చేసుకుని దళిత, పేద వర్గాలకు పంచుతామన్న ప్రభుత్వ ప్రకటన బీఆర్ఎస్ అధినేతను ఆత్మరక్షణలోకి నెడుతుంది.
ఇన్నాళ్లూ ప్రగతిశీల వ్యవసాయం, ఆధునిక సేద్యం పేరుతో ప్రచారం చేసుకున్న మోడల్ ఫామ్‌హౌస్ వెనుక అసలు కథ ఏమిటన్నది ఇప్పుడు అధికారిక డాక్యుమెంట్ల సాక్షిగా బట్టబయలు కానుంది.
రేవంత్ ప్రభుత్వం వేసిన ఈ దూకుడు అడుగుతో, దశాబ్ద కాలంగా ఎవరికీ అంతుచిక్కని కేసీఆర్ ఫామ్‌హౌస్ రహస్యాలు ప్రజాక్షేత్రంలో బట్టబయలయ్యే ఘట్టం సమీపించినట్లే కనిపిస్తోంది.

తిరగబడ్డ గులాబీ వ్యూహం

హైదరాబాద్ : తెలంగాణ శాసనసభ వద్ద బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు జరిపిన నిరసన, ఆ తదనంతరం జరిగిన ఘర్షణల వ్యవహారం రాష్ట్ర రాజకీయాల్లో ఊహించని మలుపులు తిరుగుతోంది. చట్టసభల ప్రాంగణంలో ఆందోళనను తీవ్రంగా పరిగణించి, ప్రతిపక్షంపై రాజకీయ మైలేజ్ సాధించాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం దూకుడుగా ముందుకు సాగింది. బీఆర్ఎస్ అగ్రనేతలపై కఠిన చట్టాల కింద కేసులు నమోదు చేయడం, చివరికి మాజీ మంత్రి కేటీఆర్ పిఏ మహేందర్ రెడ్డి, పీఆర్వో మహేష్‌లను సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో విచారణ పేరుతో గంటల తరబడి హాజరుపరచడం వరకు వ్యవహారాన్ని తీసుకెళ్లారు. అయితే, ఈ పరిణామాలను విశ్లేషిస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతటి రాజకీయ ప్రయోజనాన్ని ఆశించిందో, అంతకంటే ఎక్కువ రాజకీయ ప్రతికూలతలను ఎదుర్కొనే ప్రమాదంలో పడిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ప్రజాప్రతినిధులపై నమోదు చేసిన తీవ్రమైన కేసులు, అలాగే విచారణ ప్రక్రియ శృతిమించడం కాంగ్రెస్‌కు ఇబ్బందికరంగా మారింది. బీఆర్ఎస్ నేతలను చట్టబద్ధంగా కట్టడి చేయాలనే ఉద్దేశం వ్యూహాత్మకమే అయినప్పటికీ, కక్షసాధింపు చర్యల స్థాయికి వ్యవహారాన్ని తీసుకెళ్లారనే భావన ప్రజల్లోకి వెళ్తోంది. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ సిబ్బందిని విచారిస్తున్న సమయంలో కొందరు వ్యక్తులు ప్రవేశించి గొడవ పడటానికి యత్నించారనే వార్తలు కలకలం రేపాయి. పోలీస్ స్టేషన్ లోపలే కస్టడీలో ఉన్నవారిపై దాడికి ప్రయత్నించడం విచారకరం, రాష్ట్రంలో శాంతిభద్రతలు క్షీణించాయి అని కేటీఆర్ విమర్శించడంతో బీఆర్ఎస్ దీన్ని బలమైన పొలిటికల్ డిఫెన్స్ అస్త్రంగా మార్చుకోగలిగింది. విచారణాధికారులు, శాంతిభద్రతల యంత్రాంగం వైఫల్యం అని బీఆర్ఎస్ ప్రతిదాడి చేస్తోంటే, పోలీసు శాఖ మాత్రం దాడి ఆరోపణలను ఖండించి సీసీటీవీ ఆధారాలను తెరపైకి తెచ్చింది. అయినప్పటికీ, ప్రభుత్వం తమను వేధిస్తోందని చూపించే అవకాశం బీఆర్ఎస్‌కు దొరికింది. కేవలం ఒక నిరసన ఘర్షణను రాజకీయంగా వినాశకరమైన నేరం గా చిత్రీకరించబోయి, బీఆర్ఎస్ స్థానిక శ్రేణులకు సరికొత్త కసిని, సానుభూతిని కాంగ్రెస్ నాయకత్వమే అందించినట్లయింది. ప్రతిపక్షాన్ని ఇరకాటంలో పెట్టాలనుకున్న ప్రభుత్వం, తానే సెల్ఫ్ గోల్ వేసుకుని ఆత్మరక్షణలో పడాల్సి వచ్చింది. రాజకీయాల్లో అతిగా స్పందించడం ఉద్రిక్తతలను మరింత పెంచుతుంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కేసులో సిట్ విచారణలు, సీన్ రీ-కన్‌స్ట్రక్షన్ వంటి విజువల్స్ ద్వారా మీడియాలో మైలేజ్ సాధించవచ్చని భావించినా, అది కాస్తా వికటించి ప్రజాప్రతినిధుల సిబ్బందిని లక్ష్యంగా చేసుకున్నారనే అభిప్రాయానికి దారితీసింది. శాంతిభద్రతల నిర్వహణలో తమ బలాన్ని నిరూపించుకోవాల్సిన ప్రభుత్వం, ప్రతిపక్షాలకు మైలేజ్ ఇచ్చేలా ప్రవర్తించడం వ్యూహాత్మక లోపంగా కనిపిస్తోంది. అసెంబ్లీ ఘటనను ఆసరాగా చేసుకుని ప్రతిపక్షం నోళ్లు మూయించాలనే కాంగ్రెస్ ప్రయత్నం, బీఆర్ఎస్‌కు తమ క్యాడర్‌ను తిరిగి సమీకరించుకోవడానికి ఒక మంచి అవకాశాన్ని ఇచ్చింది.

అమెరికాలో హైదరాబాద్ యువకుడు మృతి

లోవెల్ : అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన హైదరాబాద్కు చెందిన ఓ యువకుడు అనూహ్య పరిస్థితుల్లో మృతి చెందడం కుటుంబ సభ్యులు, బంధువులను తీవ్ర విషాదంలో ముంచింది. మసాచుసెట్స్ రాష్ట్రంలోని లోవెల్ నగరంలో ఈ నెల 14న సంతోష్నగర్కు చెందిన మహమ్మద్ జాబేర్ హుస్సేన్ (27) మృతి చెందాడు. ఉన్నత విద్యను పూర్తిచేసుకుని అమెరికాలోనే ఉద్యోగం చేస్తున్న జాబేర్ భవిష్యత్తుపై ఎన్నో ఆశలు పెట్టుకున్న సమయంలో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. ముఖ్యంగా ఆగస్టులోనే టెక్సాస్లో వివాహం జరగడం, ఆ తర్వాత కొద్దిరోజులకే ఆయన మృతి చెందడంతో కుటుంబ సభ్యులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సంతోష్నగర్కు చెందిన జాబేర్ హుస్సేన్ విద్యాభ్యాసంలో మంచి ప్రతిభకనబరిచారు. సివిల్ ఇంజినీరింగ్ లో ఉన్నత విద్యను అభ్యసించాలనే లక్ష్యంతో 2021లో అమెరికా వెళ్లారు. మాస్టర్స్ డిగ్రీ కోసం అమెరికాలో అడుగుపెట్టిన ఆయన తొలుత కనెక్టికట్లోని విద్యాసంస్థలో చదువును కొనసాగించారు. అక్కడ తన మాస్టర్స్ డిగ్రీని పూర్తి చేసిన అనంతరం ఉద్యోగ అవకాశాల కోసం ప్రయత్నించారు. అనంతరం మసాచుసెట్స్ రాష్ట్రంలోని లోవెల్ నగరంలో ఉద్యోగంలో చేరారు. చదువుతో పాటు వృత్తిపరంగా కూడా స్థిరపడేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ఆయన జీవితం అనూహ్యంగా విషాదాంతమైంది.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

తెలకపల్లి :సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమ ని ఎమ్మెల్సీ కూచకుళ్ల దా మోదర్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండలంలోని లక్నారంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినతర్వాత కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్రామాల్లో మౌలిక వసతులు మెరుగుపరచడంవంటి అనేక అభివృద్ధి పనులు చేశామని తెలిపారు. కార్యక్రమంలోతహసీల్దార్ విజయకుమార్, మాజీ ఎంపీపీ బండ పర్వతాలు, సింగిల్ విండో చైర్మన్ భాస్కర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

పీచే మూడ్‌లో రెబల్ గులాబీలు



హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో ఫిరాయింపుల అంశం హాట్ టాపిక్ గా ఉన్న సంగతి తెలిసిందే. అయితే ఈ అంశంపై బీఆర్ఎస్ అధిష్టానానికి సొంత కేడర్ నుంచే తీవ్రమైన వ్యతిరేకత ఎదురవుతోంది. గతంలో పార్టీ మారిన కొందరు ఎమ్మెల్యేలు తిరిగి గులాబీ గూటికి చేరుకునేందుకు ప్రయత్నిస్తుండగా, క్షేత్రస్థాయిలో ఉండే స్థానిక బీఆర్ఎస్ నాయకులు మాత్రం వారి రాకను బలంగా అడ్డుకుంటున్నారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు తమను వదిలి వెళ్లిన నాయకులకు మళ్లీ రెడ్ కార్పెట్ వేయడంపై కేడర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. కాంగ్రెస్ పార్టీలో చేరిన కొందరు ఎమ్మెల్యేలకు అక్కడ పరిస్థితులు సరిపడకపోవడంతో, వారు మళ్లీ బీఆర్ఎస్ అధిష్టానంతో సంప్రదింపులు జరుపుతున్నారు. ఇందులో భాగంగానే పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి జూలై 2024లో కాంగ్రెస్‌లో చేరినప్పటికీ, ఇటీవల కేసీఆర్ ఫామ్‌హౌస్‌లో జరిగిన బీఆర్ఎస్ఎల్పీ సమావేశానికి హాజరై అందరినీ ఆశ్చర్యపరిచారు. అంతేకాకుండా కేసీఆర్‌ను తాను మోసం చేయలేనని, తనకు అన్నం పెట్టిన వ్యక్తిని మరిచిపోలేనని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి కూడా భావోద్వేగ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అసెంబ్లీ మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాస్ రెడ్డి సైతం కేసీఆర్‌కు మద్దతుగా మాట్లాడటం, గత నెల జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశంలో కన్నీటి పర్యంతం కావడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. ఈ పరిణామాలపై పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమాలోచనలు జరుపుతున్నారు. పార్టీలోకి తిరిగి వస్తామంటున్న నేతలపై ఆయా నియోజకవర్గాల్లోని స్థానిక శ్రేణుల అభిప్రాయాలు తీసుకోవాలని అధిష్టానం భావించింది. ఇందులో భాగంగా పార్టీ కోసం మొదటి నుంచి కష్టపడిన కార్యకర్తలు, స్థానిక నాయకులతో ప్రత్యేకంగా చర్చిస్తున్నారు. అయితే ఫిరాయింపుదారులను పార్టీలోకి ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తీసుకోవద్దని మెజారిటీ స్థానిక నాయకులు తెగేసి చెబుతున్నారు. పార్టీని నమ్ముకుని ఉన్న క్యాడర్‌ను కాదని, అవకాశవాద రాజకీయాలు చేసిన వారికి మళ్లీ ప్రాధాన్యత ఇస్తే సంస్థాగతంగా తీవ్ర నష్టం జరుగుతుందని స్థానిక నాయకులు హెచ్చరిస్తున్నారు. ఫిరాయించిన ఎమ్మెల్యేలను చేర్చుకోవడానికి బదులుగా, నియోజకవర్గాల్లో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించాలని, కొత్త వాళ్లను తయారు చేయాలని వారు అధిష్టానానికి గట్టిగా సూచిస్తున్నారు. ఒకవైపు నేతల రాకకోసం కొందరు ప్రయత్నిస్తుంటే, మరోవైపు క్షేత్రస్థాయి నేతల వ్యతిరేకత కారణంగా బీఆర్ఎస్ అధిష్టానం ఆచితూచి అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.

మల్లారెడ్డి కుటుంబానికి పార్టీలోనే బిగ్ షాక్:

ప్రీతిరెడ్డి ఫ్లెక్సీల చించివేత

హైదరాబాద్ : మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత చామకూర మల్లారెడ్డి కోడలు డాక్టర్ ప్రీతిరెడ్డి పుట్టినరోజు సందర్భంగా మేడ్చల్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు స్థానిక బీఆర్ఎస్ పార్టీలో తీవ్ర దుమారాన్ని రేపుతున్నాయి. పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘిస్తూ కేసీఆర్, కేటీఆర్ ఫొటోలు లేకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన గులాబీ శ్రేణులు, పలు ప్రాంతాల్లో వాటిని చించివేసి నిరసన తెలిపారు. ఐడీపీఎల్, సుచిత్ర ప్రధాన రహదారుల వెంట ప్రీతిరెడ్డి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో పార్టీ అధినేత కేసీఆర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌లతో పాటు స్థానిక ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు చిత్రాలను విస్మరించడం వివాదానికి కేంద్రబిందువైంది. పార్టీ అగ్రనాయకులను పక్కనబెట్టి కేవలం మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డి చిత్రాలను మాత్రమే ఫ్లెక్సీలలో ముద్రించడాన్ని స్థానిక బీఆర్ఎస్ శ్రేణులు తీవ్రంగా తప్పుబట్టాయి. మల్లారెడ్డి కేవలం స్వప్రయోజనాల కోసమే రాజకీయాలు చేస్తున్నారని, అధిష్టానాన్ని బేఖాతరు చేస్తున్నారని ఆరోపిస్తూ కార్యకర్తలు ఫ్లెక్సీలను చించివేశారు. భవిష్యత్తులోనూ ఇలాగే ప్రవర్తిస్తే తీవ్ర పరిణామాలు ఉంటాయని మల్లారెడ్డి కుటుంబాన్ని హెచ్చరించారు. ఈ పరిణామంపై ప్రీతిరెడ్డి అభిమానులు, మద్దతుదారులు మండిపడ్డారు. పుట్టినరోజు సందర్భంగా అభిమానులు వ్యక్తిగతంగా ఏర్పాటు చేసిన శుభాకాంక్షల ఫ్లెక్సీలకు, పార్టీ రాజకీయాలకు ముడిపెట్టి గొడవ చేయడం సరైంది కాదని వారు ప్రశ్నిస్తున్నారు. గత కొంతకాలంగా మేడ్చల్, మల్కాజిగిరి పరిధిలో మల్లారెడ్డి వర్గానికి, స్థానిక బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులకు మధ్య నడుస్తున్న అంతర్గత విభేదాలు ఈ ఫ్లెక్సీల గొడవతో మరోసారి బహిర్గతమయ్యాయి.

నెరవేరనున్న దశాబ్దాల నాటి కల..

నిజామాబాద్ పట్టణం చుట్టూ రూ.2500 కోట్లతో ఔటర్ రింగు రోడ్డు..!

నిజామాబాద్ : నిజామాబాద్ నగరంలో ట్రాఫిక్ సమస్యలకు శాశ్వత పరిష్కారంగా భావిస్తున్న ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ ప్రతిపాదనకు మళ్లీ జీవం పోసుకుంది. ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ చొరవతో ఆర్‌అండ్‌బీ అధికారులు తాజా అంచనాలు, భూసేకరణపై కసరత్తు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు అందుబాటు లోకి వస్తే జాతీయ రహదారి-44 అనుసంధానం మెరుగై.. భారీ వాహనాల దారిమళ్లింపు ద్వారా నగరంలో రద్దీ తగ్గడంతో పాటు రవాణా, పారిశ్రామికాభివృద్ధి వేగవంతం అవుతుందని అధికారులు భావిస్తున్నారు. నిజామాబాద్ నగరవాసుల దశాబ్దాల కల అయిన ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు ప్రతిపాదనకు మళ్లీ కదలిక వచ్చింది. తాజాగా.. నగరపాలక సమీక్ష సమావేశంలో టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ సూచనలతో రోడ్లు, భవనాల శాఖ అధికారులు తాజా అంచనాలు, భూసేకరణ వివరాలను సిద్ధం చేసే పనిలో నిమగ్నమయ్యారు. ఉమ్మడి ఏపీలో అప్పటి సీఎం వైఎస్సార్ హయాంలో తెరపైకి వచ్చిన ఈ ప్రాజెక్టు రూపుదిద్దుకుంటే ఎన్‌హెచ్-44తో అనుసంధానం ఏర్పడి, నగరంలో ట్రాఫిక్ ఒత్తిడి తగ్గడంతో పాటు పారిశ్రామిక, రవాణా రంగాలకు ఊతం లభిస్తుందని ఇందూరు ప్రజలు కోరుకుంటు న్నారు. వైఎస్సార్ ప్రభుత్వ హయాంలో ఈ ప్రతిపాదన తొలిసారి తెరపైకి వచ్చి అంచనాలు రూపొందించినప్పటికీ.. ఆ తర్వాత ఆశించిన స్థాయిలో పురోగతి నోచుకోలేదు. నగరంలో అసంపూర్తిగా ఉన్న బైపాస్ రోడ్డు, శివారు మాధవనగర్ వద్ద ఆర్వోబీ పనుల జాప్యం నేపథ్యంలో ఓఆర్ఆర్ అంశంపై జిల్లాలో తరచూ రాజకీయ చర్చలు జరుగుతున్నా కార్యరూపం దాల్చలేదు. ఈ రింగ్ రోడ్డు ప్రాజెక్టు సాకారమైతే కామారెడ్డి, హైదరాబాద్ వైపు వెళ్లే జాతీయ రహదారి-44తో పాటు ఇతర ప్రధాన మార్గాలన్నింటికీ సజావుగా కనెక్టివిటీ లభించనుంది. దీనివల్ల పారిశ్రామిక ఉత్పత్తులు, వస్తువులు అలాగే ప్రజా రవాణా వ్యవస్థ మరింత సులభతరంగా మారనుంది. ముఖ్యంగా మహారాష్ట్ర, నిర్మల్ జిల్లా బాసర జ్ఞాన సరస్వతీ దేవాలయం వైపు నుంచి వచ్చే భారీ వాహనాలను ఓఆర్ఆర్ మీదుగా మళ్లించడం ద్వారా నిజామాబాద్ నగరంపై ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గనుంది. అంతేకాకుండా ఆర్మూర్‌తో పాటు నిర్మల్, ఆదిలాబాద్ జిల్లాల వైపు రహదారి సౌలభ్యం మరింత మెరుగవుతుంది. దీనిద్వారా స్థానిక రైతులు తమ పంట ఉత్పత్తులను ఎటువంటి ఇబ్బందులు లేకుండా సులువుగా మార్కెట్లకు తరలించుకునే అవకాశం ఏర్పడుతుందని నిపుణులు చెబుతున్నారు. రైతుల నుంచి ఎంత మేర భూమిని సేకరించాల్సి ఉంటుందనే వివరాలపై అధికారులు తాజాగా కసరత్తు చేస్తున్నారు.

రోడ్ల విస్తరణ, అభివృద్ధి పనులపై సమాచారం ఇవ్వాలి

సిరిసిల్ల : జిల్లాలో రోడ్ల విస్త రణ, అభివృద్ధి పనులు చేపడుతున్న తరుణంలో ఆ రోడ్లపై ఉన్న టీఫైబర్, బీఎస్ఎన్ఎల్ అధికారులకు ముందుగా సమాచారాన్ని సంబంధిత అధికారులు అందించాలని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదేశించారు. కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లాస్థాయి టెలికాం కమిటీ సమావేశాన్ని అదనపు కలెక్టర్ నిర్వ హించి డిజిటల్ భారత్‌నిధి(డీబీఎన్), రికగ్నిషన్ ఆఫ్ ఫారెస్ట్ రైట్స్, టెలి కాం టవర్లకు విద్యుత్ సరఫరా, భారత్‌నెట్ ఇన్‌ఫ్రాకాల్ బీఫోర్‌యూడీజీ మొబైల్ అప్లికేషన్ తదితర అంశాలపై అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రోడ్ల విస్తరణ పనులు చేస్తున్నప్పుడు ఆ ప్రాంతంలో ఉన్న టీఫైబర్, బీఎస్ఎన్ఎల్ అధికారు లకు సమాచారం ఇవ్వడం వలన వైర్లు చెడిపోకుండా ఆయా సంస్థల అధికారులు సంరక్షణ చర్యలు చేపడుతారన్నారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈవో వెంకటమాధవరావు, డీఆర్‌డీవో లక్ష్మీనారాయణ, మున్సిపల్ కమిషనర్లు ఖదీర్‌పాషా, లోకేష్, మిషన్ భగీరథ ఈఈలు అన్వర్, సుమలత, ఎన్‌పీడీసీఎల్ ఎస్‌ఈ శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.

ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కేసీఆర్‌దే

పెద్దపల్లి: రాష్ట్రంలో ఎస్టీలకు 10శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనని మాజీఎమ్మెల్యే దాసరి మనోహ ర్‌రెడ్డి అన్నారు. బుధవారం పెద్దపల్లి మండలంలోని గోప య్యపల్లి గ్రామంలో లంబాడి తండలో గ్రామస్థులతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ గిరిజనుల విద్య, ఉద్యోగ అవకాశాలను పెంచాలనే లక్ష్యంతో బీఆర్ఎస్ ప్రభుత్వం 10శాతం రిజర్వేషన్ కల్పించిందని తెలిపారు. ఇలాకేసీఆర్ పదేళ్లపాలనలో గిరిజన తండాల అభివృద్ధికి ప్రత్యేకప్రాధాన్యత ఇచ్చామన్నారు. తండాలను గ్రామపంచాయతీ లుగా మార్చామన్నారు. రోడ్లు, విద్యుత్, తాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు గురుకులాలు, వసతిగృహాల ద్వారా గిరిజన విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి, భోజన సదుపాయాలు అందించామన్నారు. బాపు, సంతోష్, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.